ప్రకటనల కోసం
సంప్రదించండి
9848328698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం 11.01.2024 | సంపుటి : 10 సంచిక : 182 | పేజీలు : 12 వెల: రూ. 4/- | Follow :
RNI NO.APTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనం గోసల గొంతుక జనంసాక్షి
ఇది ప్రజల చానల్
JANAMSAKSHI TV

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## ఇక రైతులకు 24 గంటల కరెంట్

### నూతన విద్యుత్ విధానం తీసుకొస్తాం

- ఇతర రాష్ట్రాలు అమలు చేస్తున్న పద్ధతులపై అధ్యయనం
- పక్కాగా విద్యుత్ సరఫరాకు ప్రణాళికలు రూపొందించాలి
- నిరంతరవిద్యుత్,గృహజ్యోతిపై ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష



డా.బీఆర్ఎస్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో అమెజాన్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ భేటీలో తెలంగాణలో పెట్టుబడులపై అమెజాన్ ప్రతినిధులు సీఎంకు వివరించారు.

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో కొత్త విద్యుత్ పాలసీ తేవాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. విద్యుత్తు రంగ నిపుణులు, వివిధ రాష్ట్రాల విద్యుత్తు విధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి, శాసనసభలో చర్చించి తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర విద్యుత్తు విధానాన్ని అమలు చేయాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో బుధవారం సుదీర్ఘంగా సమీక్షించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, డి.శ్రీధర్ బాబులతో కలిసి నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో విద్యుత్తు వినియోగం, 24 గంటలపాటు నిరంతర విద్యుత్తు సరఫరా, విద్యుత్తు సంస్థల ఉత్పత్తి, కొత్తగా ఉత్పత్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికల్లో ఇచ్చిన గృహజ్యోతి పథకానికి 2వందల యూనిట్లను అందించడానికి తీసుకోవాల్సిన చర్యలు వంటివాటిపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, వివిధ విద్యుత్ కంపెనీల నుంచి విద్యుత్ కొనుగోళ్లు, రాష్ట్రంలో విద్యుత్ వినియోగం, డిస్కమ్ల పనితీరు, ఆర్థిక పరిస్థితి పైనా వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత 2014 నుంచి ఇప్పటిదాకా విద్యుత్ కంపెనీలకు, విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) మధ్య జరిగిన ఒప్పందాలు, ఆ ఒప్పందాల్లోని అంశాలు, విద్యుత్తుకు చెల్లించిన ధరలు వంటివాటిపై సమగ్రంగా అధ్యయనం చేసి, పూర్తి వివరాలను అందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్థిక సంవత్సరాల వారీగా జరిగిన ఒప్పందాలను, వాటిలోని అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కువ ధర చెల్లించే విధంగా జరిగిన ఒప్పందాలకు కారణాలేమిటో కూడా

మిగతా 2లో..

## ఎట్టకేలకు టీఎస్‌పీఎస్సీ చైర్మన్ సహా ముగ్గురు సభ్యుల రాజీనామాల ఆమోదం

### లీకేజీపై కఠిన చర్యలు తీసుకోవాలి.. గవర్నర్ తమిళిసై ఆదేశం






హైదరాబాద్(జనంసాక్షి): టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి సహా ఐదుగురు సభ్యుల రాజీనామాలకు గవర్నర్ తమిళిసై ఆమోదం తెలిపారు. రాజీనామాల ఆమోదానికి తమకు ఎటువంటి అభ్యంతరం లేదని ప్రభుత్వం తెలపడంతో..న్యాయసలహాలు తీసుకున్న అనంతరం ఇవాళ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. గత చైర్మన్, బోర్డు హయాంలో జరిగిన పేపర్ లీకేజీ, ఇతర అవకతవకలపై సమగ్ర విచారణ కొనసాగించాలని ప్రభుత్వానికి సూచించారు. నిరుద్యోగుల జీవితాలతో మరెవరూ భవిష్యత్‌లో ఆటలాడకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.సభ్యుల రాజీనామాల ఆమోదంతో త్వరలో కొత్త కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం పలువురి పేర్లను పరిశీలిస్తోంది. ఇప్పటికే పలు పరీక్షలు పూర్తయినా టీఎస్‌పీఎస్సీ ఫలితాలు ప్రకటించలేదు. కొత్తగా చైర్మన్, సభ్యుల నియామకం జరిగితే వాటిని వెల్లడించే అవకాశముంది. కాగా ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం వెలుగులోకి వచ్చాక కమిషన్ నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. లక్షల మంది నిరుద్యోగుల జీవితాలకు సంబంధించిన అంశంలో చైర్మన్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఆయన్ను తొలగించడంతోపాటు బోర్డును ప్రక్షాళన చేయాలని రాజకీయ పార్టీలు,

మిగతా 2లో..




## పెండింగ్ చలాన్ల గడువు పెంపు

### వాహనదారులకు మరో అవకాశం

హైదరాబాద్(జనంసాక్షి): వాహనదారులకు రవాణాశాఖ మరో ఛాన్స్ ఇచ్చింది. పెండింగ్ చలానాల చెల్లింపునకు గడువుతేదీని జనవరి 31 వరకు పొడిగిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.పోలీసుల రికార్డుల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 3.59 కోట్ల పెండింగ్ చలానాలు ఉన్నాయి. తాజాగా ప్రభుత్వం డిసెంబరు 25 వరకు ఉన్న వాటిపై భారీగా రాయితీ ప్రకటించిన విషయం తెలిసిందే. ద్విచక్ర వాహనాలు, ఆటోలకు 80%, ఆర్టీసీ బస్సులకు 90%, ఇతర వాహనాలకు 60% రాయితీ ప్రకటించటంతో మంచి స్పందన వచ్చింది.

మిగతా 2లో..

## ఏసీబీ వలలో నలుగురు అధికారులు

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వరుస దాడులు**

**నిర్మల్‌లో ఇద్దరు.. మంచిర్యాలలో ఇద్దరు అరెస్ట్**

**ఏసీబీ డీఎస్పీ వివి రమణ మూర్తి ఆధ్వర్యంలో రైడ్**

మంచిర్యాల/ఆదిలాబాద్(జనంసాక్షి) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏసీబీ దాడులు కలకలం సృష్టించాయి. నిర్మల్, మంచిర్యాల జిల్లాలో ఏసీబీ వరుస దాడులకు అవినీతి చేపలు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాయి. నిర్మల్ జిల్లా కడెం మండలంలో ఓ రైతు నుంచి లంచం తీసుకుంటూ కడెం ఎమ్మార్వో, డీటీ పట్టుబడగా.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఏసీబీ అధికారులు జరిపిన దాడుల్లో 15

మిగతా 2లో..





## కాంగ్రెస్‌కు సినిమా చూపిస్తాం.. లోక్‌సభ ఎన్నికల్లో గెలుస్తాం

- ఢిల్లీ గుప్పిట నుంచి తెలంగాణను దక్కించుకోవాలి
- కష్టపడితేనే ఎంపి సీట్లను సాధించుకోగలం
- పార్టీ నిలవాలంటే మనమంతా గట్టిగా పనిచేయాలి
- వరంగల్ సమీక్షలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి):ఢిల్లీ చేతుల్లోకి వెళ్లిన తెలంగాణను మళ్లీ మన గుప్పిట్లోకి తెచ్చుకోవాల్సి ఉందని, అందుకు పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడమే మార్గమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. అందుకు మనమంతా కలసికట్టుగా కృషి చేయాల్సి ఉందన్నారు. కొన్ని తప్పిదాల వల్ల అసెంబ్లీ ఎన్నికల్లో మనం ఓటమి పాలయ్యాం. ఇప్పుడు ఢిల్లీ చేతుల్లోకి తెలంగాణ వెళ్ళింది. మన తెలంగాణ మన చేతుల్లోకి తెచ్చుకునే సమయం ఆసన్నమైంది. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోండి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలు

మిగతా 2లో..

## కాంగ్రెస్ పార్టీ సెక్యులర్‌గానే ఉంటుంది

### అయోధ్య ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని బహిష్కరించిన కాంగ్రెస్

ప్రారంభోత్సవాన్ని బీజేపీ రాజకీయం చేయడం సరికాదు • స్పష్టం చేసిన హస్తం పార్టీ




న్యూఢిల్లీ(జనంసాక్షి): అయోధ్యలో రామ మందిర్ ప్రారంభోత్సవానికి దూరంగా ఉండాలని కాంగ్రెస్ నిర్ణయించుకుంది. ఏఐసీసీ ఛీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, అదిర్ రంజన్ చౌదరి హాజరు కావడం లేదని కాంగ్రెస్ ప్రకటించింది. నిర్మాణాలు పూర్తికాకుండానే రాజకీయ లబ్ది కోసమే రామ్ మందిర్ ప్రారంభిస్తున్నారని విమర్శించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజకీయ లబ్ది కోసమే కార్యక్రమం నిర్వహిస్తున్నారని ధ్వజమెత్తారు. కోట్లాది మంది సెంటిమెంట్‌ను తాము గౌరవిస్తాం.. అయోధ్యపై రాజకీయాన్ని మాత్రమే తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. రాముడిని దేశంలో లక్షలాది మంది పూజిస్తారు. కానీ మతం అనేది వ్యక్తిగత విషయం. కానీ ఆర్ఎస్ఎస్ , బీజేపీ చాలాకాలంగా అయోధ్యలోని ఆలయాన్ని రాజకీయ ప్రాజెక్టుగా తయారు చేశారని ఆరోపించారు. అసంపూర్తిగా నిర్మించిన అయోధ్యను

మిగతా 2లో..

## శిందేదే అసలైన శివసేన

- స్పీకర్ నిర్ణయం
- సుప్రీంకోర్టుకు వెళ్తాం: ఉద్ధవ్ ఠాక్రే
- ఇదంతా భాజపా కుట్ర: సంజయ్‌రౌత్

ముంబయి(జనంసాక్షి): మహారాష్ట్రలోని శివసేన లో రెండు చీలిక వర్గాల మధ్య కొనసాగుతున్న యుద్ధంలో ఉద్ధవ్ ఠాక్రేకు ఎదురు దెబ్బ తగిలింది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే వర్గమే అసలైన శివసేన అని స్పీకర్ రాహుల్ నర్వేకర్ ఆదేశాలు వెలువరించారు.

మిగతా 2లో..






## న్యాయ యాత్రకు అనుమతివ్వలేం

### మణిపూర్ ప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ(జనంసాక్షి): మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో జనవరి14 నుంచి ప్రారంభమయ్యే భారత్ జోడో న్యాయ్ యాత్రపై ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఉన్నాయని, యాత్రకు అనుమతి ఇవ్వలేమని మణిపూర్ ప్రభుత్వం స్పష్టం చేసింది. మణిపూర్ సర్కార్ నిర్ణయంపై కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. అయితే షెడ్యూల్ ప్రకారమే రాహుల్‌గాంధీ


మిగతా 10లో..

## బిల్కిస్ బానో కేసు దోషుల్లో 9 మంది అదృశ్యం!



దాహోద్(జనంసాక్షి): బిల్కిస్ బానో పై సామూహిక అత్యాచారం, ఆమె కుటుంబంలో ఏడుగురు సభ్యుల హత్య కేసులో 11 మంది దోషుల శిక్షా కాలం తగ్గింపుని రద్దు చేస్తూ జనవరి 8న సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది.రెండు వారాల్లోగా దోషుల్ని తిరిగి జైలుకు పంపించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. కానీ, ఈ తీర్పు వెలువడిన నాటి నుంచి దోషుల్లో 9 మంది అదృశ్యమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి.ఈ కేసులోని దోషులంతా దాహోద్ జిల్లాలోని రాంధిక్‌పుర్, సింగ్వాద్ గ్రామాలకు చెందిన వారు. గోధ్రా అల్లర్ల నాటి వరకు బిల్కిస్ బానో కుటుంబం కూడా రాంధిక్‌పుర్‌లో నివసించేది. గత ఆదివారం వరకూ వీరంతా ఊర్లోనే కన్పించినట్లు స్థానికులు చెబుతున్నారు. సుప్రీం తీర్పు వెలువడ్డాక ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. వారం క్రితమే తమ కుమారుడు ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు దోషుల్లో ఒకడైన గోవింద్ నాయ్ తండ్రి మీడియాకు తెలిపారు.ఈ వార్తలపై

మిగతా 2లో..




## గాజాలో పౌర మరణాలు ఆమోదయోగ్యం కాదు

### ఐరాసలో ఖండించిన భారత్

న్యూయార్క్(జనంసాక్షి):ఇజ్రాయెల్‌-హమాస్‌యుద్ధంలో పౌర మరణాలపై భారత్ తన వైఖరిని ఐరాసలో పునరుద్ఘాటించింది. యుద్ధంలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం తమకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని వెల్లడించింది. పశ్చిమాసియాలో ప్రస్తుత పరిస్థితిపై మంగళవారం జరిగిన ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశంలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ మాట్లాడారు. "ప్రస్తుతం

మిగతా 10లో..

## త్వరలో ఫ్రెండ్లీ ఇండస్ట్రీ పాలసీ

### ప్రజలు కోరుకున్న మార్పు తెచ్చి చూపిస్తాం • రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్(జనంసాక్షి): ప్రజలు మార్పు కోరుకున్నారని, ఆ మేరకు మార్పు తీసుకొచ్చి చూపిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. త్వరలో కొత్త పారిశ్రామిక పాలసీని తీసుకొస్తామని వెల్లడించారు. అందరి సలహాలు సూచనలు స్వీకరిస్తామని ప్రకటించారు.బుధవారం నాడు ఇక్కడ ఎఫ్టీసీసీఐ, ఫిక్కి, సీఏఏ, ఎఫ్టీఎస్ఏసీ, డిక్కి సంస్థల ప్రతినిధులు, ఇతర ప్రముఖ వ్యక్తులతో శ్రీధర్ బాబు ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రజలు మార్పు కోరారని, మార్పు తీసుకొచ్చి చూపిస్తామని, పరిశ్రమ రంగంలోనూ మార్పు వస్తుందని తెలిపారు. స్వతంత్రం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక విధానపరమైన మార్పులు తీసుకొచ్చాయని, కాంగ్రెస్ హయాంలో అనేక పరిశ్రమలు ఏర్పడడమే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను కూడా ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచిందని వివరించారు. బీహెచ్ఈఎల్, డీఆర్డీఎల్, డీఎల్ఆర్ఐ, మిథాని వంటి

మిగతా 2లో..



## అభివృద్ధి చెందిన దేశంగా నిలుస్తాం

### ప్రధాని నరేంద్రమోదీ ఆశాభావం

గాంధీనగర్(జనంసాక్షి): భవిష్యత్తులో ప్రపంచంలోనే తృతీయ ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ ఏజెన్సీల అధ్యయనంలో ఈ విషయం వెల్లడైందని తెలిపారు. బుధవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన 'గుజరాత్ అంతర్జాతీయ సదస్సు 2024'లో ప్రధాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జయీద్ అల్ నహ్యాన్ ముఖ్య అతి

మిగతా 2లో..

## పట్టాలు తప్పిన చార్మినార్ ఎక్స్‌ప్రెస్

- నాంపల్లి రైల్వేస్టేషన్‌లో ఘటన
- పలువురికి గాయాలు..ఆస్పత్రికి తరలింపు
- పలు ఎంఎంటిఎస్ రైళ్ల రద్దు

2లో



జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
11.01.2024

## జర్నలిస్టుల స్థలాల కొరకు ఆందోళన చెందనవసరం లేదు



**కరీంనగర్ బ్యూరో, జనవరి 10 (జనం సాక్షి) :** కరీంనగర్ జర్నలిస్టులు ఆందోళన చెందనవసరం లేదు. వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలాల విషయంలో రాష్ట బిసి సంక్షేమ, రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ గురించి కొందరు తప్పుడు ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నామని జర్నలిస్టు ఇంటి స్థలంలో జర్నలిస్టులు కాని వారికి కేటాయించడం సరికాదని మంత్రి ఉద్దేశమని జర్నలిస్టులకు మాత్రమే ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆదేశించారు తప్ప వేరే కాదని స్థలాల కేటాయింపులో సీనియారిటీ పాటించలేదని చాలా మంది అర్హులకు రాలేదని జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు మంత్రి దృష్టకి తీసుకువచ్చినారని స్థలాలు రాని జర్నలిస్టుల జాబితాను రూపొందించమని మంత్రి సంఘం ప్రతినిధులను కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను ఇప్పించే విషయంలో మంత్రి కృతనిచ్చాయంతో ఉన్నారని కొందరు చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మకుండా జర్నలిస్టులు ఐక్యతతో ఉండి జాబితాను రూపొందించాలని జర్నలిస్టులను వైద్యుల అంజన్ కుమార్ కొరినారు.

## ఏసీబీ వలలో నలుగురు అధికారులు

వేల రూపాయల లంచం తీసుకుంటూ కాసిపేట పంచాయితీ రాజ్ ఏఈ పట్టుబడ్డారు. ఏసీబీ డీఎస్పీ వివి రమణమూర్తి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి ఎంపిడివో కార్యాలయంపై ఏసీబీ అదికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బాదితుని వద్ద నుండి 15 వేలు లంచం తీసుకుంటూ కాసిపేట పంచాయతీ రాజ్ ఏఈ పరంజ్యోతి ఏసీబీ అధికారులకు చిక్కారు. ఏఈ పాత పనికి బిల్లు కోసం లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. దీంతో ఏఈ పెర్కపల్లి పంచాయతీ సెక్రెటరీ వీరబాబు ద్వారా రూ. 15 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కారు. ఏఈ పరం జ్యోతి, పెర్కపల్లి పంచాయతీ కార్యదర్శి వీర బాబును అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు.నిర్మల్ జిల్లాలోను ఇద్దరు అవినీతి అదికారులు ఏసీబీకి చిక్కారు. కడెం ఎమ్మార్వో కార్యలయంలో ఓ రైతు వద్ద నుండి 9 వేల రూపాయల లంచం తీసుకుండగా తహసీల్దార్ రాజేశ్వరితో పాటు డీటీ చిన్నయ్య ఏసీబీ అదికారులకు దొరికిపోయారు. కడెం మండలం కొత్త మద్ది పడగా గ్రామానికి చెందిన లాసెట్టి రాజన్న చెందిన 24 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేయడానికి 15 వేలు ఎమ్మార్వో రాజేశ్వరీ డిమాండ్ చేయగా.. బాదితుడు ఏసీబీ అదికారులను ఆశ్రయించాడు. రంగంలోకి దిగిన అధికారులు.. డిప్యూటీ ఎమ్మార్వో చిన్నయ్య బాధితుడి వద్ద నుండి డబ్బులు తీసుకుంటుండగా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, నిందితులను కరీంనగర్ ఏసీబీ కోర్టులో రిమాండ్ చేస్తామని డీఎస్పీ రమణమూర్తి తెలిపారు.

## అత్యాచార బాధిత బాలికకు ఊరట

### గర్భవిచ్ఛిత్తికి కోర్టు అనుమతి

**భోపాల్,జనవరి10(జనంసాక్షి):**అత్యాచారానికి గురై గర్భం దాల్చిన బాలిక కేసులో మధ్యప్రదేశ్ కోర్టు బుధవారం కీలక తీర్పు వెలువరించింది. ఆమె గర్భవిచ్ఛిత్తికి అనుమతిస్తూ తీర్పు వెలువరించింది. సాగర్ జిల్లాకు చెందిన 17 ఏళ్ల బాలిక 2023 అక్టోబర్ 23న అత్యాచారానికి గురైంది. దీంతో ఆమె గర్భం దాల్చింది. ఆమె తండ్రి ఈ విషయం తెలుసుకుని నిందితుడిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ప్రకారం నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతోపాటు పోక్సో తదితర సెక్షన్ల కింద కేసు నమోదైంది. నిందితుడిని పోలీస్‌లు అరెస్ట్ చేసి మధ్యప్రదేశ్ హైకోర్టులో ప్రవేశ పెట్టారు. అప్పటికే బాలిక 8 వారాల గర్భవతి అని నిర్ధారణ అయింది. చిన్నతనంలోనే గర్భం రావడం, ఆమె తన కాళ్లపై తాను నిలబడలేని పరిస్థితి రాకుండా ఉండేందుకు గర్భవిచ్ఛిత్తికి అనుమతి ఇవ్వాలని ఆమె తరపు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. దీనిపై విచారించిన కోర్టు గర్భవిచ్ఛిత్తికి అనుమతించింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ జీఎస్ ఆహ్లూవాలియా ధర్మాసనం విచారించింది. అంతకు ముందు బాధితురాలి తండ్రి జిల్లా చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు ఆమె అత్యాచారానికి గురైందని అఫిడవిట్‌ను సమర్పించాలని ఆదేశించింది. ఒకవేళ నిందితుడు అత్యాచారం చేయలేదని , తనకు తాను మేజర్‌గా బాలిక అంగీకరిస్తే ట్రయల్ కోర్టు తన నివేదికను ప్రాసిక్యూటిక్స్ డిపాజిషన్ షీట్‌తో పాటు కోర్టు రిజిస్ట్రార్ జనరల్ ముందు సమర్పించాలని ఆదేశిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. విచారణ అధికారి అఫిడవిట్ ధృవీకరించబడిన కాపీని పొందాక, దానిని కేసు డైరీలో ఉంచాలి. ఆ తరువాత దానిని మెడికల్ బోర్డు ముందు సమర్పించాలి. అప్పుడే బోర్డు గర్భవిఛ్చితికి అనుమతిస్తుందని కోర్టు ఉత్తర్వులో పేర్కొంది. బాలిక తండ్రి పిటిషన్ మేరకు కోర్టు ఈ తీర్పు వెలువరించింది.

## తెలంగాణలో ప్రజలు కోరుకున్న పాలన

### నిరుద్యోగుల కల సాకారం చేస్తాం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం,జనవరి10(జనంసాక్షి):**ప్రజా పాలనతో పాటు మనం కోరుకున్న ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం మ్లలెమడుగులో పల్లె దవాఖానా ప్రారంభోత్సవం సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంతో పేదలకు మంచి జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం మాటలతోనే కాకుండా పేదలకు ఇచ్చిన గ్యారెంటీలను చేసి చూపిస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల సమస్యలు తెలుసుకునేందుకు ప్రభుత్వ అధికారులే ప్రజల వద్దకు వస్తారని పొంగులేటి తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తులతో పేదల న్యాయమైన కోరికలను ఈ ప్రభుత్వం తీర్చుతుందన్నారు. గత ప్రభుత్వం అప్పులు చేసి పోయిందని మాటలు చెప్పి తప్పించుకునే ప్రభుత్వం కాదన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని.. ఎన్ని అవాంతరాలు ఎదురైనా పేదలకు ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నెరవేర్చుతామని పొంగులేటి తెలిపారు. బిఆర్ఎస్ రూ.6 లక్షల కోట్ల అప్పు చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. టిఎస్‌పిఎస్‌సి ప్రక్షాళనకు తొలి అడుగు పడిందని, గతంలో నిరుద్యోగులు వివక్షకు గురయ్యారని, నిరుద్యోగులందరూ కలిసి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని ప్రశంసించారు. ఈ ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.

# ఇక రైతులకు 24 గంటల కరెంట్



నివేదించాలని ఆదేశించారు. బహిరంగ మార్కెట్లో ఎక్కడ తక్కువ ధరకు విద్యుత్ లభిస్తుందో, ఆ కంపెనీల నుంచే విద్యుత్ కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారు. ఇప్పటిదాకా సరైన విద్యుత్ పాలసీని రూపొందించడకపోవడంతో వివిధరకాల ఇబ్బందులు, సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విద్యుత్తు విధానాలను అధ్యయనం చేయాలని, ఆ రాష్టాల్లోని విద్యుత్తు పరిస్థితులు, మెరుగైన విధానం ఏ రాష్ట్రంలో ఉందో అధ్యయనం చేసి, నివేదికలను ఇవ్వాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని రాష్టాలకంటే మెరుగైన విద్యుత్తు విధానాన్ని తెలంగాణలో అమలుచేయడానికి నిపుణులతో చర్చించి, అసెంబ్లీ లోనూ అన్ని రాజకీయపార్టీల ప్రజా ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించి, సరికొత్త విద్యుత్ పాలసీని తీసుకు వస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి తీరాలని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలలో ఒకటైన గృహజ్యోతి పథకం ద్వారా ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వ పరంగా విద్యుత్తు ఉత్పత్తిని పెంచడానికి, మరిన్ని విద్యుత్ సంస్థలను ఏర్పాటు చేయడానికి ఉన్న అవకాశాలను, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ దుర్వినియోగాన్ని అరికట్టాలని, నాణ్యతను పెంచాలని సూచించారు. విద్యుత్తును నిరంతరం సరఫరా చేయడంలో ఎలాంటి అవాంతరాలు రాకుండా పటిష్టంగా, ముందస్తు చర్యలను చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## కాంగ్రెస్ పార్టీ సెక్యులర్‌గానే ఉంటుంది

బీజేపీ,ఆర్ఎస్ఎస్ ప్రారంభించడం ఎన్నికల లబ్ధికో సమే ముందు ప్రారంభిస్తున్నారని స్పష్టమవుతోంది. అయితే తాము 2019 సుప్రీంకోర్టుకు కట్టుబడి ఉంటామని కాంగ్రెస్ ఓ ప్రకటనలో తెలిపింది. జనవ రి 22న ప్రారంభం కానున్న అయోధ్య రామ మందిర్ ప్రారంభానికి హాజరుకావాల్సిందిగా మల్లికార్జున ఖర్గే, సోనియ గాంధీ, అధిర్ రంజన్ చౌదరికి ఆహ్వానం అందింది. ఈ క్రమంలో హాజరుకావడం లేదని అది భాజపా, ఆర్ఎస్ఎస్‌కు చెందిన పొలిటికల్ ప్రాజెక్ట్ అని వ్యాఖ్యానించింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి హస్తం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నాయకురాలు సోనియా గాంధీ, సీనియర్ నేత అధీర్ రంజన్ చౌధరికి ఆహ్వానం అందిన సంగతి తెలిసిందే. ఈ ఆహ్వానాన్ని వారు తిరస్కరించారని కాంగ్రెస్ తెలిపింది.ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఈవెంట్ అని, ఇది ముమ్మాటికి ఎన్నికల మైలేజీ కోసం చేపట్టిన స్టంట్ అని విమర్శించింది. దీనిపై పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలోని లక్షలాది మంది రాముని ఆరాధిస్తారని, మతం అనేది వ్యక్తిగత అంశమని ఆయన పేర్కొన్నారు. అయితే చిరకాలంగా రామాలయాన్ని రాజకీయ ప్రాజెక్టుగా బీజేపీ మార్చిందని ఆరోపిం చారు. అసంపూర్తిగా ఉన్న రామాలయ ప్రారంభోత్సవాన్ని ఎన్నికల ప్రయోజనాల కోసమే బీజేపీ, ఆర్ఎస్ఎస్ తెరపైకి తెచ్చిందన్నారు. 2019 సుప్రీంకోర్టు తీర్పును, రాముని ఆరాధించే కోట్లాది మంది భక్తుల మనోభావాలను కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, అయితే ఇది స్పష్టంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యక్రమంగా మార్చినందున మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, అధీర్ రంజన్ చౌదరి మర్యాద పూర్వకంగా ఆహ్వానాన్ని తిరస్కరిస్తున్నట్టు జైరామ్ రమేష్ ఆ ప్రకటనలో తెలిపారు. ఇదిలా ఉండగా.. 2024 జనవరి 22న జరిగే ప్రారంభోత్సవం కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. రాముడి విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా గర్భగుడిలోకి తీసుకురానున్నారు. కాశీకి చెందిన పండిట్ లక్ష్మీకాంత్ దీక్షిత్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఇక ప్రారంభోత్సవానికి తాము దూరంగా ఉంటామని సార్వత్రిక ఎన్నికల ముందు కాంగ్రెస్ వెల్లడించిన నిర్ణయం.. భాజపా, హస్తం పార్టీ మధ్య మాటల యుద్ధానికి దారితీయనుందనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. మరోపక్క విపక్ష 'ఇండియా' కూటమిలోని తృణమూల్ కాంగ్రెస్ కూడా తాము హాజరుకావడం లేదని చెప్పింది. ఇవన్నీ భాజపాకు సానుకూలంగా మారనున్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## పట్టాలు తప్పిన చార్మినార్ ఎక్స్‌ప్రెస్

### నాంపల్లి రైల్వేస్టేషన్‌లో ఘటన

- పలువురికి గాయాలు..ఆస్పత్రికి తరలింపు
- పలు ఎంఎంటిఎస్ రైళ్ల రద్దు

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ నాంపల్లి రైల్వేస్టేషన్‌లో చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చిన రైలు నాంపల్లి స్టేషన్‌లో ఆగే క్రమంలో డెడ్ ఎండ్ గోడను ఢీకొట్టింది. దాంతో రైలులోని మూడు బోగీలు పట్టాలు తప్పి పక్కకు వెళ్లాయి. ఈ ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి.నాంపల్లి రైల్వేస్టేషన్‌లో జరిగిన చార్మినార్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదం తో పలు ఎంఎంటీఎస్ రైళ్లు రద్దయ్యాయి. హైదరాబాద్ (నాంపల్లి) నుంచి మేడ్చల్ (47244), మేడ్చల్ నుంచి హైదరాబాద్ (47251) ఎంఎం టీఎస్ రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. చార్మినార్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంపై.. దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్ఓ రాకేష్ మాట్లాడుతూ.. ట్రైన్ డెడ్ ఎండ్‌ను ఢీకొట్టడం వల్ల ఈ ప్రమాదం చోటుచేసుకుందన్నారు. ఎస్ టూ, ఎస్ త్రీ, ఎస్ సిక్స్ బోగీలు ఈ ప్రమాదంలో పట్టాలు తప్పాయన్నారు. రైలు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నామని.. ఇప్పుడే ప్రమాదానికి కారణాలు చెప్పలేమని అన్నారు. రైలు ప్రమాదంలో ఆరుగురు గాయపడ్డారని వారికి రైల్వే హాస్పిటల్‌లో చికిత్స కొనసాగుతోందని అన్నారు. ప్రయాణికులంతా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లోనే దిగిపోయారని రాకేష్ తెలిపారు. రైలు ప్రమాదంతో నాంపల్లికి వచ్చే పలు ఎంఎంటీఎస్ రైళ్ళను రద్దు చేశామన్నారు. రైలు ప్రమాదంపై కమిటీ దర్యాప్తు చేస్తోందన్నారు.

ఎట్టకేలకు..

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్లు సహా ముగ్గురు సభ్యుల రాజీనామాల ఆమోదం

నిరుద్యోగులు డిమాండ్ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో తన పదవికి రాజీనామా చేయాలని ఛైర్మన్ జనార్దన్‌రెడ్డి నిర్ణయించుకున్నారు. అయితే ఆయన రాజీనామా నిర్ణయాన్ని అప్పటి భారాస ప్రభుత్వం తిరస్కరించింది. కమిషన్‌లో జరిగిన పొరపాట్లు సరిదిద్దాలని, సంస్కరణలు చేపట్టి కంప్యూటర్ ఆధారిత పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించడంతో ఆయన ఆ నిర్ణయాన్ని విరమించుకున్నారు.రెండోసారి నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను హైకోర్టు రద్దు చేయడంతో కమిషన్‌పై నిరుద్యోగుల్లో మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ సహా ప్రధాన రాజకీయ పార్టీలన్నీ బోర్డును ప్రక్షాళన చేస్తామంటూ హామీలు ఇచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యం ప్రభుత్వం మారడంతో డిసెంబర్‌లో జనార్దన్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. తాజాగా ఈ రాజీనామాకు ఎట్టకేలకు గవర్నర్ ఆమోదం తెలిపారు.

## పెండింగ్ చలాన్ల గడువు పెంపు

ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 1.29 కోట్ల చలానాలు చెల్లించారు. దీని ద్వారా ప్రభుత్వానికి రూ.113 కోట్ల ఆదాయం సమకూరింది. సాంకేతిక సమస్యతో చెల్లింపులు ఆలస్యమవుతున్నాయని వాహనదారుల నుంచి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాయితీ గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరగాళ్లు నకిలీ వెబ్‌సైట్‌తో వాహనదారులను బోల్తా కొట్టించే ప్రయత్నం చేస్తున్నారని, చలానాల చెల్లింపులో ఎలాంటి సందేహం ఎదురైనా 040-27852721, 8712661690 (వాట్సప్) నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు. మీసేవ, పేటీఎం, టీ వ్యాలెట్, నెట్‌బ్యాంకింగ్ ద్వారానూ చెల్లింపులు స్వీకరిస్తున్నట్లు వివరించారు.

## బిల్కిస్ బానో కేసు దోషుల్లో 9 మంది అదృశ్యం!

దాహోద్ ఎస్పీ స్పందిస్తూ.. దోషుల లొంగుబాటుపై తమకు ఎలాంటి సమాచారం అందలేదని వెల్లడించారు. అయితే వారు అజ్ఞాతంలోకి వెళ్లినట్లు అనుమానించలేమని తెలిపారు. కొందరు తమ బంధువుల ఇళ్లకు వెళ్లినట్లు తెలిసిందన్నారు. తమకు ఇంకా సుప్రీంకోర్టు తీర్పు కాపీ అందలేదన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా తీర్పు వెలువడిన నాటి నుంచి దోషుల స్వగ్రామాల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు వెల్లడించారు.2002లో గోధ్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సీబీఐ ప్రత్యేక కోర్టు 2008 జనవరి 21న జీవిత ఖైదు విధించింది. బాంబే హైకోర్టు దీన్ని సమర్థించింది. దోషులు 15ఏళ్లు కారాగారంలో గడిపారు. 2022లో వీరికి గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. ఆ ఏడాది ఆగస్టు 15న వీరంతా జైలు నుంచి విడుదలయ్యారు. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.

## శిందేదే అసలైన శివసేన..

శివసేన ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులకు సంబంధించి ఉద్ధవ్, ఏక్‌నాథ్ శిందే వర్గాల పరస్పర ఫిర్యాదుల నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బుధవారం స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించారు. శిందే వర్గానికే మెజార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారన్న స్పీకర్.. ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరతూ దాఖలైన పిటిషన్లన్నింటినీ తిరస్కరించారు. అలాగే, శివసేన పార్టీ 2018 రాజ్యాంగాన్ని పరిగణించాలన్న ఉద్ధవ్ వర్గం అభ్యర్థనను స్పీకర్ తోసిపుచ్చారు. ఎన్నికల కమిషన్‌కు 1999లో సమర్పించిన ఆ పార్టీ రాజ్యాంగమే చెల్లుబాటవుతుంది.. దాని ప్రకారం శివసేన ప్రముఖ్ (ఉద్ధవ్ ఠాక్రే)కు ఏ నేతనూ తొలగించే అధికారం లేదని తేల్చి చెప్పారు.

**స్పీకర్ నిర్ణయంపై సుప్రీంకోర్టుకు వెళ్తాం: ఉద్ధవ్ ఠాక్రే**

ఏక్‌నాథ్ శిందే వర్గమే అసలైన శివసేన అంటూ మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నర్వేకర్ తీసుకున్న నిర్ణయంపై ఉద్ధవ్ ఠాక్రే తీవ్రస్థాయిలో స్పందించారు.స్పీకర్ నిర్ణయం సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమే కాకుండా ప్రజాస్వామ్యాన్ని హత్య చేసే కుట్రగా పేర్కొన్నారు. స్పీకర్ నిర్ణయం ప్రకటించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. స్పీకర్ నిర్ణయాన్ని శివసేన (యూబీటీ) వర్గం సుప్రీంకోర్టులో సవాల్ చేయనున్నట్లు చెప్పారు. "స్పీకర్ రాహుల్ నర్వేకర్‌ను కూర్చోబెట్టిన తీరు చూస్తే ఆయన కుమ్మక్కైనట్లు తేలిపోయింది. ఆయన ప్రకటించిన నిర్ణయం ప్రజాస్వామ్యాన్ని హత్య చేసే పన్నాగమనే సందేహం నిన్ననే వ్యక్తం చేశాను. సుప్రీంకోర్టులో ధిక్కరణ కేసు వేయాలా.. లేదా అనేది చూస్తాం. ఒక వేళ మా పార్టీ రాజ్యాంగం చెల్లకపోతే.. మరి మమ్మల్ని ఎందుకు అనర్హులుగా ప్రకటించలేదు? సుప్రీం కోర్టులో న్యాయం జరుగుతుందన్న విశ్వాసం మాకు పూర్తిగా ఉంది. మహారాష్ట్ర ప్రజలకు, శివసేనకు సుప్రీం కోర్టులో పూర్తి న్యాయం జరుగుతుంది" అని ఉద్ధవ్ అన్నారు.

**ఇదంతా భాజపా కుట్ర: సంజయ్ రౌత్**

శిందే వర్గమే అసలైన శివసేన అని స్పీకర్ రాహుల్ నర్వేకర్ వెల్లడించిన నిర్ణయంపై శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ స్పందించారు. ఇదంతా భాజపా కుట్ర.. ఏదో ఒకరోజు బాలాసాహెబ్ ఠాక్రే ఏర్పాటు చేసిన శివసేనను అంతం చేయాలన్నది వారి కల అన్నారు. అయితే, ఈ ఒక్క నిర్ణయంతో శివసేన ముగిసిపోదని.. తాము సుప్రీంకోర్టులో తేల్చుకుంటామన్నారు.

# త్వరలో ఫ్రెండ్లీ ఇండస్ట్రీ పాలసీ

సంస్థలను స్థాపించి లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించిందని పేర్కొన్నారు. తాము 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తామని ఎన్నికల మెనిఫెస్టోలో పేర్కొన్నామని, ఆ మేరకు హామీని అమలు చేస్తామని స్పష్టం చేశారు. అయినప్పటికీ పారిశ్రామిక రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తూ మరిన్ని లక్షల మందికి ఉద్యోగాలు లభించేలా కృషి చేస్తామని, అందుకు పారిశ్రామిక వర్గాలు చొరువ తీసుకోవాలని కోరారు. యువ పారిశ్రామికవేత్తలని తయారు చేసే దిశగా ముందుకెళ్తామని, ప్లాన్ 2050 గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. రాష్టానికి, యువతకు మేలు చేయబోయే ప్రయత్నాలు అన్నీ చేస్తామని, మనసు ఉంటే మార్గం ఉంటుందని, 100 శాతం అన్ని అమలు చేసి చూపిస్తామన్నారు. ఆరు గ్యారంటీ లు సైతం అమలు చేసి చూపిస్తామని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వం రాష్టాన్ని అప్పుల కుప్పలా చేసిందని విమర్శించారు. తమకు రాజకీయం చేయడం అలవాటు లేదని, రాష్టాన్ని ఎలా బాగు చెయ్యాలన్న ఆలోచన, తపనతో ప్రతి క్షణం పని చేస్తున్నామని స్పష్టం చేశారు. 1991 లో ఈ దేశం అప్పటి ప్రధాని పీవీ నరసింహా రావు నేతృత్వంలో కీలక మలుపు తిరిగిందని, పీవీ ప్రధానిగా, మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా విప్లవాత్మమైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా వాళ్లు దేశాన్ని ముందుకు తీసుకువచ్చారని కొనియాడారు. పారిశ్రామికంగా హైదరాబాద్ ఈ ప్రపంచానికి కోవిడ్ వాక్సిన్ ఇచ్చేలా అభివృద్ధి చెందిందని, బయటి దేశాలు ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు సైతం హైదరాబాద్ ను ఫార్మా ఇండస్ట్రీ హబ్ గా గుర్తిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ లో మిస్సైల్ తయారై .. ఇజ్రాయిల్ కి ఎగుమతి అవుతోందంటే పారిశ్రామిక రంగం ఎంత అభివృద్ధి చెందింది తెలిసిపోతుందని అభిప్రాయపడ్డారు. అదాని కంపెనీ వ్యవహారంలో కొంతమంది కావాలని కాంగ్రెస్ ని టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాల పారిశ్రామిక వేత్తలకు అవకాశం రావాలన్నది కాంగ్రెస్ పార్టీ ఉద్దేశమని, తమ నాయకుడు రాహుల్ గాంధీ ఆదానీని వ్యతిరేకించారు కానీ అభివృద్ధిని కాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అదానీ పెట్టుబడులు ఉన్నాయని, వాళ్ళతో పాటు అనేక కంపెనీలు ఉన్నాయని, రాష్ట్ర అభివృద్ధిపైనే తమ ఆలోచన ఉంటుంది కానీ వేరే కాదని అన్నారు. కరోనా వల్ల ఎంఎస్ఎంఈ పరిశ్రమలు చాలా ఇబ్బందిపడ్డాయని, కానీ అప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాయం అందించలేకపోయాయని విమర్శించారు. తమ ప్రభుత్వం అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత చిన్న మధ్య తరగతి పరిశ్రమలకు మంచి తోడ్పాటు అందించేలా ముందుకు వెళ్తుందని భరోసా ఇచ్చారు. పారిశ్రామిక కారిడార్ విషయంలోనూ సలహాలు, సూచనలు స్వీకరిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. చైనాకు మించి మనం కూడా అన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేసుకోవచ్చిన అభిప్రాయపడ్డారు. పరిశ్రమలకు మళ్లీ నూతనోత్తేజాన్ని తీసుకురాబోతున్నా మని ప్రకటించారు. అర్బన్ క్లస్టర్ .. రీజనల్ క్లస్టర్ .. సెమీ అర్బన్ క్లస్టర్ .. ఇలా మూడు పద్ధతుల్లో పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించబోతున్నామని వివరించారు. డ్రైపోర్ట్ విషయంలో కూడా త్వరలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. నల్గొండతో పాటు కనెక్ట్ టూ ఓల్డ్ ముంబై హైవే ప్రాంతాలను పరిశీలిస్తున్నామని వెల్లడించారు.

## కాంగ్రెస్‌కు సినిమా చూపిస్తాం

నమ్మే పరిస్థితిలో లేరు. తెలంగాణ గళం, బలం డిల్లీలో వినిపించాలంటే మనం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాల్సిన అవసరం ఉందని కెటిఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ సమీక్ష సమావేశం 8వ రోజు తిరిగి ప్రారంభమైంది. వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీటీసీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, కడియం శ్రీహరి,పోచారం శ్రీనివాస రెడ్డి, మధు సుధనా చారి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, పొన్నాల లక్ష్మయ్య, రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజర య్యారు. సమావేశానికి లేటుగా మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ వచ్చారు. ఈ క్రమంలోనే వినయ్ భాస్కర్‌కు కేటీఆర్ చురకలు అంటించారు. అసెంబ్లీకీ లేటే, మీటింగ్‌కు లేటేనా అని ప్రశ్నించారు. ఇక ఈ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ..రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశాలు నిర్వహిస్తున్నాము. తల్లడిల్లి ఉన్న తెలంగాణ రాష్టాన్ని 10 ఏళ్ల పాటు చల్లగా కాపాడుకున్నాం. ఇప్పుడు మళ్లీ మనం పట్టు సాధిస్తేనే మనగలుగుతామని అన్నారు. స్వల్పకాలంలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే లక్షణం కాంగ్రెస్ పార్టీ సొంతమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆ పార్టీ గత చరిత్రను పరిశీలిస్తే అర్థమయ్యేది అదేనని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఓటమికి గల కారణాలను లోతుగా విశ్లేషించారు. లోటుపాట్లు సవరించుకుంటే భవిష్యత్తు అంతా బీఆర్ఎస్‌దేనని చెప్పారు. వాగ్దానాలను నిలుపుకునే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు ఉండదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నెలదాటింది. అధికారంలోకి వచ్చిన తెల్లారినుంచే హామీలను అమలు చేస్తామని ప్రకటించిన ఆ పార్టీ.. ఇప్పుడు ఉద్దేశపూర్వకంగా కాలాయపన చేస్తున్నది. కాంగ్రెస్ నెల రోజుల పాలనా పోకడలే అందుకు సాక్ష్యం. ప్రభుత్వ తీరుతో ప్రజల్లో అప్పుడే అసహనం ప్రారంభమైంది. హామీల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ మీద ఒత్తిడి తెస్తూ రాష్ట్ర ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది. ఆ దిశగా బీఆర్ఎస్ శ్రేణులు కార్యోన్ముఖులు కావాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉంటేనే మరింత పోరాట పటిమ చూపగలమని కేటీఆర్ అన్నారు. ఉద్యమంలో గట్టిగా పోరాడిన చరిత్రను గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధికారంలో ఉండటం కన్నా ప్రతిపక్షంలో ఉండటమే కాంగ్రెస్ పార్టీకి ప్రమాదకరమని చెప్పారు. రెండుమూడు నెలలకోసారి అన్ని స్థాయిల కమిటీల సమావేశాలు క్రమం తప్పకుండా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు రాజకీయ అస్థిత్వంగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను గెలిపించిందని కేటీఆర్ పేర్కొన్నారు. పదేండ్ల అనతికాలం లోనే తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌దేనని చెప్పారు. 'తెలంగాణ గళం బీఆర్ఎస్. తెలంగాణ బలమూ బీఆర్ఎస్సే. బీఆర్ఎస్ వేయబోయే ప్రతి అడుగులో కేసీఆర్ దళంగా ఐకమత్యంగా ముందుకు సాగుదాం. తెలంగాణ సాధించిన ఘనతకు, వెలుగొందుతున్న ప్రభకు ఏమాత్రం భంగం కలిగించకుండా చూసుకోవాల్సిన బాధ్యత బీఆర్ఎస్ శ్రేణులపై ఉన్నది. ఉద్యమ స్ఫూర్తిని, నిన్నటిదాకా సాధించిన ప్రగతిని తిరిగి నిలబెట్టుకుందాం. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందాం' అని పిలుపునిచ్చారు.

## జమిలిపై 5వేల సూచనలు

### మాజీ రాష్ట్రపతి కోవింద్ కమిటీకి పలు సలహాలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో 'వన్ నేషన్-వన్ ఎలక్షన్'పై ఏర్పాటైన కమిటీకి ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తోంది. ఇప్పటికే 5,000కు పైగా సూచనలు అందాయి. దేశంలో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రస్తుతం ఉన్న చట్టపరమైన పరిపాలనా విధానంలో మార్పులు చేసేందుకు ఈ ఉన్నత స్థాయి కమిటీ గత వారం ప్రజల నుంచి సూచనలు కోరింది. ఇప్పటివరకు 5,000కు పైగా ఇమెయిల్‌లు వచ్చాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. జనవరి 15 వరకు అందిన సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని ఉన్నత స్థాయి కమిటీ బహిరంగ



నోటీసులో తెలిపింది. గతేడాది సెప్టెంబర్‌లో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి రెండు సమావేశాలు జరిగాయి. ఈ కమిటీ ఇటీవల రాజకీయ పార్టీలకు లేఖలు రాసి 'పరస్పరం అంగీకరించిన తేదీ'లో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనపై వారి అభిప్రాయాలను కూడా కోరింది. తర్వాత పార్టీలకు రిమైండర్ పంపింది. ఆరు జాతీయ పార్టీలు, 33 రాష్ట్ర స్థాయి పార్టీలు, ఏడు నమోదైన గుర్తింపు లేని పార్టీలకు లేఖలు పంపారు. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడంపై లా కమిషన్ అభిప్రాయాలను కూడా కమిటీ స్వీకరించింది. నిబంధనల ప్రకారం రాజ్యాంగం, ఇతర చట్టబద్ధంగా ఉన్న అంశాలను దృష్టిలో ఉంచుకుని, ప్రజల సభలు రాష్ట్ర అసెంబ్లీలు, మునిసిపాలిటీలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం కోసం ఈ కమిటీపరిశీలించి సిఫార్సులు చేస్తుంది.

## అభివృద్ధి చెందిన దేశం నిలుస్తాం

థిగా హాజరయ్యారు. ఆయన రాక భారత్-యూఏఈ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని మోదీ అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో స్థిరత్వానికి మూల స్తంభంగా, విశ్వమిత్రగా, సమస్యలకు పరిష్కారాలు కనుగొనగలిగే సాంకేతిక కేంద్రంగా, ప్రతిభావంతులైన యువత కలిగిన శక్తివంతమైన కేంద్రంగా భారత్‌ను అంతర్జాతీయ సమాజం చూస్తోంది. ఉమ్మడి లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించగలమనే భావనను ప్రపంచ దేశాలకు భారత్ కలిగించిందని అన్నారు. ఇటీవలే భారత్ 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలను చేసుకుంది. రాబోయే 25 ఏళ్లు భారత్‌కు అమృత కాలం. ఈ 25 ఏళ్లలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రపంచంలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందనేందుకు నాది భరోసా అని ప్రధాని మోదీ తెలిపారు. భారత చరిత్రలో నరేంద్ర మోదీ అత్యంత విజయవంతమైన ప్రధాని అని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ అన్నారు. గుజరాత్ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న ఆయన.. ప్రధాని నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు. 'భారతీయులు ఎక్కువగా 'మోదీ హైతో ముమ్‌కిన్ హై'అని ఎందుకు అంటున్నారని విదేశాల్లోని మిత్రులు నన్ను అడుగుతారు. దానికి నేను చెప్పే సమాధానం.. భారత ప్రధాని తన సంకల్పంతో సవాళ్లను అధిగమించి అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేశారు. అందుకే భారతీయులు మోదీ హైతో ముమ్‌కిన్ హై అంటారని చెప్పానని తెలిపారు.

## బెంగళూరులోని యశ్వంతపూర్, చిక్బల్లాపూర్ వ్యవసాయ మార్కెట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్ బృందం



పటాన్‌చెరు, జనవరి 10 (జనంసాక్షి) : రానున్న రోజుల్లో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దబోతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టడీ టూర్‌లో భాగంగా బుధవారం కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరులోని యశ్వంతపూర్, చిక్బల్లాపూర్ మార్కెట్ యాడలను ఎమ్మెల్యే జిఎంఆర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాయ్ కాడి విజయ్ కుమార్ నేతృత్వంలోని బృందం సభ్యులు పరిశీలించారు. అనంతరం ఆయా మార్కెట్ కమిటీల అధికారులతో సమావేశమై క్రయ విక్రయాలు, దుకాణాల కేటాయింపులు, వ్యాపార నిర్మాణ అంశాలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అతి కొద్ది కాలంలోనే ఏటా ఆరు కోట్ల టర్నోవర్ స్థాయికి చేరుకున్నారని గుర్తు చేశారు. భవిష్యత్తులో రాష్ట్రంలోనే మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## హెరాయిన్ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

- 50 లక్షల విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం



మల్కాజిగిరి, జనవరి 10 (జనంసాక్షి) : డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎల్బీనగర్ ఎస్ఓటి పోలీసుల సహకారంతో హయత్ నగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు నేరెడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనర్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు.రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అశోక్ కుమార్ (19) తోపాటు మైనర్ బాలుడు లంగర్ హౌస్ లో నివాసం ఉంటూ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తూ ఉంటారు.వీరిద్దరూ రాజస్థాన్ నుండి తక్కువ ధరకు హెరాయిన్ మత్తు పదార్థాలు కొని ప్రైవేట్ బస్సులు,లారీలలో హైదరాబాదుకు రవాణా చేస్తూ ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు విశ్వాసనీయ సమాచారం.వీరిద్దరిపై నిఘా ఉంచిన పోలీసులు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్య పార్కింగ్ దగ్గర వీరిద్దరూ అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వీరి దగ్గర 80 గ్రాముల హెరాయిన్ దొరికింది. దీని విలువ 50 లక్షలు ఉంటుందని తెలిపారు. 80 గ్రాముల హెరాయిన్, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని వీరిద్దరిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు. రాచకొండ పరిధిలో మత్తు పదార్థాలు అమ్మిన, కొన్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## గద్దర్ సమాధి వద్ద భట్టి నివాళులు

- ప్రజా యుద్ధనౌక గద్దర్ భార్యకు డిప్యూటీ సీఎం భట్టి భరోసా




హైదరాబాద్, జనవరి 10 (జనంసాక్షి) : సికింద్రాబాద్ వెంకటాపురంలోని మహాబోధి విద్యాలయం ఆవరణలో ఉన్న ప్రజాయుద్ధ నౌక గద్దర్ సమాధి వద్ద డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బుధవారం నివాళులు అర్పించారు. డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారిగా భట్టి విక్రమార్క గద్దర్ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. భట్టి విక్రమార్కను చూసి భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్న గద్దర్ భార్య గుమ్మడి విమలను డిప్యూటీ సీఎం ఓదార్చారు. 'మీరు ధైర్యంగా ఉండండి. మీ అందరికీ మేమున్నాం. గద్దర్ అన్న కుటుంబానికి మేమంతా అండగా ఉన్నాం. మీరు ఎందుకు అధైర్య పడుతున్నారు' అని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. గద్దర్ కుమారుడు సూర్యం కుమార్తె వెన్నెల కోడలు సరిత లతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న తర్వాత మహా బోధి విద్యాలయంలో ఉన్న గద్దర్ సమాధిని సందర్శించారు. ఆయన వెంట ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఉన్నారు.

### ఖమ్మంలో తొలి గులాబీ నేత..

# నేడు కనుమరుగైన రాజకీయ భవిత

- రెండు పర్యాయాలు ఆయన ఇంట్లోనే కేసీఆర్ బస
- అయినా పార్టీలో దక్కని సముచిత గౌరవం
- ఆయనతో పోటీ చేసిన తుమ్మల, అజయ్, కూరాకులకు టీఆర్ఎస్ లో దక్కిన పదవులు
- ఎంఎంసీ పదవి కట్టబెడితే రైతుల చేతికి సంకెళ్ళ మచ్చ
- కాపు సామాజిక వర్గంలోనూ ఆయన ప్రాధాన్యత అంతంతే
- స్వయంకృతాపరాధ నేతగా గుండాల(ఆర్జేసీ) కృష్ణకు అపకీర్తి



ఉమ్మడి జిల్లా బ్యూరో (జనంసాక్షి) : గులాబీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయనను ఎంతో ఆప్యాయంగా పేరు పెట్టి పిలుస్తారు.. ఖమ్మం వచ్చినప్పుడు బస చేయాల్సి వస్తే ఆయన ఇంట్లోనే పడుకుంటారు.. అలా రెండు పర్యాయాలు కేసీఆర్ ఆ నేత ఇంట్లో బస చేశారు. 2014 ఎన్నికల ప్రచార సమయంలో ఒకసారి అయితే గులాబీ పార్టీ అధికార పగ్గాలు చేపట్టాక ముఖ్యమంత్రి హోదాలో మరోసారి.. ఒక నాయకుడి ఇంట్లో సీఎం బస చేయడమంటే సాధారణ విషయం కానే కాదు.. అలాంటి నేతకు పార్టీలో ఎంత ప్రాధాన్యత ఉంటుందో మాటల్లో చెప్పలేం.! ఇక సీన్ కట్ చేస్తే టీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్ళు కూడా ఆ నేతకు చెప్పుకోదగ్గ పదవి ఏమీ దక్కలేదు.. తాజాగా బీఆర్ఎస్ అధికారం కోల్పోయి కాంగ్రెస్ గాలి వీస్తుండటంతో ఆ నేత రాజకీయంగా కనుమరుగైనట్లే అన్న చర్చ జరుగుతోంది.. స్వయాన కేసీఆర్ తో అత్యంత సాన్నిహిత్యం కలిగినప్పటికీ ఆ నాయకుడికి ఎలాంటి క్రియాశీలక పదవి దక్కకపోవడం కేవలం స్వయం కృతాపరాధమేనని ఆ పార్టీ శ్రేణుల్లో చర్చ సాగుతోంది.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత 2014 ఎన్నికల్లో ఖమ్మం నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి తరపున పోటీ చేయడానికి అభ్యర్థులే లేరు. అలాంటి దుస్థితిలో తెలంగాణ ఉద్యమాన్ని భుజానికెత్తుకొని తన కళాశాల విద్యార్థులతో వివిధ రకాల ఆందోళనల్లో పాల్గొన్న గుండాల కృష్ణ ఆ పార్టీకి అతీగతీగా మారారు. ఎన్నికలకు ముందు గులాబీ తీర్థం పుచ్చుకున్న గుండాల కృష్ణ ఆ ఎన్నికల్లో ఖమ్మం అభ్యర్థిగా పోటీకి నిలిచారు. కాగా ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పువ్వాడ అజయ్ కుమార్ పోటీ చేయగా, తెలుగుదేశం పార్టీ తరపున తుమ్మల నాగేశ్వరరావు, వైయస్సార్ సీపీ అభ్యర్థిగా కూరాకుల నాగభూషయ్య పోటీ పడ్డారు. కాగా ఆ ఎన్నికల్లో రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టినప్పటికీ ఖమ్మం జిల్లాలో మాత్రం ఆ పార్టీ ఒకే ఒక్క సీటును దక్కించుకోగలిగింది. అయితే విచిత్రం ఏమిటంటే గుండాల కృష్ణ కు ప్రత్యర్థులుగా పోటీ చేసిన తుమ్మల నాగేశ్వరరావు, పువ్వాడ అజయ్ కుమార్, కూరాకుల నాగభూషయ్య సైతం ఆ తర్వాత చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి కేసీఆర్ కి అత్యంత సన్నిహితుడు కావడంతో ఓటమి చెందినప్పటికీ మంత్రి పదవి దక్కింది. ఆ తర్వాత గులాబీ పార్టీ తరపున 2018లో పోటీ చేసిన పువ్వాడ అజయ్ కుమార్ సైతం రాష్ట్ర మంత్రిగా పని చేసే అవకాశం దక్కింది. అలాగే కృష్ణకు మరో ప్రత్యర్థి అయిన కూరాకుల నాగభూషయ్య సైతం గులాబీ పార్టీలో పదవిని అనుభవించారు. పూర్తిగా నిరక్షరాస్యుడైన ఆయన డీసీసీబీ చైర్మన్ పదవిని అలంకరించే అరుదైన అవకాశం దక్కింది.

**మరి విద్యావేత్త అయిన కృష్ణ పరిస్థితి ఏంటి..?**

అక్షరజ్ఞానం లేని నాయకులు సైతం టిఆర్ఎస్ పార్టీలో అత్యున్నత పదవులను పొందారు. కానీ ఉన్నత విద్యావంతుడైన కృష్ణకు మాత్రం సముచిత స్థానం దక్కనేలేదు. టీఆర్ఎస్ పార్టీ తొలిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా గుండాల కృష్ణను నియమించారు. అయితే ఆ పదవికి వన్నె తెస్తాడని భావించిన గులాబీ అధినేతకు ఖమ్మం జిల్లా కేంద్రంగా మాయని మచ్చ మిగిలింది. కృష్ణ చైర్మన్ గా ఉన్న సమయంలో మిర్చి పంటకు గిట్టుబాటు ధర కోసం ఆందోళన చేసిన రైతులకు పోలీసులు బేడీలు వేసి నడి రోడ్డుపై నడిపించారు. ఈ ఉదంతం రాష్ట్ర వ్యాప్త చర్చకు దారి తీయగా చైర్మన్ హోదాలో ఉన్న కృష్ణ తో పాటు గులాబీ పార్టీకి మాయని మచ్చగా ఆ ఘటన మిగిలింది. కాగా ఏడాది పాటు కాల పరిమితి కలిగిన ఏఎంసి చైర్మన్ పదవి ఆయనకు ఆ ఒకసారి మాత్రమే మిగిలింది. రాష్ట్రవ్యాప్తంగా ఏఎంసీ చైర్మన్ పదవులను తిరిగి రెన్యువల్ చేసిన టీఆర్ఎస్ పార్టీ ఖమ్మం ఏఎంసి పదవిని మాత్రం కృష్ణకు దక్కకుండా చేసింది. ఏడాది కాలం తర్వాత ఆ పదవిని రెన్యువల్ చేసుకునేందుకు కృష్ణ అనేక పాట్లు పడాల్సి వచ్చింది. ఆ సమయంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్న హరీష్ రావు.. కృష్ణకు అపాయింట్మెంట్ కూడా ఇవ్వని దయనీయ పరిస్థితి ఎదురైంది. ఆ తర్వాత గులాబీ పార్టీ మరోసారి రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టినప్పటికీ కృష్ణకు ఎలాంటి నామినేటెడ్ పోస్టును కేటాయించకపోవడం గమనార్హం. టీఆర్ఎస్ పార్టీ పదేళ్లపాటు అధికారంలో కొనసాగినప్పటికీ కృష్ణకు పరాభవాలు తప్ప పదవులు మాత్రం దక్కలేదు. టీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు గత్యంతరం లేని పరిస్థితుల్లో ఖమ్మం కేంద్రంగా పోటీ చేసిన కృష్ణకు ప్రత్యర్థులుగా పోటీ పడిన ముగ్గురు నాయకులు సైతం పార్టీ మారి గులాబీ పార్టీలో సముచిత స్థానం పొంది పదవులను అనుభవించారు. అయినా కేసీఆర్ ను నమ్ముకొని టీఆర్ఎస్ లోనే కొనసాగిన కృష్ణకు మాత్రం ఆ పార్టీలో మొండిచెయ్యే మిగిలింది.

**కాపు సామాజిక వర్గంలోనూ అంతంతే..**

అగ్ర సామాజిక వర్గాలను విశ్వసించని గుండాల కృష్ణ కాపు సామాజిక వర్గంపై అమితమైన ప్రేమను చూపిస్తారు. కాపు సామాజిక వర్గానికి చెందిన కృష్ణ తన సామాజిక వర్గ వ్యక్తులు అంటే ఆప్యాయతను కురిపిస్తారు. అగ్రవర్ణాలను, ఇతర సామాజిక వర్గాలను తక్కువ భావంతో చూసే కృష్ణకు మరి సొంత సామాజిక వర్గంలో దక్కిన ప్రాధాన్యత ఏమిటి..? అంటే అంతంతే అన్న సమాధానమే వినిపిస్తోంది. తన సామాజిక వర్గంలో కాస్త రాజకీయంగా ఎదుగుతున్న నాయకులను కాలు పట్టి వెనక్కిలాగే వైఖరి కృష్ణ కలిగి ఉన్నారని ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. పార్టీలో కాస్త దూసుకుపోయే నాయకులపై అధిష్టానం వద్ద సైలెంట్ గా ఆరోపణలు చేస్తూ వారికి రాజకీయ ప్రాధాన్యత దక్కకుండా చేయడంలో కృష్ణ గట్టిగానే ప్రయత్నాలు చేస్తారన్న ప్రచారం లేకపోలేదు. "చెరపకురా చెడేవు" అనే నానుడి మాదిరిగా తన సొంత సామాజిక వర్గంలో నాయకులను ఎదగకుండా చేయాలన్న దృక్పథం కలిగిన కృష్ణ తనే రాజకీయంగా సమాధి అయ్యే దుస్థితిని తెచ్చుకున్నారు.

**కళాశాలలోనూ అపఖ్యాతి..**

ప్రముఖ విద్యావంతుడిగా పేరున్న గుండాల కృష్ణ పేరు ఆర్ జె సి కృష్ణగా మారిపోయింది. ఆర్ జె సి విద్యా సంస్థలను కొనుగోలు చేసిన కృష్ణ తన ఇంటి పేరుని ఆర్ జె సి గా మార్చేసుకున్నారు. ఇంటర్, డిగ్రీ కళాశాలలను నిర్వహిస్తూ మరో మెట్టు పైకి ఎదిగేందుకు ఎస్ బి ఐ టి ఇంజనీరింగ్ కళాశాలను సొంతం చేసుకున్నారు. కాగా అప్పటి వరకు ఖమ్మం జిల్లాలోని ప్రముఖ కళాశాలగా పేరున్న ఎస్ బి ఐ టి ఆ తర్వాత తన ప్రఖ్యాతిని కోల్పోతూ వస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కళాశాల ఏర్పాటు నుంచి ఎంతో కీలకంగా వ్యవహరించి తమ భుజస్కందాలపై కళాశాలను మోసిన కీలక ఉద్యోగులను సైతం కృష్ణ తొలగించారన్న అపవాదు ఉంది. అలాగే ఉద్యోగుల వేతనాల విషయంలోనూ పేపర్ పై ఒక ఫిగర్ ఉంటే చేతికి ఇచ్చేది మాత్రం అందులో సగమేనన్న ఆరోపణ కళాశాల ఉద్యోగుల్లో వినిపిస్తోంది. ఇలా రాజకీయంగా, సామాజిక వర్గపరంగా, తన సొంత ప్రొఫెషన్ అయిన కళాశాలల అధినేతగా కూడా ఆయన తన ప్రాధాన్యతను కోల్పోతున్నారని చర్చ జరుగుతోంది. ఇదంతా కృష్ణ స్వయంకృతాపరాధమేనని ఆయన సన్నిహిత వర్గాలే చెవులు కొరుక్కోవడం గమనార్హం.

## వైభవంగా కొత్తకొండ వీరభద్ర స్వామి కళ్యాణం





- హాజరైన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి, జనవరి 10 (జనం సాక్షి) : మండలంలోని కొత్తకొండ శ్రీవీరభద్రస్వామి కల్యాణం బుధవారం వేదపండితుల వేదమంత్రాల నడుమ కన్నుల పండువగా జరిగింది. కల్యాణానికి ఈవో కిషన్ రావు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. స్వామివారి కళ్యాణం లో ముఖ్య అతిథిగా రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. శ్రీవీరభద్రస్వామి ఆలయంలో అంకురార్పణం, ధ్వజారోహణ, స్వామివారికి రుద్రాభిషేకం, గవ్యాంతం, నిత్యోపాసన, నిత్యహోమం, వాస్తుపూజ, వాస్తుహోమం, వాస్తుబలి, ఉపనిషత్ పారాయణం, ప్రదోశకాల పూజ, గణపతి పూజ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల సమక్షంలో పల్లకీలో తీసుకువచ్చారు. స్వామి కళ్యాణం సందర్భంగా. వీరభద్ర స్వామి పక్షాన ప్రధాన అర్చకుడు రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు, వినయ్ శర్మ, శివకుమార్, రమేష్, శ్రీకాంత్, శరత్చంద్రులు , భద్రకాళి సమేతులైన వీరభద్ర స్వామి- భద్రకాళి అమ్మవార్లకు జీలకర బెల్లం పెట్టి కళ్యాణాన్ని నిర్వహించారు. అనంతరం మాంగళ్యధారణ, అక్షత రోపాణ, దివ్య నిరంజనం, మంత్ర పుష్పాలు, మహెూదాశీర్వచనం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించి పులకించి పోయారు. ఈవో కిషన్ రావు కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దగ్గరుండి ఏర్పాట్లను పరిరక్షించారు ఈ సందర్భంగా భక్తుల రాదని క్రమ బద్దీకరించేందుకు ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్ ముల్కనూర్ వంగర వేలేరు ఎస్ఐలు నద్రు సాయిబాబు, నీలోజ్ వెంకటేశ్వర్లు, పాటు పలువురు పోలీస్ లు బందోబస్తు నిర్వహించారు మహిళలు స్వామివారి కళ్యాణానికి గతంలో ఎప్పుడు లేని విధంగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ ప్రాంగణాలన్ని కిటికీలాడాయి. ఈ కార్యక్రమంలో ఈవో కిషన్ రావు, ఎంపీపీ జక్కుల అనిత రమేష్, సర్పంచ్ దూడల ప్రమీల సంపత్, ఎంపీటీసీ యాటపోలు రాజమణి, శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు ఊస కోయిల ప్రకాష్, చంద్రశేఖర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఐలయ్య, కొలుగూరి రాజు, చిదురాల సర్వప, మంగ రామచంద్ర, మాడుగుల చింటూ, మాడుగుల సంపత్ పోగుల శ్రీకాంత్, జక్కుల అనిల్, చిట్కూరి అనిల్, గణవేని కొమురయ్య, మాడుగుల గోపి, సమ్మయ్య, ఆలయ సిబ్బంది సందీప్, శ్రీధర్, రాజేందర్ ,రాజు, తదితరులు పాల్గొన్నారు

## దాసరి శ్వేత చౌదరికి సేవారత్న అవార్డ్‌తో సత్కారం

ఎల్‌బీనగర్, జనవరి10 (జనంసాక్షి) : సమాజ సేవకు గుర్తింపుగా దాసరి శ్వేత చౌదరికి సేవారత్న అవార్డ్‌ను అందుకున్నారు. గుడ్ వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం సందర్భంగా రవీంద్రభారతి లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సి హెచ్ దాసరి శ్వేత చౌదరి (నేషనల్ చైర్మన్ ఫర్ యూత్ గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్)కు సేవారత్న అవార్డ్‌ను అందజేశారు. వికలాంగుల వృత్తి శిక్షణ, పునరావాస కేంద్రం ప్రధాన కార్యదర్శి ఎరుపల్లి షణ్ముఖ రావు ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన శ్వేత చౌదరి చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తింపుగా సేవారత్న అవార్డుకు ఎంపిక చేసి కార్యక్రమ ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూజ్య దైవజ్ఞ శర్మ చేతులు మీదుగా శాలువా కప్పి అవార్డును అందజేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తమ సేవలను గుర్తించి అవార్డును అందజేసిన గుడ్ వే ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులకు జ్యూరీ కమిటీ సభ్యులకు శ్వేతా చౌదరి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.




## కొత్త పుంతలు తొక్కిన గంజాయి అక్రమ రవాణా

- చాక్లెట్ల రూపంలో విక్రయిస్తున్న ముఠా గుట్టు రట్టు చేసిన శంషాబాద్ జోన్, ఎస్వోటీ పోలీసులు



శంషాబాద్, జనవరి 10 (జనంసాక్షి ) శంషాబాద్ డిసిపి కార్యాలయంలో డిసిపి నారాయణరెడ్డి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి, మీడియాకు వివరాలను వెల్లడించారు. స్కూల్ సమీపంలో ని కిరాణా షాపుల్లో, పాన్ షాపులలో విక్రయిస్తున్న చాక్లెట్లు తిని పాఠశాల విద్యార్థులు మత్తులోకి జారుకోవడం వింత వింతగా ప్రవర్తిస్తున్న తీరును రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వెలుగులోకి వచ్చింది. హై స్కూల్, కాలేజీ విద్యార్థులు, యువత, లేబర్ వినియోగదారులుగా ఎంచుకొని గుట్టుచప్పుడు కాకుండా విక్రయాలు చేస్తున్నారు. ఒడిస్సా రాష్ట్రంలోని జస్పూర్ జిల్లా మంగళ్‌పూర్ థానే దుద్రతా గ్రామం కునార్సాహి కి చెందిన ధీరేంద్ర బెహ్రా (33) బతుకుదెరువు నిమిత్తం రంగారెడ్డి జిల్లా కొత్తూరు గ్రామానికి వచ్చి స్థిరపడ్డాడు. అక్కడ లేబర్ వృత్తి చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఇతనితో పాటు ఒడిస్సా రాష్ట్రానికి చెందిన సోమనాథ్ బెహ్రా (33), సూర్యమణి సాహు (35) కొత్తూరు పోలీస్ స్టేషన్ సమీపంలో నివాసం ఉంటున్నారు. వీరిద్దరితో ధీరేంద్ర బెహ్రా పరిచయం పెంచుకొని ఒరిస్సా నుంచి గంజాయి చాక్లెట్లు తెప్పిచ్చి అమ్ముదామని ఒప్పించాడు. కొత్తూరు గ్రామంలో వీరు కిరాణా కొట్టు, పాన్ షాపు నిర్వహిస్తున్నా ప్రధాన నిందితుడు. ధీరేంద్ర ప్రతి రెండు నెలలకు ఒకసారి ఒడిస్సా నుంచి గంజాయి తో తయారు చేసిన చాక్లెట్లను తీసుకొచ్చి చార్మినార్ గోలి పేరుతో ఉన్న వాటిని ముగ్గురు కలిసి కిరాణా కొట్టు పాన్ షాప్ లో నుండి విక్రయించేవారు. ప్రభుత్వ పాఠశాల పక్కనే ఉన్న ఈ పాన్ షాప్ కిరాణా దుకాణంలో గంజాయి చాక్లెట్లను మొదట్లో ఉచితంగా యువత, స్కూల్ కాలేజీ విద్యార్థులు, ఒడిస్సా, బీహార్ చెందిన వ్యక్తులకు ఇచ్చేవారు. ఉచితంగా తీసుకున్న వారిలో కొంతమంది గంజాయి చాక్లెట్లకు అలవాటు పడ్డ తర్వాత ఒక్కో చాక్లెట్ 20 నుంచి 30 రూపాయలకు అమ్మేవారు. పాఠశాల పక్కనే ఉన్న పాన్ షాప్ వద్ద కొంత మంది విద్యార్థులు ఈ గంజాయి చాక్లెట్లను కొనుగోలు చేసి తినడంతో వారి ప్రవర్తనలో విపరీతమైన మార్పులు వచ్చాయి. చాక్లెట్లు తిన్న వారంతా వింతగా ప్రవర్తించడంతో వారి పరిస్థితిని గమనించిన ఉపాధ్యాయులు విద్యార్థులను అడిగి విషయం రాబట్టారు. సమాచారం మేరకు వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో గుట్టు రట్టయింది. పోలీసులు దాడులు చేసి నిన్న 9వ తేదీన ముగ్గురు అంతరాష్ట్ర మాదకద్రవ్యాల వ్యాపారుల ముఠాను అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి రూ. 1. 30 లక్షల విలువైన 8 కిలోల బరువున్న 42 ప్యాకెట్ల గంజాయి ప్యాకెట్ల తో పాటు మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయి చాక్లెట్లు ఒడిస్సా రాష్ట్రం నుంచే వీళ్లు ఇక్కడికి తీసుకొచ్చి విక్రయాలు చేస్తుల్యాబ్ . మరికొన్ని చోట్ల కూడా ఇలాంటి అమ్మకాలు జరుగుతున్నట్లు దృష్టికి వచ్చింది. ఈ గంజాయి చాక్లెట్లలో ఏ ఏ పదార్థాలు కలిపి తయారు చేస్తున్నారని నిర్దిష్ట సమాచారం ల్యాబ్ కు పంపి వివరాలు సేకరిస్తునమున్నారు. అన్ని కేంద్రాలలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా విక్రయాలపై నిర్దిష్టమైన కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని శంషాబాద్ జోన్ డిసిపి నారాయణరెడ్డి వెల్లడించారు. నిందితులపై ఎన్ డి పి ఎస్ 1985 చట్టం యు/ ఎస్, 8 ( సి ), ఆర్ డబ్ల్యూ 20 (1) ( బి ) (2) ( బి) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. సైబరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు శంషాబాద్ జోన్ డిసిపి కె. నారాయణ రెడ్డి, అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కే. రామ్ కుమార్, డిప్యూటీ ఆఫ్ పోలీస్ రషీద్ మార్గదర్శకత్వంలో సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్, అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ నారాయణ్ గౌడ్, ఏ సి పి పి.రామచందర్ రావు కొత్తూరు పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వి. నర్సింహారావు, ఎస్ఓటి శంషాబాద్ జోన్ ఇన్‌స్పెక్టర్ బీ. సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు. చాకచక్యంగా నిందితులను అరెస్టు చేసి గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్న ఎస్ఓటి పోలీసులకు త్వరలో రివార్డు అందజేస్తామన్నారు.

## మదీనాగూడ ఈర్ల చెరువును కబ్జాల నుండి కాపాడండి

- జనం కోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి




శేరిలింగంపల్లి, జనవరి 10 (జనంసాక్షి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం మదీనాగూడ పరిధి ఈర్ల చెరువు గత కొంతకాలంగా యదేచ్ఛగా కబ్జాల పాలవుతున్నా పట్టించుకునే నాథుడు లేకపోవడం ఎంతవరకు సమంజసమని, అధికారుల బాధ్యతారాహిత్యానికి ఎవరు బలి కావాలని 'జనం కోసం' స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు బుధవారం రాజేంద్రనగర్ లోని రంగారెడ్డి జిల్లా ఆర్డీవో కార్యాలయంలో ఈర్లచెరువు పరిరక్షించాలంటూ ఫిర్యాదు చేయడం జరిగింది. మరోవైపు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం, శేరిలింగంపల్లి డిప్యూటీ సర్కిల్ కార్యాలయం, ఇరిగేషన్ అధికారులకు ఆయన తమ సంస్థద్వారా ఈర్ల చెరువు పరిరక్షణకు పలు డిమాండ్లతో కూడిన వినతులను సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కసిరెడ్డి మాట్లాడుతూ చందానగర్ డివిజన్ మదీనాగూడ ఈర్లచెరువు గత కొంతకాలంగా యదేచ్ఛగా కబ్జాల పాలవుతుందని, పట్టించుకోవాల్సిన వారుసైతం పక్క చూపులు చూస్తుండడంతో కబ్జారాయుళ్లకు అదనపు బలం చేకూరుతుందని ఆయన విమర్శించారు. గతంలోనే ఈర్ల చెరువు ఎఫ్ టి ఎల్ పరిధికి వస్తుందని నిర్ధారించిన ఇరిగేషన్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు పలు అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన చోట ఇష్టానుసారంగా మట్టిని నింపి చదును చేసి ప్రస్తుతం రెండు గుడిసెలను ఏర్పాటు చేసి దళారులు విలువైన ప్రభుత్వ భూమిని దిగమింగేందుకు ప్రయత్నిస్తున్నారని కసిరెడ్డి దుయ్యబద్దారు. ఒకసారి ప్రభుత్వ భూమి, చెరువు శిఖం భూమి అని నిర్ధారించిన అధికారులు ఆ తర్వాత జరిగిన పరిణామాల క్రమంలో కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంలోని ఆంతర్యమేమిటని ఆయన ఎద్దేవా చేశారు. భూములను కాపాడాల్సిన అధికారులే భూ బకాసురులకు వందపడుతున్నట్టుగా యదేచ్ఛగా కబ్జాల పర్వం కొనసాగుతుంటే కళ్ళు మూసుకొని నీళ్ళు నవ్లడం వారి దిగజారుడుతనానికి నిదర్శనం అని కసిరెడ్డి దుమ్మెత్తి పోసారు. అధికారులు చేయాల్సిన పనులను ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజికవేత్తలు చేయాల్సి వస్తుంటే ఇక అధికారులతో అవసరమేముందని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి విస్మయాన్ని వ్యక్తం చేశారు. ప్రజల నుండి జీతాలు తీసుకునే అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలే తప్ప... ప్రజల సొమ్మును కబ్జా రాయుళ్ల పాలుచేయడం ఏ ఉద్యోగ ధర్మం కిందకి వస్తుందో వారే స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పూర్తి ఆధారాలతో రంగారెడ్డి జిల్లా స్థాయిలో ఉన్న అధికారులందరికీ తాను వినతి పత్రాలు అందజేయడం జరిగిందని, తక్షణమే చర్యలు తీసుకొని పక్షంలో ప్రత్యక్ష ప్రజా యుద్ధానికి దిగడంతప్ప మరో మార్గం లేదని భాస్కర్ రెడ్డి హెచ్చరించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
11 జనవరి 2024

# మేధావులా..? భజనవాదులా..?

"చావును తప్పించుకోవడం గొప్ప పని కాదు. తప్పు చేయకుండా తప్పించుకోవడమే గొప్ప పని".. గ్రీకు తత్వవేత్త సోక్రటీస్ వ్యాఖ్యలు కొందరు తెలంగాణ మేధావులు గుర్తించాల్సిన సందర్భం. కొద్దిరోజుల కిందట తెలంగాణ అసెంబ్లీకి మూడోసారి ఎన్నికలు జరిగాయి. తెలంగాణ ప్రజానీకం తమ తీర్పుతో పాలక మార్పు చూపారు. మెజార్టీ సీట్లలో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి పట్టం గట్టారు. అధికార పీఠంపై కూర్చోబెట్టారు. తెలంగాణలోని కొందరు మేధావులకు ఎన్నికల ఫలితాలు మింగుడు పడడంలేదు. కొత్త సర్కార్ కొలువుదీరిన రోజు నుంచే విషం చిమ్మడం షురూ చేశారు. కొత్త పాలకులు పాలనలో కుదురుకోకముందే.. కురచ బుద్ధి మాటలతో విమర్శలు ఎక్కుపెట్టారు. అధికారంలోకి వచ్చినా ఎంతోకాలం పాలించలేరంటూ కుహనా మేధావి తెంపరితనం ప్రదర్శించడం ప్రారంభించారు. అదే.. ఆ మేధావులు గత పదేళ్ల పాలకులకు అంటకాగారు. పదవుల కోసం సాగిలబడ్డారు. కవులు, కళాకారులు కూడా భజన మాటలు, జోకుడు బేరాలు ఆడారు. అలాంటివారే భవిష్యత్ సకల జనుల అభివృద్ధికి, తెలంగాణ జాతి ఔన్నత్యానికి ఆటంకంగా పరిణమించారు.



తెలంగాణ గడ్డ నాటి సాయుధ రైతాంగ పోరాటం నుంచి పదేళ్ల కిందట స్వరాష్ట్ర ఉద్యమం దాకా అడ్డాగా నిలిచింది. ఇక్కడి ప్రజానీకానికి ఆత్మ గౌరవం ఎక్కువ. ఆకలినైనా భరిస్తారు కానీ.. ఆత్మగౌరవాన్ని చంపుకోరు.. అనేది తరతరాలుగా నరనరాన జీర్ణించుకునిపోయింది. అణచివేతను ఎదురించే ధైర్యం, అన్యాయాన్ని ప్రశ్నించే తత్వమే.. నేడు పదేళ్ల పాలనకు చరమగీతం పాడాయి. పాలక దాష్టీకంపై తిరగబడ్డారు. ఓటు ఆయుధంతో తీర్పు చెప్పారు. పాలక మార్పును స్వాగతించారు.

పదేళ్ల పాలకులతో అంటకాగి..గత పదేళ్ల కాలంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాలరాస్తున్నా, స్వ రాష్ట్ర సంపదని దోపిడీ చేస్తున్నా, సబ్బండులు నెత్తినోరు కొట్టుకున్నా.. కొందరు మేధావులు ప్రేక్షక పాత్రే పోషించారు. కిమ్మనకుండా మౌనం దాల్చారు. అదే కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాగానే మేల్కొలుపు చెందారు. గత ప్రభుత్వం అమానుష చర్యలైన.. ధర్నాచౌక్ ఎత్తివేత, ప్రజాసంఘాల అణిచివేత, రైతులకు బేడీలు, ఉద్యమకారుల గొంతులు నొక్కడం.. ఇలాంటివి పాటించినా కిక్కురుమనలేదు.ఎందుకంటే.. ఆ మేధావులు అధికార భోగాలు అనుభవించారు. ప్రజాకాంక్షను పాలకుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేయలేదు. మేధావి దార్శనికత చూపలేదు. స్వరాష్ట్రమైనా ఆధిపత్యం ఉన్న చోట, ప్రజలను బానిసలుగా మార్చుకున్న చోట, ప్రశ్నించకుండా నిలదీయకుండా అణచివేత కొనసాగినన్ని రోజులు ప్రజలు మౌనంగా ఉంటారేమో.. కానీ ఆత్మగౌరవాన్ని, ఆవేదనను, ఆందోళనను, అవమానాలను ఎదుర్కొన్ననాడు.. కారణాలను వెతికి, కార్యాచరణకు పూనుకుని కాలం రాగానే ఓటు బల్లెములై పోటు పొడుస్తారు. కొద్దిరోజుల కిందట కూడా ఇదే జరిగిందని చెప్పొచ్చు.

స్వరాష్ట్రం తెచ్చుకునేదాకా..తెలంగాణ సాధించుకునే వరకు ఇక్కడి మేధావులు, ప్రజాస్వామికవాదులు, కవులు, కళాకారులు, బుద్ధిజీవులు, సకల జనులు ఇలా అందరూ కోట్ల గొంతుకలై నినదించారు. ఇది కాదనలేనిది. కానీ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజా చైతన్యం నుంచి చాలామంది పక్కకుపోయారు. పాలకుల పంచన చేరారు. పదవుల భోగాలు అనుభవించారు. భజన కీర్తనలు పాడారు. పల్లకీలు మోసారు. పదేళ్ల పాటు పాలకులకు సాగిల పడ్డారు. అన్నేళ్ల కాలంలో ప్రజల గోడును పెడచెవిన పెట్టారు. ఇలా ఎందుకు జరిగింది? దానికి కారణాలు ఏమిటనేది చర్చించాల్సి ఉంటుంది. గత పదేళ్లలో ఏనాడు రాష్ట్ర ప్రయోజనాలు కోరని కొందరు మేధావులు ఉన్నట్టుండి ప్రభుత్వం మారగానే ఆలోచనా ధోరణి మార్చారు. ప్రశ్నించాల్సిన సమయాన తమ అసమర్థతో అధికార పదవీ దాహం తీర్చుకున్నారు. దీంతో పరిపాలనలో ప్రజల పరిస్థితి తెగిన గాలిపటం మాదిరిగా అయింది. పాలకుల అడ్డగోలు, అసంబద్ధ నిర్ణయాలను ఖండించనూ లేదు. దీంతో రాష్ట్రం అప్పుల కుప్పగా పెరిగిపోయింది. చివరకు రోజువారీ ఖర్చులకు కూడా ఇచ్చుకోలేని దివాళా అంచుకు చేరింది. అభివృద్ధి పేరిట ఆర్థిక అరాచకంతో రాష్ట్రాన్ని చెరబట్టిన కృషిలో భాగస్వాములయ్యారు.

## సామాజిక తెలంగాణ ఎటుపోయే..?

తెలంగాణ వస్తే హక్కులు వస్తాయి, సామాజిక న్యాయం జరుగుతుంది, బహుజనులకు అధికారం దొరుకుతుంది. సబ్బండులకు ఉపాధి లభిస్తుంది. మొత్తంగా సామాజిక తెలంగాణ సాధించుకోవచ్చు అనే నినాదాలు చేశారు. ఇక స్వరాష్ట్ర కలసాకారం కాగానే.. కొందరు మేధావులు, కవులు, కళాకారులు ప్రజాస్వామిక శక్తులు మౌనంగా ఉండిపోయారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్‌కు దగ్గరైన వారంతా రాష్ట్రం ఏర్పడ్డాక పదవులకు ఆశపడ్డారు? పదవులు పొంది బహుజన తెలంగాణను గాలికి వదిలేశారు. సొంత ప్రయోజనం చూసుకున్నారు? ప్రశ్నించేతత్వాన్ని పక్కనపెట్టేశారు. పోరాడే తత్వాన్ని మూలన పడేశారు. తెలంగాణ అస్థిత్వాన్ని అటకెక్కించారు. ఆత్మగౌరవాన్ని భ్రష్టుపట్టించారు. ప్రజల గొంతుకగా ఉండాల్సిందిపోయి మిన్నకుండిపోయారు. తెలంగాణ వచ్చాక ఇలా జరుగుతుందని కలలో కూడా అనుకోలేదు. మొత్తంగా తెలంగాణ ప్రజల తరఫున కొట్లాడే తనం తాకట్టుపెట్టారు. త్యాగాల తెలంగాణలో భోగాలు అనుభవించారు. మొత్తంగా పదేళ్ల తెలంగాణ సమాజం మౌనంగా రోదించింది.

## పాలకులకు పరోపకారులుగా...

పాలకుల అకృత్యాలను ప్రశ్నించడానికి, హేతుబద్ధంగా ఆలోచించి నిక్కచ్చిగా నిలదీసి, ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేవాళ్లే మేధావులని చెప్పుకుంటే సార్థకత దక్కుతుంది. నిరంతరం ప్రజా పాలన ను కనిపెట్టి ఉంటూ.. అవసరమైనచోట సూచనలు చేస్తూ పాలన గాడి తప్పకుండా సరి చేయాల్సింది పోయి.. కుటిల రాజకీయాలను ప్రోత్సహిస్తూ.. ప్రశ్నించిన వాళ్లను నిర్బంధించేలా చేయించి, ద్రోహులుగా ముద్ర వేయించి.. శిక్షింపజేయడానికి పాలకులకు పరోపకారులుగా మారిపోయారు. ప్రజల్లో ఉండాల్సిన మేధావులు, బుద్ధిజీవులు, కవులు, కళాకారులు పదవులు పొంది పెదవులను మూసుకున్నారు. ప్రజా చైతన్యాన్ని మేల్కొల్పాల్సిందిపోయి నిద్రనటించారు. తెలంగాణ బాధలు, కష్టాలు పడుతూ.. శిక్షలు అనుభవిస్తుంటే.. పాలకుల పంచన చేరి భుజ , భజన కీర్తనలు ఆలపించారు. కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వాన్ని ఇప్పుడు వాళ్లకు ప్రశ్నించే అర్హత ఉందా..? అనేందుకు తమకు తామే ప్రశ్నించుకోవాలి. ఇన్నాళ్లు గత ప్రభుత్వానికి గుడ్డిగా మద్దతీయడం అత్యంత విచారకరం. భవిష్యత్ పరిణామాలను పసిగట్టకుండా, ప్రశ్నించకుండా మిన్నకుండిపోయారు. పాలకులు చేసే తప్పులను ప్రశ్నించిన దాశరథి, కాళోజి వారసులు గత పదేళ్ల తెలంగాణ పాలనలో ఎటుపోయారు! ఏమైపోయారు! రాజ్యం చేసే అక్రమాలపై, దౌర్జన్యంపై ఎలుగెత్తాల్సిందిపోయి..పదవులకు ఆశపడి తాకట్టుపడ్డారు. బహుజన తెలంగాణను తాకట్టు పెట్టారు. అలాంటివారి గురించి ఇంతకంటే ఇంకేం మాట్లాడుతాం!." ఏ ప్రాంతంలోని మేధావులైనా మౌనంగా ఉంటే రాజ్య సంక్షేమం, అభివృద్ధి రీత్యా ప్రమాదకరం. ఇది ఎదుగుతున్న సమాజానికి, జాతి ఔన్నత్యానికి గొడ్డలిపెట్టుగా పరిణమిస్తుంది"..దక్షిణాఫ్రికా పోరాట యోధుడు నెల్సన్ మండేలా.. అన్నట్టుగానే పదేళ తెలంగాణలోనూ అదే జరిగింది.



- సాదిక్, తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక ప్రధాన కార్యదర్శి

# పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఇదే జోరు!



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరే పార్లమెంట్ ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ జోరు కొనసాగే పరిస్థితి చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. నెల రోజుల సీఎం రేవంత్ రెడ్డి పాలన మీద ప్రజలకు మంచి నమ్మకం కుదిరినట్లు పరిస్థితి స్పష్టంగా కనిపిస్తున్నది. పార్లమెంట్ ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ ఉనికి కష్టంగానే చాలా స్పష్టమైన సంకేతాలు నేల మీద ఉన్నాయి.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి అనంతరం ఆ పార్టీ ముఖ్య నేతల వ్యవహారం, మాటలు,కెటిఆర్ లాంటి ఆ పార్టీ అగ్ర నాయకుడి లో ఇంకా తగ్గని గర్వపు, అహం మాటల వల్ల ,దాదాపు బిఆర్ఎస్ కనుమరుగు అనే విధంగా ఆ పార్టీ క్యాడర్ లోని నైరాశ్యం కనిపిస్తున్నది. కొందరు ఓటమి పాలు అయిన మాజీ ఎమ్మెల్యే లు, ఇప్పుడు ఎంపీ లుగా ఉన్న వారు అయితే తమ రాజకీయ భవిష్యత్ ను తలుచుకుంటూ ఆందోళనలో పడి పోతున్నారు.సింగరేణి యూనియన్ ఎన్నికలలో ఆస్తిత్వం కోల్పోయిన బిఆర్ఎస్ అనుబంధ యూనియన్ నేతలు ఇతర యూనియన్ లలోకి వలస బాట పట్టారు. ఎన్నికలకు ముందు ఆపార్టీ కి చెందిన టిబిజీకెఎస్ లోని అగ్ర నేతల రాజీనామాలు, యూనియన్ క్యాడర్ చెల్లా చెదురు అయిన తీరు, దీని కంతటికి కారణం అయిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్టేట్మెంట్ లు, మరింత క్యాడర్ లో అసంతృప్తి రాజుకునే పరిస్థితి వచ్చింది అనేది నేల మీది నిజం! పది ఏండ్లు అధికారం లో ఉండి, అధికారం కోల్పోయి, తీవ్ర ప్రజల వ్యతిరేకతను మూట గట్టు కోవడాన్ని బిఆర్ఎస్ నేతలు, పై నుంచి క్షేత్ర స్థాయి వరకు జీర్ణించుకోలేక పోతున్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన నెల రోజులకు ముందు నుంచే బిఆర్ఎస్ నేతలు కనీసం ఓపిక లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మీద చేస్తున్న ఏమాత్రం అర్థం, పర్థం లేని విమర్శల, ఆరోపణలను చూసి జనం 'ఛీ' కొడుతున్న పరిస్థితి వచ్చింది!భారీ అవినీతి, అశ్రిత పక్షపాత, విచ్చలవిడి పాలన, నిధుల దుర్వినియోగం ఆరోపణలు బిఆర్ఎస్ ప్రభుత్వం మీద వచ్చాయి.ముఖ్యంగా కాళేశ్వరం మీద ఇప్పుడు విచారణ ప్రారంభించిన పరిస్థితి ఉంది. దీని నుంచి వారు బయట పడే పరిస్థితి కనిపించడం లేదు. ఇవన్నీ మాజీ సీఎం కెసిఆర్ కు ఉచ్చులా చుట్టుకునే పరిస్థితి ఉన్నది.ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ మనుగడ భవిష్యత్తు లో ఇక కష్టంగానే కనిపిస్తున్నది.దేశం లో ఎలాగైతే కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ, ఇండియా కూటమి వర్సెస్ బీజేపీ అనే విధంగా ఉందో, రేపు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ లోనూ కొన్ని చోట్ల అదే పరిస్థితి కనిపిస్తుంది అంటే అతిషయోక్తి కాదు.దాదాపు తెలంగాణ లోని పెద్దపల్లి,ఖమ్మం,కరీంనగర్, వరంగల్, నల్గొండ, నిజామాబాద్,భద్రాచలం, మల్కాజిగిరి, మహబూబ్ బాద్,సిద్దిపేట, ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ విజయం ఖాయం గా పరిస్థితి ఇప్పటికిప్పుడే ఎన్నికలు జరిగితే ఖాయంగా కనిపిస్తుంది.గ్రౌండ్ రియాలిటీ ఇది, అర్థం అయినా,అర్థం కానట్లు కొందరు నటిస్తున్నారు. అది ఆత్మవంచనే తప్ప మరొకటి కాదు!నిజానికి పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీ జాగ్రత్తలు తీసుకుంటే మంచిది!కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆశయం ప్రకారం యువకులకే అవకాశం ఎక్కువగా ఇవ్వాలని, పార్టీ శ్రేణులు కోరుతున్నారు. మొత్తం గా తెలంగాణ లో పాలనా పరంగా సీఎం రేవంత్ రెడ్డి ఆచి తూచి అడుగులు వేస్తున్నారు. చాలా నమ్మకంగా ఉన్నారు. సామాన్యులను సైతం సీఎం మాత్రమే కాదు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,సీనియర్ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వర్ రావ్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,శ్రీధర్ బాబు, జూపెల్లి కృష్ణా రావ్,రాజ నర్సింహా, సురేఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క , పొన్నం ప్రభాకర్ లాంటి వారు కలుస్తున్న తీరు, ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరిని కలువడం, టైం ఇవ్వడం పట్ల సర్వత్రా ప్రజా పాలన అంటే ఇలా ఉండాలి అనే విధంగా జనం లో చర్చ జరుగడం విశేషం!పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ను ఇందులో ప్రత్యేకంగా పేర్కొనవచ్చు! పబ్లిక్ రిలేషన్ లో అయనకు కోల్ బెల్ట్ లో మంచి పేరుంది!ఈ అన్ని కారణాలే రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు అనుకూల పరిస్థితులు ఉండడానికి కూడ అవకాశం గా కనిపిస్తుంది! మొత్తానికి, అటు దేశంలో ఇటు తెలంగాణ లోనూ కాంగ్రెస్ కు, ఇండియా కూటమికి అనుకూల పరిస్థితులు ఉన్నాయి. ఈ నెల 14 నుంచి రాహుల్ గాంధీ మణిపూర్ నుంచి ప్రారంభించ నున్న న్యాయ్ యాత్ర ఒక ఎస్సెట్ కానున్నది!ఇదే నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ తో కాంగ్రెస్ చర్చలు, ఆ పార్టీ లు దగ్గర అవుతున్న తీరు, అటు పార్లమెంట్ సీట్ల సర్దుబాటు విషయంలో ఇండియా కూటమి లోని పార్టీ ల నేతలతో కాంగ్రెస్ మాట, ముచ్చట కూడా మంచి సంకేతం ను ఇస్తున్నది!ఈ ప్రభావం ఆంధ్రప్రదేశ్ మీద కూడ ఉన్నా ఆశ్చర్యం లేదు! కర్ణాటక లో కాంగ్రెస్ విజయం ప్రభావం తెలంగాణ పై పడిన విధంగా, తెలంగాణ లో కాంగ్రెస్ గెలుపు ప్రభావం ఆంధ్రప్రదేశ్ మీద కూడ పడే అవకాశం లేకపోలేదు!నేల మీద నిజం ను జీర్ణించు కోవడం అలవాటు లేని అహం భావులకు ఏమీ కనిపిస్తలేదు! ఏం చేద్దాం! అది వారి ఖర్మ! అనక తప్పదు!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# లౌకిక విలువలను మంటగలిపిన మోడీ

> 2024 జనవరి 22న అయోధ్యలో రామమందిరాన్ని ప్రధాని మోడీ ప్రారంభించబోతున్నారు. భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఇది పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకమైనది .భారత రాజ్యాంగ ప్రధాన సూత్రాలలో ఒకటి లౌకిక తత్వం. లౌకికవాదాన్ని సమర్థించే భారత రాజ్యాంగం ప్రకారం, రాజ్యం మరియు మతం వేరుగా ఉండాలి. మత కార్యకలాపాలలో ప్రభుత్వ ప్రమేయం ఉండకూడదు. ప్రభుత్వాధినేతలు ఎవరూ కూడా మతాన్ని, మత విశ్వాసాలను ప్రోత్సహించకూడదు. మతము మత విశ్వాసాలు, వాటికి సంబంధించిన అభ్యాసాలు పౌరుల వ్యక్తిగత వ్యవహారాలుగా పరిగణించబడతాయి.



1976 నాటి 42వ రాజ్యాంగ సవరణ ప్రకారం, భారతదేశం రాజ్యం లేక ప్రభుత్వం మతాతీత, ఏమతాన్ని సమర్థించని లౌకిక దేశం. భారత ప్రభుత్వానికి లేదా రాజ్యానికి ఏ మతము రాజ్య అధికార మతం కాదు .అన్ని మతాలను అంగీకరిస్తుంది మరియు ఏ ఒక్క మతానికి ప్రత్యేకంగా అనుకూలంగా ఉండదు. అదే విధంగా 1994లో, ఎస్ ఆర్ బొమ్మై కేసులో భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ఏం తెలియజేసిందంటే" భారతదేశం రిపబ్లిక్ గా ఏర్పడినప్పటి నుండి భారతదేశం లౌకిక దేశమని పేర్కొన్నది. అదేవిధంగా ప్రవేశకలో చెప్పినట్లు రాజ్యాంగం యొక్క మౌలిక స్వభావమైన "సార్వభౌమ గణతంత్ర ప్రజాతంత్ర సామ్యవాద లౌకిక" భావాన్ని మార్చే హక్కు భారత పార్లమెంటుకు లేదు. భారత రాజ్యాంగ మౌలిక స్వభావం మార్చాలంటే మరో రాజ్యాంగ సభ నిర్మాణం జరగాల్సిన అవసరం ఉన్నది.అయితే, బీజేపీ పాలనలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీనేతృత్వంలోని భారత ప్రభుత్వ సంస్థలన్నీ రామ మందిర నిర్మాణం మరియు ప్రతిష్ఠాపనలో ప్రత్యక్షంగా పాలుపంచుకుంటున్నాయి. మెజారిటీ మతతత్వ హిందూరాజ్య స్థాపన అంతిమ లక్ష్యంగా కలిగిన అయిన రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ (ఆర్ఎస్ఎస్) యొక్క రాజకీయ సాధనం భారతీయ జనతా పార్టీ. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి భారత రాజ్యాంగంలోని లౌకిక లక్షణాన్ని నిర్వీర్యం చేస్తోన్నది. దేవాలయాలపై ప్రభుత్వ నియంత్రణను గతంలో తీవ్రంగా వ్యతిరేకించిన రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్(ఆర్ఎస్ఎస్)కి ఇప్పుడు రామమందిర వ్యవహారంలో రాజ్యాధికారంపై ఎలాంటి అభ్యంతరం లేదని, మోడీ ప్రభుత్వం హిందూ మతంతో గుర్తింపు పొందిందని వెల్లడించింది.

భారతదేశ రాజ్యం ఇంకా అధికారిక కోణంలో హిందూ రాజ్యం కానప్పటికీ, దాని పాలన వ్యవహారాలన్నింటిలో, హిందూత్వ ప్రతిపాదకులు సావర్కర్ మరియు గోల్వాల్కర్ ప్రతిపాదించిన విధంగా మోడీ ప్రభుత్వం హిందూ దేశంగా వ్యవహరిస్తోన్నది. దాదాపు ఒక శతాబ్దం క్రితం ఏర్పడిన ఆర్ఎస్ఎస్ 2024 విజయదశమి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా హిందూ మత రాజ్యం ఏర్పాటు చేయాలని దృఢ సంకల్పంలో ఆర్ఎస్ఎస్ ఉన్నది. అందుకొరకై రాజకీయ ప్రక్రియ వేగవంతం చేస్తున్నది. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించినప్పుడు ఆర్ఎస్ఎస్ హిందూ మహాసభ అధినేత, భారత రాజ్యాంగాన్ని తిరస్కరించుతున్నామని మూడు రంగుల జెండాను అంగీకరించలేదని ప్రకటించారు. మనస్మృతి రాజ్యాంగంగా ఉండాలని వారు అన్నారు. భారతీయ జనతా పార్టీలో మితవాదిగా ముద్ర పడిన వాజ్ పాయ్ ప్రధానమంత్రి కాలంలోనే సావర్కర్ చిత్రాన్ని పార్లమెంటు సెంట్రల్ హాలులో పెట్టటం జరిగింది. సావర్కర్ బ్రిటిష్ వారికి విధేయులుగా ఉంటామని అనేక లొంగుబాటు ఉత్తరాలు రాశాడు.

శాంతి, సామరస్యం, మానవుల మధ్య విచక్షణను జీవితాంతం వ్యతిరేకించిన, హిందూ ముస్లిం ఐక్యతను కోరుకున్న నిజమైనటువంటి హిందువైన మహాత్మా గాంధీని హత్య చేసిన వారు హిందూ మహాసభ సభ్యులు . మహాత్మా గాంధీ హత్యకు కుట్ర చేసిన హిందూ మహాసభ ముద్దాయిలలో సావర్కర్ ఒకడుగా ఆరోపణలు ఎదుర్కొన్నాడు. ప్రత్యక్ష సాక్ష్యం లేదని కోర్టు ఆయన్ని ముద్దాయిగా తొలగించింది .దీనిపైన జస్టిస్ కపూర్ కమిషన్ కూడా అనేక వివరణలు ఇచ్చింది. కానీ కపూర్ కమిషన్ వచ్చేనాటికి సావర్కర్ చనిపోయాడు. 1980ల నుంచి రామజన్మభూమి ఉద్యమం, 1989 నవంబర్ 9న వివాదాస్పద స్థలంలో శిలాన్యాలు నిర్వహించడం, 1992లో బాబ్రీ మసీదు కూల్చివేత వంటి ముఖ్యఘటనలతో దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా స్థిరమైన కాషాయ దాడి ఒక క్రమపద్ధతిలో సాగుతూ వస్తున్నది.

రంజన్ గొగోయ్ నేతృత్వంలోని న్యాయస్థానం 9 నవంబర్ 2019న బాబ్రీ మసీదు స్థలాన్ని రామమందిర ట్రస్టుకు కేటాయిస్తూ తీర్పును ప్రకటించింది. 2020 ఫిబ్రవరి 5న పార్లమెంటులో రామమందిర నిర్మాణ ప్రణాళికను మోదీ ప్రకటించడంతోపాటు స్వయంగా భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. జమ్మూ అండ్ కాశ్మీర్ ప్రత్యేక హోదాను రద్దు చేస్తూ ఆర్టికల్ 370 రద్దు చేసిన సరిగ్గా ఒక సంవత్సరం తర్వాత 5 ఆగస్టు 2020న రామమందిరానికి శంకుస్థాపన రాయి వేశాడు. ఇప్పుడు భారత ప్రధానిగా మోడీ జనవరి 22న మళ్లీ అయోధ్యలో రామమందిరాన్ని ప్రారంభించడంతో, భారత ప్రభుత్వం లేదా రాజ్యం మరియు హిందూ మతం మధ్య విలీన ప్రక్రియ సెక్యులరిజంపై ఎన్నడూ లేనంత పెద్ద దాడి .భారత రాజ్యాంగ లౌకిక స్వభావాన్ని, నిబంధనను తప్పుడు పద్ధతిలో మారుస్తున్నది. జనవరి 22న ఆలయ ప్రతిష్ఠాపన జరగనుండగా, హిందుత్వ ఫాసిస్ట్ శక్తులు తమ మెజారిటీ పోలరైజేషన్‌లో భాగంగా మైనారిటీలపై, ముఖ్యంగా ముస్లింల కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున మతపరమైన భావాలను రెచ్చగొట్టడం ప్రారంభించారు. జనవరి 22న అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన కార్యక్రమంలో మసీదులు, దర్గాలు మరియు మదరసాల వద్ద "శ్రీరాం, జైరాం, జై జైరాం" అని పఠించాలని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముస్లింలను కోరారు.

ఈ సందర్భంగా గతంలో ప్రధానమంత్రి పళ్లేల మీద చప్పట్లు చేయటం ద్వారా కోవిడ్ తో పోరాడాలని ఆయన చేసిన విజ్ఞప్తిని గుర్తుచేస్తుంది. 5 ఏప్రిల్ 2020న 'కొవ్వొత్తులు వెలిగించడం' ద్వారా మహమ్మారిని తరిమి కొట్టొచ్చు అన్నారు. జనవరి 22న రామ జన్మభూమి ఆలయ సంప్రోక్షణను పురస్కరించుకుని ప్రతి భారతీయుడు తమ ఇళ్లలో 'దియా' (రామజ్యోతి) వెలిగించాలని మోదీ విజ్ఞప్తి చేశారు. ఆలయ ఆధారితంగా నిషేధించబడని బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. జనవరి 14 నుంచి సార్వత్రిక ఎన్నికల ప్రచారం అమలులోకి వస్తుందనీ, జనవరి 22న జరిగే ఆలయ ప్రతిష్ఠాపన కోసం ప్రపంచం ఎదురు చూస్తోందని పేర్కొంటూ, "పవిత్ర ప్రదేశాన్ని అభివృద్ధి చేసేందుకు ఎలాంటి ఆకాశాన్ని కూడా వదలబోమని" పేర్కొంటూ, మోదీ 46 ప్రాజెక్టులను ప్రారంభించారు . వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం మరియు అయోధ్య ధామ్ జంక్షన్ రైల్వే స్టేషన్‌ను పునరుద్ధరించడంతో పాటు ఆలయం చుట్టూ అయోధ్యను అభివృద్ధి చేయడానికి 15700 కోట్లు (రూ. 18000 కోట్లతో నిర్మించబడింది) కేటాయించారు. వందేభారత్ రైళ్ల శ్రేణి, అనేక రైలు మార్గాల డబ్లింగ్ మరియు విద్యుదీకరణ మరియు హై-వే నిర్మాణంతో సహా అన్నింటినీ పూర్తి చేయడానికి, అయోధ్యను వారి గమ్యస్థానంగా ఉంచడం కూడా పూర్తి స్వింగ్‌లో ఉంది. మరియు, వాస్తవానికి, సంఘ్ పరివార్ నాయకులతో పాటు, బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ మరియు గోడీ మీడియా నుండి చాలా మంది ప్రముఖ సంఘీ ప్రముఖులు, సాధువులు, సన్యాసులు మహంతులు కూడా కూడా జనవరి 22 న అయోధ్యకు తరలి వస్తున్నారు.

ఇప్పటికే హిందుత్వ వైపు మొగ్గు చూపుతున్న న్యాయవ్యవస్థతో సహా మొత్తం కేంద్ర ప్రభుత్వ యంత్రాంగం, మొత్తం కార్పొరేట్-కాషాయ మీడియాతో కలిసి రామ మందిరం చుట్టూ కేంద్రీకృతమై ఉన్నందున, ఇప్పుడు ఈ వాతావరణం దేశంలోని ఆశ్రిత పక్షపాత కార్పొరేట్ కాషాయ దోపిడీ అనేది అసలైన వాస్తవం. ఈ వాస్తవాన్ని మభ్యపెట్టడానికి సమర్థవంతంగా గోడి మీడియా ప్రచారాన్ని భాజపా ఆర్ఎస్ఎస్ చే ఉపయోగించబడుతున్నది. భారతదేశంలో ఉత్పత్తి చేయబడిన అదనపు సంపదలో మూడొంతుల కంటే ఎక్కువ అదానీ-అంబానీ నేతృత్వంలోని అతి సంపన్నులు మరియు కార్పొరేట్ పెట్టుబడిదారులు ఒకవైపు బిలియనీర్ల దోచుకొంటుండగా, భారతదేశం "ప్రపంచ పేదరికపు కోట"గా మారింది. ప్రపంచంలోని "అత్యంత" లేదా "పూర్తి పేద"లో సగానికి పైగా (సుమారు 25 కోట్లు) భారత దేశంలోనే నివాసం ఉంటున్నారు. భారతదేశంలో కార్పొరేట్ పన్ను రేట్లు, అత్యధిక అసమానతలను కలిగి ఉన్న దేశాలలో ఒకటి. కార్పొరేట్ పన్ను రేట్లు ప్రపంచంలోనే అత్యల్పంగా ఉండగా, వస్తువుల సేవల పన్ను (జీఎస్టి) వంటి నయా ఉదారవాద, కార్పొరేట్ అనుకూల పన్నుల విధానం ద్వారా మొత్తం పన్నుల వ్యవస్థను కార్పొరేట్లకు అనుకూలంగా మార్చింది. ఆశ్రిత పక్షపాత పెట్టుబడిదారులను అంబానీ ఆదానీలకు అనేక పన్ను మినహాయింపులు ఇస్తూ, లక్షలాది కోట్ల రూపాయలు అప్పులు రద్దు చేస్తూ, వారిని ఉద్ధరిస్తూ పన్నుల భారం మొత్తం దేశం యొక్క నిజమైన వనరులయిన సామాన్య ప్రజలమీద రుద్ద బడింది. అదేవిధంగా అంతర్జాతీయ విధానంలో కూడా అమెరికా సామ్రాజ్యవాధానికి జూనియర్ భాగస్వామిగా భారత పాలకవర్గాలు వ్యవహరిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో భారత ప్రభుత్వం అమెరికాకు అనుకూలంగా, పాలస్తీ నాకు వ్యతిరేకంగా ఇజ్రాయిల్ అనుకూలంగా వ్యవహరించిన తీరు యిందుకు ఒక ఉదాహరణ మాత్రమే.

భూమి మరియు సహజ వనరులతో సహా, వ్యవసాయం, పరిశ్రమలు మరియు సేవా రంగాలు అత్యంత అవినీతి కార్పొరేట్ దిగ్గజాలకు అప్పగించబడ్డాయి. ఆర్థిక వ్యవస్థలోని ఉద్యోగ-ఆధారిత ఉత్పాదక రంగాలు కుప్పకూలుతున్నప్పటికీ, ఊహాజనిత మరియు డబ్బు-స్పిన్నింగ్ గోళాలు గొప్ప-ధనవంతుల ఖజానాకు జోడిస్తున్నాయి. నిరుద్యోగం, జీవనోపాధికి సంబంధించిన అత్యంత అవసరమైన వస్తువుల ధరల పెరుగుదల, ఆకలి, పేదరికం, శిశు మరణాలు, అనారోగ్యం, భూమిలేనితనం, గృహాల కొరత మరియు అన్నింటికంటే పర్యావరణ సమస్యలు విస్తృతంగా ఉన్నాయి. ప్రత్యక్షంగా దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నవారు కూడా 'బహుళ డైమెన్షనల్ పేదరిక సూచిక' ప్రకారం పేదలుగా రూపాంతరం చెందుతున్నారు.

.ఇప్పుడు, సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున, రాష్ట్రీయ స్వయం సేవక సంఘం-భారతీయ జనతా పార్టీ ఎల్లలు లేని ప్రచారం ద్వారా రామ మందిరాన్ని ప్రస్తుత భారత రాజకీయాల నేపథ్యంలో, ఈ దశకు తీసుకురావడం ద్వారా దేశంలోని ఈ కీలకమైన సమస్యలను ఒక్కసారిగా పక్కదారి పట్టి స్తున్నారు. రామ మందిరాన్ని ప్రధాన నినాదంగా మార్చి హిందూ రాజ్యాన్ని లేదా దేశాన్ని స్థాపించాలనే రాష్ట్రీయ స్వయంసేవక సంఘం యొక్క దీర్ఘకాలిక మరియు వ్యూహాత్మక కార్యక్రమం ఇందులో ముఖ్యమైనది. 1992లో బాబ్రీ మసీదు కూల్చివేత నాటి నుండి, "భారత మాతకు నివాళి"గా "అయోధ్యలోని రామజన్మభూమి లో అద్భుతమైన శ్రీరామ మందిర నిర్మాణం" అనేది ఆర్ఎస్ఎస్-బిజెపి ఎజెండాలో ఎల్లప్పుడూ ఉంది.అది వరుసగా ఎన్నికలలో ప్రచార ఆర్భాటాలలో ప్రధాన నినాదంగా పునరావృతమైంది. ఈ మొత్తం ప్రక్రియ లో ఇస్లామోఫోబిక్ మరియు ఇస్లాం వ్యతిరేక ధోరణిని మరింత పెంచడానికి ఉపయోగించుకున్నారు. అనేక నివేదికల ప్రకారం, పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఏఏ) అమలు చేయడానికి ఇప్పటికే చర్యలు ప్రారంభించబడ్డాయి.ఇది దేశంలోని ముస్లింల పట్ల పక్షపాతంతో కూడుకొని ఉన్నది . మూడు పొరుగు దేశాల నుండి ఆరు ముస్లిమేతర వర్గాలకు పౌరసత్వాన్ని సులభతరం చేస్తుంది. రాబోయే సాధారణ ఎన్నికలలో ప్రత్యేకంగా ముస్లింలను లక్ష్యంగా చేసుకునే యూనిఫాం సివిల్ కోడ్ వంటి ఇతర ఎత్తుగడలు కూడా ఆచరణలోకి రాబోతూ న్నాయి. ఇట్టి పరిస్థితుల్లో లౌకికవాదులైన భారత ప్రజానీకమంతా రాజ్యాంగ విలువల కొరకు పోరాడాల్సిన కర్తవ్యం ఉన్నది.



- మన్నవ హరి ప్రసాద్,
పోలిట్ బ్యూరో సభ్యుడు, సిపిఐ(ఎమ్ఎల్ )రెడ్ స్టార్,
9346508846
email
:mannavahariprasad@gmail.com

## ధిక్కార స్వరం అలిశెట్టి

'ఎర్ర పావురాలను" స్వేచ్ఛగా ఎగరేసి ..!
కవితా శరాలను ప్రజల పై ఎక్కుపెట్టి..
'మంటల జెండాలతో" మాట్లాడించి..!
పదునైన కవిత్వంతో పాలకులకు
"చురకలంటించి"..!
ఆవేదనతో, ఆక్రోషంతో "రక్తరేఖను "గీసి...!
విషాద సమయాలలో "సంక్షోభగీతం
"ఆలపించి..!
"సిటీ లైఫ్ "లోని చీకటి వెలుగుల్నిఆవిష్కరించి..!
"మరణం చివరి చరణం కాదని "నిరూపించి..!
దివి కెగసిన ధిక్కార స్వరం అలిశెట్టి..!
(జనవరి 12 అలిశెట్టి ప్రభాకర్ గారి జయంతి
మరియు వర్ధంతి సందర్భంగా)

డా॥ మహమ్మద్ హసన్
9908059234

## గోడ దూకే వాళ్ళు

రాళ్ళు మోయడమేనా
మోసి మోసి భుజాలు రాళ్లయ్యాయి
రాళ్ళు కొట్టడమేనా
కొట్టి కొట్టి చేతులు రాళ్లయ్యాయి
రాళ్ళు మోస్తేనే సరిపోదు
కొడ్తేనే సరిపోదు
నేడైన గోడకట్టడం నేర్చుకో
రేపైన అడ్డుగోడల్ని కూల్చడం నేర్చుకో
పుట్టిగోడైన మట్టిగోడైన గోడగోడే
మనగోడైన చైనగోడైన గోడగోడే
గోడలు గొడవలు వద్దు.. గోడ దూకేవాళ్ళు
గోడకు కన్నంవేసే వాళ్ళూ శత్రువులు

కోటం చంద్రశేఖర్
9492043348

## ఊరికే ఏదీరాదు

భూమిలేని వ్యవసాయం లేదు
శ్రమలేని పనిలేదు
పెట్టుబడిలేని వ్యాపారం లేదు
నిర్వహణలేని సంస్థ లేదు!!

ఉత్పత్తి కారకాలు లేకుండా ఉత్పత్తి లేదు
వాటి వాటి ఫలితాలే.....
భాటకం, వేతనం, వడ్డీ, లాభం
ఎదిగిన వాడినిచూసి
ఏడ్వడం కాదు
తలెత్తుకుని బ్రతకాలంటే
తలవంచి పనిచేయాలి
ఊరికే ఏదీరాదు
చేసింది ఏదీ వృదాపోదు!!

జగ్గయ్య.జి
9849525802




# విలువైన భవనం.. నిర్వహణ భారం!

## రూ.2.7 కోట్ల వ్యయంతో మార్కెట్ బిల్డింగ్ నిర్మాణం



- గతంలోనే ప్రారంభించిన అప్పటి మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే
- తాళం వేసి వదిలేసిన అధికారులు



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి 10 (జనంసాక్షి):**
'అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని ఉన్నట్టు' రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని చామకుంటలో వేములవాడ మున్సిపల్ నిధుల ద్వారా రూ.2.7 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ వెజిటేబుల్ మార్కెట్ నిర్మించి అందుబాటులోకి తేకుండా అధికారులు అలసత్వం వహిస్తున్నారు. గత ప్రభుత్వం వేములవాడ ట్రాఫిక్ దృష్ట్యా, ప్రజల సౌకర్యార్థం అధునిక హంగులతో, సూపర్ మార్కెట్‌ను తలదన్నే విధంగా ఈ వెజిటేబుల్ మార్కెట్ కనువిందు చేస్తూ..అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ మార్కెట్‌ను గతంలో అప్పటి మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే రమేష్ బాబులు ప్రారంభించినప్పటికీ ఇప్పటికి అందుబాటులోకి రాకపోవడం శోచనీయం. రానున్న శివరాత్రి జాతర, ఇక్కడికి నిత్యం వచ్చే భక్తుల తాకిడితో నిత్యం రద్దీగా ఉంటుంది. కాబట్టి దీన్ని త్వరగా వినియోగంలోకి తేవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇది ముమ్మటికి మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యమేనని ప్రజలు అంటున్నారు. గ్రౌండ్ ఫ్లోర్,పై ఫ్లోర్ లో కలిపి మొత్తం 100 వరకు స్టాల్స్‌తో ఇక్కడ కూరగాయలతో పాటు పండ్లు అమ్మేందుకు అనుమతులున్నాయి. ఈ మార్కెట్ అందుబాటులోకి రావడం ద్వారా రైతులకు,పట్టణ ప్రజలకు కూరగాయల వ్యాపారులకు ఈ సమీకృత వెజిటేబుల్ మార్కెట్ ద్వారా కష్టాలు తీరనున్నాయనే అనుకున్నారు కానీ... పట్టణంలోని రెండవ బైపాస్ ప్రాంతంలో మూల వాగుని అనుకొని రోడ్డుకు ఇరువైపులా కూరగాయల వ్యాపారులు, రైతులు, వినియోగదారులు క్రయవిక్రయాలు దుమ్ము ధూళికి ఇబ్బందులు పడుతూ అమ్మకాలు జరుపుతున్నారు. గతంలోను వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ సమీపంలో గల మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటుచేసిన స్టాల్స్ నిరుపయోగంగానే ఉన్నాయి.చామకుంట కూరగాయల మార్కెట్‌లో కూరగాయల క్రయవిక్రయాలు ఇక రోడ్లపై ఉండవని మున్సిపల్ అధికారుల మాటలు మాటలు నీటిమట్టలయ్యాయని పలువురు విమర్శిస్తున్నారు. కోట్ల రూపాయల ప్రజా ధనంతో నిర్మించిన ఆధునాతన వెజిటేబుల్ మార్కెట్‌ను వినియోగంలోకి తేకుండా..మున్సిపల్ అధికారులు తాళం వేసి ఉంచడం శోచనీయం. త్వరగా వినియోగంలోకి తేవాలని రైతులు,స్థానిక ప్రజలు కోరుతున్నారు.
గతంలో ఎమ్మెల్యే రమేష్ బాబు, మంత్రి కేటీఆర్‌లు ఇచ్చిన హామీ ప్రకారం చామకుంట కూరగాయల మార్కెట్ ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రారంభించారు. నియోజకవర్గం పరిధిలోని చందుర్తి,రుద్రంగి, కోనరావుపేట మండల కేంద్రాలతో పాటు వేములవాడ అర్బన్ మండల కేంద్రంలోని పలు గ్రామాల నుంచి తీసుకొచ్చే రైతులకు, కూరగాయల వ్యాపారులకు ఎంతగానో ఈ సమీకృత కూరగాయల మార్కెట్ ఉపయోగపడనుందని ఆశ పడ్డారు.కానీ ఇప్పటికీ కూడా వినియోగంలోకి రాకపోవడం శోచనీయం. రైతుల,కూరగాయల చిరు వ్యాపారులు కోసం నిర్మించిన వెజిటేబుల్ మార్కెట్ ప్రారంభమైన కూడా వినియోగంలోకి రాకపోవడానికి కారణాలు తెలియాల్సి ఉంది.



## పచ్చదనం పెంపు నిరంతర కార్యక్రమం
## 33 శాతం పచ్చదనం కోసం కృషి

### అటవీ అధికారులకు మంత్రి కొండా సురేఖ నిర్దేశం



**హైదరాబాద్, జనవరి 10 (జనంసాక్షి):**
రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంచే కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలని అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. హరితహారం పై ఇప్పటి దాకా జరిగిన పురోగతి, రానున్న సీజన్ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సచివాలయంలో మంత్రి సమక్షించారు. అటవీ, గ్రామీణ అభివృద్ధి, మునిసిపల్, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి, హార్టీ కల్చర్, ఉన్నతాధి కారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అటవీ రక్షణ, పచ్చదనం పెంపు నిరంతరాయ పక్రియ అని మంత్రి తెలిపారు. లక్షిత 33 శాతం పచ్చదనం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మొక్కలు నాటడం, నర్సరీలు, అటవీ సంబంధిత కార్యక్రమాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంతవరకు తగ్గించాలని మంత్రి సూచించారు. ప్రజలకు ఇంటి అవసరాలకు ఉపయోగపరమైన, అలాగే కనీస ఆదాయాన్నిచ్చే మొక్కలు పెంచేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తెలంగాణ ప్రాంతానికి చెందినటువంటి పూలు పండ్ల జాతుల మొక్కల పంపిణీ తో పాటు, స్వచ్ఛందంగా పెంచేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తమ ఆవరణలో చెట్లు నాటుకున్న వాళ్లకు కనీస ఆదాయం వచ్చేలా ప్రోత్సహించాలని తెలిపారు. అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. చింత, సీతాఫల్, ఉసిరి, జామ, నిమ్మ, సపోటా, మునగ, కరివేపాకు లాంటి మొక్కలను పంపిణీ చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి కోరారు. హరితహారం కార్యక్రమం పారదర్శకంగా పూర్తి జవాబుదారీతనంతో ఉండాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవన్నారు. గతంలో జరిగిన తప్పులను సవరించుకోవాలని తెలిపారు. ఎప్పటికప్పుడు నాటుతున్న మొక్కలు వాటి ఎదుగుదల, అలాగే చనిపోయిన మొక్కలను మార్చే విధానం అన్ని కూడా వీలైనంత త్వరగా ఆన్ లైన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మిక్షా సమావేశంలో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పిసిసిఎఫ్ ఆర్.ఎం. దొబ్రియాల్, సుభద్ర, కమిషనర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా చేరిన వారు వెళ్లిపోండి

- దొంగ ఉద్యోగులకు మంత్రి పొన్నం హెచ్చరిక
- కొత్త బస్సుల కొనుగోలుకు రంగం సిద్ధం



**కరీంనగర్,జనవరి10 (జనంసాక్షి):**
జెన్ కో తోపాటు ఇతర డిపార్ట్ మెంట్ లో అక్రమంగా ఉద్యోగాలు పొందిన వారు.. వెంటనే ఉద్యోగాలు వదిలిపెట్టి వెళ్ళాలని లేకపోతే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రవాణా, బీసీ అండ్ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చారించారు. బుధవారం జిల్లా పట్టణంలో మంత్రి మార్నింగ్ వాక్ చేస్తూ.. వాకర్స్ తో కలిసి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్ విచారణ జరిగితే బిఆర్ఎస్ నేతల్లో దడ పుడుతుందని.. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు 9 నెలలు కూడా పనిచేయలేదని విమర్శించారు. ప్రాజెక్టు అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని చెప్పారు. బిఆర్ఎస్ ను కాపాడేందుకు బిజెపి నేతలు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చి నెలరోజులు అవుతుందని.. గ్యారెంటీ స్కీంలపై ధరఖాస్తులు స్వీకరించామని.. చిత్తశుద్ధితో వందశాతం అమలు చేస్తామని తెలిపారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ అంత సచ్చీలుడైతే.. తనపై వచ్చిన ఆరోపణపై పోలీసులకు ఫిర్యాదు చేసి.. తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. భూ అక్రమాలపై చర్యలు చేపడుతామని మంత్రి అన్నారు. ఇదిలావుంటే బస్సుల్లో మహిళల ఫ్రీ జర్నీకి పెరుగుతున్న రద్దీ కారణంగా 275 బస్సులు కొనుగోలు చేస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. డిసెంబర్ లో 80 బస్సులు ప్రారంభించాం..ఇపుడు మరో 275 బస్సులు కొనుగోలు చేస్తున్నాం.. వీటికి అదనంగా జూలై చివరి నాటికి మరో 1000 కొత్త బస్సులు నడుపుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీని బలోపేతంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మహాలక్ష్మి పథకం అమలు చేశామని తెలిపారు. మహిళలకు ఫ్రీ జర్నీ పథకానికి మంచి రెస్పాన్స్ వస్తుందన్నారు. ఇప్పటి వరకు 9 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని తెలిపారు. బస్సులో ప్రయాణం చేసే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు.

## పెండింగ్ చలాన్ల గడువు 31 వరకు పొడిగింపు

**హైదరాబాద్,జనవరి10 (జనంసాక్షి):**
వాహనాల పెండింగ్ చలాన్ల గడువును ప్రభుత్వం పొడిగించింది. బుధవారంతో గడువు ముగుస్తుండటంతో జనవరి 31 వరకు గడువును పెంచుతున్నట్లు ప్రకటించింది. పెండింగ్ చలాన్లు చెల్లించనివారు గడువులోగా చెల్లించాలని సూచించింది. ద్విచక్ర వాహనాలు, ఆటోలకు 80 శాతం డిస్కౌంట్,ఆర్టీసీ బస్సులకు 90 శాతం ,ఇతర వాహనాలకు 60 శాతం డిస్కౌంట్ ను ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణలో పెండింగ్ చాలాన్లపై ప్రభుత్వం బంపర్ ఆఫర్ ప్రకటించినా.. వాహనాదారులు మాత్రం పేమెంట్స్ కు ఆసక్తి చూపలేదు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 26వ తేదీ నుంచి జనవరి 10వ తేదీ వరకు పెండింగ్ చలాన్లపై భారీ డిస్కౌంట్స్ ప్రకటించింది. అయితే, వాహనాదారులు ఈ ఆఫర్ ను వినియోగించుకునేందుకు పెద్దగా ముందుకు రాలేదు. 14 రోజుల్లో 32 శాతమే పేమెంట్ చాలాన్లు కట్టారు వాహనదారులు. 3 కోట్ల 59 లక్షల పెండింగ్ చాలాన్లు ఉంటే.. కోటీ 14 లక్షలు మాత్రమే క్లియర్ చేశారు . దీంతో రూ.100 కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది. గతంలో 45 రోజుల్లో 60 శాతం చాలాన్లు క్లియర్ చేయడంతో 200 కోట్లు వచ్చాయి. జిల్లా, గ్రామాల్లో పెండింగ్ చలాన్ పేమెంట్స్ తగ్గినట్లు అధికారులు చెబుతున్నారు.

### సూర్యాపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌లపై
## అవిశ్వాస తీర్మానం



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసానికి తిరుగుబాటు కౌన్సిలర్లు అంతా కలిసి అవిశ్వాస తీర్మానంను బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావుకు అందజేశారు. సూర్యాపేట మున్సిపాలిటీలో మొత్తం 48 మంది కౌన్సిలర్లు ఉన్నారు.ప్రస్తుతం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు – 30, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు – 9, బీజేపీ కౌన్సిలర్లు – 4, బీఎస్పీ కౌన్సిలర్లు – 4 ఉన్నారు. 47వ వార్డ్ కౌన్సిలర్ ఉపఎన్నిక జరగాల్సి ఉంది.గత ఎన్నికల్లో మున్సిపల్ చైర్ పర్సన్ రిజర్వేషన్ జనరల్ మహిళగా కేటాయించబడింది. నాటి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి , నేటి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జనరల్ మహిళా స్థానంలో ఎస్సీ మహిళకు అవకాశం కల్పించారు.9వ వార్డ్ నుండి గెలుపొందిన కౌన్సిలర్ పెరుమాళ్ల అన్నపూర్ణను చైర్ పర్సన్‌గా ఎంపిక చేశారు.అనూహ్య పరిణామాలతో పదవి ఆశించిన కౌన్సిలర్లు నాటి నుంచి అసంతృప్తితో ఉన్నారు.అవకాశం కోసం ఎదురుచూస్తున్న వారికి ఇటీవల రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు పూర్తవడం, బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి రంగం సిద్ధం చేసుకుంటూ వచ్చారు.అందులో భాగంగానే మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానం చేస్తూ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేశారు.మొత్తం 48 మంది కౌన్సిలర్లలో 32 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానంపై సంతకాలు చేశారు.ఒకవేళ అవిశ్వాసం పెట్టొద్దని ఒత్తిడి తెస్తే పార్టీ మారేందుకు సిద్ధమైనట్లు తెలుస్తుంది.అవిశ్వాస తీర్మానం అందించిన వారిలో కౌన్సిలర్లు ధరావత్ రవి కుమార్, కక్కిరేని శ్రీనివాస్ గుప్తా, మామిడి గురవయ్య ఉన్నారు.

## సంక్రాంతి కోసం ప్రత్యేక బస్సులు

### మహిళల ఉచిత ప్రయాణం కొనసాగింపు : సజ్జన్నార్



**హైదరాబాద్, జనవరి10 (జనంసాక్షి):**
సంక్రాంతి పండుగ కోసం 4484 బస్సులను ప్రయాణికులకు అందుబాటులో ఉంచామని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. బుధవారం ఆర్టీసీ ఎండీ మాట్లాడుతూ.. ప్రయాణికుల రద్దీని బట్టి మరిన్ని బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. స్పెషల్ బస్సుల్లో కూడా మహాలక్ష్మి పథకం కింద మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. అధిక చార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్‌పై ఆర్టీఏ అధికారులతో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఎంజీబీఎస్ నుంచి మాత్రమే కాకుండా ఉప్పల్, ఎల్బీనగర్, జేబీఎస్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్నారు. మహాలక్ష్మి స్కీం వల్ల ఈసారి ఏపీకి బస్సుల సంఖ్య తగ్గించామని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు.

## విద్యార్థులు లక్ష్యంగా మత్తు చాక్లెట్లు

### ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**హైదరాబాద్, జనవరి10 (జనంసాక్షి):**
రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలో మత్తు చాక్లెట్లు విక్రయిస్తున్న షాపు యజమానిని పోలీసులు అరెస్ట్ చేశారు. మత్తు చాక్లెట్ల విక్రయంపై పోలీసులు బుధవారం దర్యాప్తు చేశారు. వీటిని విక్రయిస్తున్న పాన్ షాప్ యజమానిని అదుపులోకి తీసుకున్నారు. కొత్తూరు ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి దర్యాప్తు చేపట్టారు. కొత్తూరు ప్రభుత్వ పాఠశాల వద్ద ఓ వ్యక్తి పాన్ షాప్ నడుపుతూ విద్యార్థులకు అమ్ముతున్నాడు. చాక్లెట్లు తిని పాఠశాల విద్యార్థులు మత్తులోకి జారుకుంటున్నారు. మత్తులో కొన్నాళ్లుగా విద్యార్థులు వింతగా ప్రవర్తిస్తున్నారు. అనుమానం వచ్చిన పాఠశాల ఉపాధ్యాయులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. రంగంలోకి దిగిన ఎస్వోటీ పోలీసులు పాన్ షాప్ పై దాడి చేసి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. చాక్లెట్లలో గంజాయి కలిపినట్లు పోలీసులు గుర్తించారు. పాన్ షాపులో 8 కిలోల చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రూ. 1.30 లక్షల విలువైన 42 ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామని పోలీసులు వెల్లడించారు.



## 13 నుంచి పరేడ్ గ్రౌండ్స్‌లో కైట్ ఫెస్టివల్

### సిఎం రేవంత్‌ను ఆహ్వానించిన మంత్రి జూపల్లి

**హైదరాబాద్,జనవరి10 (జనంసాక్షి):**
తెలంగాణ పర్యాటక శాఖ ఆద్వర్యంలో నిర్వహించే ఇంటర్నేషనల్ కైట్స్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్‌కు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆహ్వానించారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి కలిసి ఆహ్వానించారు. మంత్రితోపాటు యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ డైరెక్టర్ కె.నిఖిల, సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్. మామిడి హరికృష్ణ, తదితరులు కలిశారు. జనవరి 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ కైట్ ఫెస్టివల్ జరగనుంది.ఈ ఫెస్టివల్ కు మూడు రోజుల సమయమే ఉండటంతో అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. ఇప్పటికే వివిధ దేశాలు, రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రతినిధులతో ఈ ఫెస్టివల్ పై మంత్రి జూపల్లి చర్చించారు.

### డ్రగ్స్ అమ్ముతున్న బిటెక్ విద్యార్థి అరెస్ట్



**హైదరాబాద్, జనవరి10 (జనంసాక్షి):**
రాజస్థాన్ నుంచి డ్రగ్స్ హైదరాబాద్‌కు వస్తుందని రాచకొండ సిపి సుధీర్ బాబు తెలిపారు. బీఫార్మసీ విద్యార్థి అశోక్ కుమార్‌తో పాటు ఓ మైనర్‌ను అరెస్ట్ చేశామని, రూ.50 లక్షలు పెట్టుబడి పెట్టి హెరాయిన్‌ను తీసుకొచ్చారన్నారు. లారీ డ్రైవర్లు, విద్యార్థులకు హెరాయిన్ డ్రగ్ అమ్మారన్నారు. రూ.5 వేలకు కొనుగోలు చేసి హైదరాబాద్‌లో రూ.20 వేలకు అమ్మారని పేర్కొన్నారు. 50 గ్రాముల హెరాయిన్‌ను సీజ్ చేశామన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి, స్వయం సహాయక సంఘాల పని తీరు, లక్ష్యాలు సాధించాలి

### జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి..





**నల్గొండ బ్యూరో, జనవరి 10(జనంసాక్షి):**
జిల్లా గ్రామీణాభి వృద్ధి సంస్థ ద్వారా అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంక్ లింకేజి,స్త్రీ నిధి ఇతర కార్యక్రమాల ను క్షేత్రస్థాయిలో నిర్దిష్ట కార్యాచరణ తో పకడ్బందీ గా అమలు చేసి ఆయా కార్యక్రమాల లక్ష్యం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డి.అర్.డి. ఏ.ద్వారా అమలు చేస్తున్న ఆయా కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ , కొన్ని మండలాలలో అభివృద్ధి పనులు వెనుకబడి ఉన్నాయని, అందుకు గల కారణాలను ఆమె అధికారులను అడిగి తెలుసు కున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీల హాజరు శాతం పెరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.నాం పల్లి మండలం లో సరాసరి కూలీలకు అతి తక్కువ వేతనం కు గల కారణాలు తెలుసుకుని పనులు గుర్తించి కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించా లని ఏ.పి.డి.ని ఆదేశించారు.మిర్యాలగూడ మండలం లో సరాసరి లేబర్ టర్నౌట్ తక్కువగా ఉందని మెరుగు పరచాలని కోరారు. మొబైల్ ద్వారా హాజరు శాతం గురించి దాని ఫలితాల గురించి అడిగి తెలుసుకున్నారు.మండలం,గ్రామాల వారీగా చేయవలసిన పనులను గుర్తించి లేబర్ ట ర్నౌట్ పెంచాలని ఆదేశించారు.గ్రామాల వారీగా ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు, అవసరం అయితే మేట్స్ లలో చదువుకున్న మొబైల్ వాడకంలో పరిజ్ఞానం ఉన్న వారి చేత మొబైల్ యాప్ లో హాజరు వేసేలా అధికారులు చర్యలు తీసు కోవాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన నర్సరీలు వాటి వివరాలను అధికారులు ఆమెకు వివరించారు. అంతేగాక తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, సంపద వనాలు, సీఎం గిరి వికాసం, బడ్జెట్ తో పాటు బ్యాంకు లింకేజీ వివరా లు, శిక్షణ కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంత ప్రజలు బాగు పడేలా జీవనోపాదులు కల్పించాలని ఆమె తెలిపారు. గ్రామా ల వారిగా, మండలాల వారీగా ప్రజలకు ఎందులో ఉపాధి అవకాశాలు మెరుగుగా ఉన్నాయో క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆ విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. వ్యవసాయ ఇతర శాఖల భాగస్వామ్యం చేసుకొని ఆయా అధికారులతో సంప్రదింపులు చేయాలన్నారు.స్త్రీ నిధి ద్వారా రుణాల మం జూరు లో ఆశించిన ప్రగతి లేదని లక్ష్యం మేర రుణాలు మం జూరు చేసి ప్రగతి మెరుగు పరచాలని ఆమె ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల బ్యాంక్ లింకేజీ సమీక్షించి, ఎన్.పి. ఏ ఎక్కువగా వుందని,రెండు శాతం లోగా ఉండేం దుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో లబ్ధిదారు లకు 9 రకాల పెన్షన్లు అందిస్తున్నామని అందులో ఆసరా వృ ద్ధాప్య, వికలాంగ, వితంతు, మొదలగు పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపేరు. కొత్తగా ఆసరా పెన్షన్ ల కోసం వచ్చిన దరఖాస్తులు డేటా క్రోడీకరించి సిద్ధం చేయాలని సూచించారు.యువతకు ఇంగ్లీషు, కంప్యూటర్ ట్రైనింగ్ శిక్షణ ఏర్పాట్లను గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎక్కువగా సదరం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని తెలుపగా, కలెక్టర్ వెంటనే స్పందించి ఫిబ్రవరి మాసం మొదటి వారంలో ప్రత్యేక క్యాంపుల నిర్వహణ కోసం తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. జిల్లాలోని ఆర్థోపెడిక్ డాక్టర్లకు తగు ఆదేశాలు జారీ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డి.అర్.డి. ఓ కాళిందిని, ఏ.పి.డి.లు, ఏ.పి.ఎం.లు తదితరులు పాల్గొన్నారు.




## తల్లడిల్లిన తెలంగాణను 10ఏండ్ల పాటు చల్లగా కపాడుకున్నాం

- వరంగల్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో కెటిఆర్
- వరుస సమీక్షల్లో పాల్గొంటున్న కో.ఆర్డినేషన్ కమిటీ సభ్యులు నిరంజన్ రెడ్డి, రావుల చంద్రశేఖరరెడ్డి

**వనపర్తి బ్యూరో జనవరి 10 (జనం సాక్షి)**

తెలంగాణ భవన్ నందు నిర్వహించిన వరంగల్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు మాట్లాడాకోవడానికి అవకాశం రాలేదని కొన్ని తప్పిదాల వల్లే అధికారం కోల్పోవలసి వచ్చిందన్నారు. మన గళం, బలం పార్లమెంట్లో వినిపించే సమయం ఆసన్నమైందని అన్నారు. మన నిర్లక్ష్యం వల్ల అధికారం ఢిల్లీ చేతిలోకి వెళ్లిందని తిరిగి తెలంగాణ ప్రయోజనాలు ఢిల్లీకి తాకట్టు కాంగ్రెస్ పెట్టిందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మభ్యపెడుతుందని అన్నారు. పార్టీనీ క్షేత్ర స్థాయి నుండి బలోపేతం చేస్తామని అన్నారు.ఈ సమావేశములో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.



## పాలమూరు మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానంపై బిజెపి కౌన్సిలర్లతో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ చర్చ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పాలమూరు మున్సిపాలిటీలో ఈనెల 27న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లపై పెట్టిన అవిశ్వాస తీర్మానంలో భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లు కౌన్సిల్లో అనుసరించవలసిన విధివిధానాలకు సంబంధించి మాజీమంత్రి, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ బుధవారం ఆమె నివాసంలో పార్టీ కౌన్సిలర్లతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ అచ్చుగట్ల అంజయ్య, కౌన్సిలర్ రామాంజనేయులు, చిన్న వీరయ్య తోపాటు జిల్లా ఉపాధ్యక్షులు క్రిష్ణ నాయక్, కృష్ణవర్ధన్ రెడ్డి ,పి సత్యం పాల్గొన్నారు.



## విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఏ ఎస్సై శ్రీదేవీ

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

విద్యార్థులు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏ ఎస్సై శ్రీదేవి అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్, స్కూలు, కళాశాలలో షి టీమ్ పోలీసులు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్ ఈవ్ టీజింగ్, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, క్రమశిక్షణ, టైం మేనేజ్మెంట్,అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తదితర విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఏఎస్సై శ్రీ దేవీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించి బాగా చదువుకోవాలని, చిన్నప్పటినుండి ఒక గోల్ ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగానే కష్టపడి బాగా చదవాలని క్లాసులో విద్యార్థుల మధ్య చదువులో పోటీ తత్వం కలిగి ఉండాలని, మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని, కళాశాలలో ఎవరైనా ర్యాగింగ్ చేస్తే షి టీమ్ నెంబర్. 87126 70398 కాల్ చేసి ధైర్యంగా తెలపాలని చెప్పారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరి పైన అయినా అనుమానం ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు బాలరాజ్, సమీనా, లాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతు బీమాచెక్కు అందజేసిన ఎమ్మెల్యే

**మల్దకల్ జనవరి 10 (జనం సాక్షి)**

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మల్దకల్ మండలం పరిధిలోని చిప్పదొడ్డి గ్రామానికి చెందిన రైతు బోయ బజారి అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులకు కుమారుడు ఆంజనేయులు కీ ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా రైతు బీమా ద్వారా 5 లక్షలు రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పురుషోత్తం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శేషాద్రి నాయుడు, శివన్న ,తిమ్మప్ప, వెంకటేశు, జమ్మన్న డోల్ తిమ్మప్ప చిన్న ఆంజనేయులు, హనుమంతు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలు ముఖ్యం కాదు..

# ప్రజా సమస్యలే ప్రధానం

- అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలి
- ప్రతి సమావేశానికి హాజరవుతా
- పేట మండల సభలో ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

ప్రజల సమస్యల పరిష్కారమే తన ముందున్న లక్ష్యం అని ప్రజల సమస్యలు తీర్చేందుకు అందరూ పార్టీలకు అతీతంగా కలిసి రావాలని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు.బుధవారం నారాయణపేట మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపిపి అమ్మకోళ్ల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి పాల్గొని మాట్లాడుతు ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలను దూరం పెడదామని అందరం కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేసుకుందామని తెలిపారు.ప్రజల సమస్యలు వినేందుకు పరిష్కరించేందుకు ప్రతి మండల సమావేశానికి హాజరవుతానని తెలిపారు.ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే పూర్తి స్థాయి సిబ్బంది ఉండాలని అన్నారు.ఖాళీ పోస్టుల వివరాలు తనకు అందిస్తే పూర్తి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.అంతేకాకుండా మండల




సమావేశానికి ముఖ్యమైన అధికారులు హాజరయ్యేలా చూడాలని ఎంపీడీఓను ఆదేశించారు.కాగ పలువురు సభ్యులు మాట్లాడుతు కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందరికీ రాలేదని పాత పద్ధతిన లక్ష 116 మాత్రమే వస్తున్నాయని కొత్త ప్రభుత్వం ప్రకటించిన లక్ష 116తో బాటు తులం బంగారం ఇవ్వాలనీ కోరారు.అందుకు స్పందించిన ఎమ్మెల్యే అవి గతంలో చేసుకున్న దరకాస్తులని తెలిపారు.కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం హామీ మేరకు అందిస్తుందన్నారు.ఎమ్మెల్యే సమావేశానికి రాకముందు ఎంపిటిసిలు మాట్లాడుతు ఇప్పటికీ రైతులకు రైతు బంధు



అందడం లేదన్నారు.ఇచ్చిన హామీ మేరకు 7వేల 5వందల రైతు బంధు ఇవ్వాలనీ డిమాండ్ చేస్తూ తీర్మానం చేయాలన్నారు.

### ఎమ్మెల్యే పర్ణికకు ఘన సన్మానం

నారాయణపేట మండల సర్వ సభ్య సమావేదానికి తొలిసారి పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం పర్ణి క రెడ్డిని మండల ఎంపిపి అమ్మకొల్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో పుష్ప గుచ్చాలతో ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానంచారు.అలాగే వివిధ శాఖల అధికారులు ఎంపీడీఓ వెంకటయ్య ఆధ్వర్యంలో సన్మానించారు.

# నిందితులకు శిక్ష పడేలా చూడాలి

### జిల్లా ఎస్పీ హర్షవర్ధన్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ప్రతి కేసులలో పారదర్శకంగా పకడ్బందీగా విచారణ చేపట్టి, కేసులలో నిందితులకు పడే శిక్షల శాతాన్ని పెంచాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ హాల్లో సర్కిల్ వారిగా పోలీసు అధికారులతో ఆయన నేర సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ హర్షవర్ధన్ మాట్లాడుతూ వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు పారదర్శకంగా విచారణ చేపట్టి ఆయా కేసులలో నిందితులకు పడే శిక్షల శాతాన్ని పెంచాలని అధికారులకు సూచించారు. శాసన సభ ఎన్నికల పూర్తి అయినందున పోలీస్ అధికారులు వ్యవస్థీకృత నేరాల పై దృష్టి పెట్టాలని , నమోదు అయిన ప్రతి




కేసులో పారదర్శకమైన, లోతైన విచారణ చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్‌ల వారిగా గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలను, యుఐ కేసుల వివరాలను పరిశీలించారు. గ్రేవ్ కేసులలో యుఐలో ఉండడానికి గల కారణాలను పరిశీలించి కేసులను చేదించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఎస్సీ, ఎస్టీ కేసుల వివరాలను, నమోదు అయిన పోక్సో కేసు వివరాలను పరిశీలించి ఆయా కేసులలో శిక్షల శాతాన్ని పెంచేందుకు పోలీస్ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు. కాంటెస్టేడ్ కేసులు కోర్టు ట్రయల్స్ నడిచే సమయంలో సాక్షులను పకడ్బందీ గా బ్రీఫ్ చేస్తు ఎప్పటికప్పుడు కేసులకు సంభందించిన విషయాలను బాధితులకు అప్డేట్ చేస్తూ కేసుల లో నిందితులకు పడే శిక్షల శాతాన్ని మరింత పెంచాలని ఆయన సూచించారు. పోక్సో కేసులలో కుడా నిందితులకు పడే శిక్షల శాతాన్ని పెంచేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డి.ఎస్పీల మహేష్, డిసిఆర్‌బి డిఎస్పి జీవి రమణ రెడ్డి, ఎస్‌బి డిఎస్పి కిరణ్, సైబర్ క్రైమ్ డిఎస్పి సుదర్శన్ రెడ్డి, ఏవో రుక్మిణి, ఎస్‌పి సిసి రామ్ రెడ్డి, సిఐ , ఎస్‌ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**మెదక్ బ్యూరో జనవరి 10 జనం సాక్షి:**

ఇంటర్‌లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనీ మెదక్ జిల్లా ను ఇంటర్ ఫలితాలలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచాలని ,జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఇంటర్ కాలేజ్ అధికారులను అదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుదవారం ఇంటర్ కళాశాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, సబ్జెక్ట్ కౌన్సిలర్స్ తయారు చేసిన ప్రత్యేక బేసిక్ లేర్నింగ్ మెటీరియల్ ను ఆవిష్కరించి ప్రభుత్వ జూనియర్ కళాశాలల ,ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్‌కి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు దగ్గర గా ఉన్నాయని ,మెదక్ జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరంలో పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు 6,506 మంది ,రెండవ సంలో పరీక్షలు రాసే విద్యార్థులు 6,653 మంది మొత్తం 13,159 మంది పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. విద్యార్థులు, తల్లితండ్రులు, అధ్యాపకులు సమిష్టిగా ఇంటర్‌లో మంచి ఫలితల కోసం ప్రయత్నం చేయాలన్నారు. విద్యార్థులు , ఫోన్ ఇతర సోషల్ మీడియాలకు దూరంగా ఉండి తల్లితండ్రుల కష్టానికి ఫలితం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ, ఎస్సీ అభివృద్ధి అధికారి విజయ లక్ష్మి, ప్రిన్సిపల్ కౌన్సిలర్స్ అవనిశ్ రెడ్డి, శశిధర్, శ్రీనివాస్ గౌడ్ ,శ్రీదేవి,కళాశాలల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధికకి కృషి చేస్తా

### ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి

**అలంపూర్ జనవరి 10(జనం సాక్షి)**

అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని అలంపూర్ మండలంలో సింగవరం, గ్రామం లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనం, బుక్కపురం గ్రామం లో నిర్మించిన రైతు వేదిక భావనలు స్థానిక ఎమ్మెల్యే విజేయుడుతో కలసి ప్రారంభించారు. ఈసందర్బంగా బుక్కపురం గ్రామం బి ఆర్ ఎస్ నాయకులు ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి ఎమ్మెల్యే విజేయుడు కు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామం ఉన్న అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలవేశారు. అనంతరం అదే గ్రామంలో దర్గ ను దర్శించు కొని ప్రత్యేక పార్థన చేసి,వాల్మీకి దేవాలయాన్ని దర్శించు కున్నారు. అనంతరం రైతువేదిక దగ్గర ఏర్పాటు చేసిన సమావేశం ఎమ్మెల్సీ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ నియోజవర్గంలో ఉన్న పెండింగ్ పట్టణం పూర్తి చేయించే విధంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బుక్కాపురం గ్రామ



సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఎంపిటిసి రూపదేవి, ఊట్కూరు సర్పంచ్ అయ్య స్వామి, పైనంపల్లి సర్పంచ్ అయ్యన్న, సింగవరం సర్పంచ్ అనిత,గుంది మల్ల సర్పంచ్ వసంత, జోగులాంబ ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణయ్య, టిఆర్ఎస్ నాయకులు లక్ష్మన్న, పెద్దిరెడ్డి,, గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## సృజనాత్మకత, నైపుణ్యత వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు

- జిల్లాఎస్పీ రూపేష్
- సైన్స్ వేర్ ప్రదర్శన ముగింపు
- విద్యార్థులకు సర్టిఫికెట్ మెమొంటోస్ అందజేత

**సంగారెడ్డి టౌన్ జనవరి 10 జనం సాక్షి:**

విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహద పడతా యని ఎస్పీ రూపేష్ జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని శాంతినగర్ లో గల సెయింట్ ఆంథోనీ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి సైన్స్ వేర్ ప్రదర్శన కార్యక్రమం కొనసాగింది గురువారం ముగింపు, నైపుణ్యత సాధించిన విద్యార్థులకు మెమొంటోస్




సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయుక్తమ వుతాయన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలనే ఉద్దేశంతో జిల్లాస్థాయిలో వైజ్ఞా నిక ప్రదర్శనలు, రోజు పుస్తకాలు చదవడమే కాకుండా, సబ్జెక్టుపై గ్రిప్ ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఆసక్తితో ఆలోచిస్తే సబ్జెక్ట్ నాలెడ్జ్ పెరుగుతుందని, రాబోయే రోజుల్లో కొత్త కొత్త ఇన్నోవేషన్ రూపకల్పన జరగాలని ఆశించారు. సమస్యను విశ్లేషించే విధంగా చదివి ఆలోచించి కొత్త ఆవిష్కరణలకు రూపకల్పన చేయాలని హితువు పలికారు. ఈ సందర్భంగా ఆమె తన చిన్ననాటి రోజులలో సైన్స్ ఫెయిర్ లో చేసిన ఎగ్జిబిట్స్ గురించి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ,జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు,, స్కూల్ కరస్పాండెంట్ విజయ్ కుమార్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి విజయకుమార్, డిఇసిబి సెక్రెటరీ లింబాద్రి, ఎంఈఓలు, నిర్వాహక కమిటీలు, జాకీర్ హుస్సేన్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు రుణాలు అందించడంలో జిల్లా ప్రజలకు, రైతులకు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్

**గద్వాల నడిగడ్డ జనవరి 10 జనం సాక్షి.**

బ్యాంకర్లు రుణాలు అందజేయడంలో జిల్లా ప్రజలకు, రైతులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఐడిఓసి సమావేశ మందిరంలో బ్యాంకర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్యాంకర్లతో జిల్లా శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రప్రతి నెల బ్యాంకు వారిగా గ్రామ పంచాయతి, రైతు వేదికలలో ఎవరు ఎంత టార్గెట్ రీచ్ అయ్యారన్నది మీ స్తాయి లో సమావేశం ఏర్పాటు చేసుకొని ఉన్న సమస్యలను మా దృష్టికి తీసుకురావాలని అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులకు అవసరమయ్యే రుణాలు ,విద్యా కు సంబంధించిన రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ సందర్బంగా బ్యాంకర్ల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ ఏ సమస్య ఉందొ వివరాలు ఇవ్వాలని, అధికారులు, బ్యాంకర్లు సమన్వయముతో పని చేయాలన్నారు. బ్యాంకర్ల వారిగా ఇచ్చే డేటా కరెక్ట్‌గా ఉండాలని, సంబంధించిన అధికారులు ఉండాలని ఎల్‌డిఎంకు ఆదేశించారు. గద్వాల నియోజకవర్గ శాసనసభ్యులు కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో గొర్రెలకు, పశువులకు స్వయం ఉపాది కోసం అందరి సహకారంతో కొన్ని పథకాలు తీసుకొస్తే బాగుంటుందని అన్నారు. నాబార్డు ద్వారా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకుల వారీగా ప్రణాళికలు రూపొందించుకొని ఈ ఆర్థిక సంవత్సరం మెరుగు పరచాలని అన్నారు.పి ఎంఇ బివై, పిఎంజెబివై ఇన్సూరెన్స్ పథకాలు అర్హులైన అందరికి అందేలా బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. ప్రణాళిక బద్ధంగా రుణాలు చెల్లించేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ దిభో జిత్ బౌర ,ఎల్‌డిఎం అయ్యప్ప రెడ్డి, జెడ్పి సి.ఈ.ఓ కాంతమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, జిల్లా పశుసంవర్ధక అధికారి వెంకటేశ్వర్లు, జిల్లాఎస్బిఐ, యూనియన్ బ్యాంక్, ఏపీజీవీబీ, తదితర బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.



## 300 పడకల ఆస్పత్రి పనులను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్

**గద్వాల నడిగడ్డ జనవరి 10 జనం సాక్షి:**

ప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న గద్వాల 300 పడకల ఆసుపత్రి పనులను పూర్తి చేసి అన్ని సౌకర్యాలు వెంటనే కల్పించాలని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐ.డి.ఓ.సి కలెక్టర్ ఛాంబర్ నందు టిఎస్ఎంఐడిసి, డిఎంహెచ్ఓ, ఇంజనీరింగ్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 300 పడకల జిల్లా ఆసుపత్రి అవసరమైన అన్ని వసతులతో భవన నిర్మాణాన్ని పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. వైద్య కళాశాల, 300 పడకల జిల్లా ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల సంబందించి ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ వివరాలు, మార్పులు, పనుల పురోగతి గురించి పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి సంబందించిన పూర్తి ప్లాన్‌ను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రిసిటీ కలెక్షన్, తాగునీటి వసతి ,ఇతర పనులు ఫిబ్రవరి లోపు పూర్తి చేయాలనీ టిఎస్ఎంఐడిసి ఇంజనిర్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంఎచ్ఓ శశికళ, సూపరిండెంట్ డాక్టర్ కిశోర్, టిఎస్ఎంఐడిసి జయపాల్ రెడ్డి, ఎ.ఈ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి సీట్ల కోసం బిజెపి పక్కా వ్యూహం

## అయోధ్యను బాగా హైలెట్ చేసేలా ప్రచారం..



**హైదరాబాద్, జనవరి 10 జనంసాక్షి:** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీజేపీ అగ్రనేతలు మెజార్టీ సీట్లు సాధించడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అంతుచిక్కని వ్యూహంతో ముందుకు వెళ్లనున్నట్లు స్పష్టమవుతోంది. తెలంగాణలో మెజారిటీ ఎంపీ సీట్లు గెలుచుకునే దిశగా బీజేపీ అడుగులు వేస్తోంది. పదిహేడు స్థానాలకు ఇంచార్జిలను ప్రకటించి ఎన్నికల శంఖారావం మోగించిన కమల సేన వ్యూహం పై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. పార్లమెంట్‌లో పది స్థానాలు పక్కాగా గెలవాలి అని టార్గెట్ పెట్టుకున్న బీజేపీ దానికి అనుగుణంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే ఇంచార్జిల అంశాన్ని బీజేపీ పెద్దలు చాల కీలకంగా తీసుకున్నారు. కాంగ్రెస అధికారంలో ఉండండతో పాటు, విపక్ష బిఆర్ఎస్ కూడా పోటీని తట్టుకుని ఎంపి సీట్లను గెల్చుకునే వ్యూహాలను అమలు చేయాలని చూస్తోంది. ప్రధానంగా అయోధ్యతో పాటు పలు జాతీయ అంశాలపై ఫోకస్ పెడుతోంది. అలాగే కాంగ్రెస్‌పైనా అప్పుడే విమర్శలను ఎక్కుపెడుతోంది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని ముఖ్య నాయకులకు బాధ్యతలు అప్పగించింది. అయితే 17 ఎంపీలకు ఇంచార్జిలను నియమించిన విధానం చూస్తే ఇంచార్జీలే అభ్యర్థులు అవ్వనున్నారా అనే అనుమనాం కూడా వస్తోంది. అన్ని సీట్లలో కాకపోయినా కొన్ని స్థానాల్లోనైనా ఇంచార్జిలకు సీట్లు ఇస్తారా అనే చర్చ పార్టీలో జోరందుకుంది. ఇక ఎంపీ స్థానానికి కూడా పార్టీలో డిమాండ్ నెలకొంది. ఒక్కో సీట్ కోసం ఏకంగా ముగ్గురు నుంచి నలుగురు ఆశావాహులు ఢిల్లీ స్థాయి నుంచి పైరవీలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సిట్టింగ్ ఎంపీలతో పాటు సీనియర్ నాయకులు కూడా సీట్ల కోసం పోటీ పడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 8 మంది ఎమ్మెల్యేలతో పాటు మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు ఎంపీ లక్ష్మణ్ కూడా ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన వారికి బాధ్యతలు ఇవ్వడం వల్ల ఉపయోగం ఉంటుందని భావిస్తున్నారు. ఎమ్మెల్యేలుగా తాము అవలంబించిన గెలుపు వ్యూహాన్ని ఎంపీ ఎన్నికల్లో ఉపయోగిస్తారన్న ఆలోచలో అధిష్టానం ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా ఎక్కడ ఇబ్బందులు రాకుండా ప్రచారంతో పాటు పోల్ మేనేజ్ మెంట్ పక్కాగా ఉంటుందని బీజేపీ ముఖ్య నాయకులు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే వారికి ఇంచార్జి బాధ్యతతలు ఇచ్చినట్లు తెలుస్తోంది. గెలిచిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలతో పాటు మాజీలు అందరికీ తమ సొంత పార్లమెంట్ నియోజవర్గ బాధ్యతలు అప్పటించారు. దీనివల్ల అసెంబ్లీ నియోజక వర్గాలను ప్రభావితం చెయ్యడంతో పాటు పక్క నియోజవర్గాలను కూడా కోఆర్డినేట్ చేసుకోవచ్చనేది పార్టీ అగ్ర నేతల వ్యూహంగా తెలుస్తోంది. నాలుగు సీట్లను గతంలో గెల్చుకోగా మోడీ ఛరిష్మాతో మరో 8 సీట్లను ఖాతాలో వేసుకోవాలని చూస్తోంది. అయోధ్య అంశాన్ని బాగా ప్రచారం చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఇదే తమను గట్టెక్కించగలదని నేతలు భావిస్తున్నారు.

# భారత్ ఇంగ్లాండ్ టెస్ట్ క్రికెట్ మ్యాచ్‌కు పటిష్ట భద్రత : సిపి

## ప్రేక్షకుల సహకారం ఎంతో అవసరం



**మల్కాజిగిరి,జనవరి10 (జనంసాక్షి) :** ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈనెల 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జరగనున్న టెస్ట్ క్రికెట్ మ్యాచ్ నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు బుధవారం నేరెడ్ మెట్ లోని సిపి కార్యాలయంలో డీసీపీలు,అదనపు డీసీపీలు మరియు ఏసిపిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న టెస్ట్ క్రికెట్ మ్యాచ్ నిర్వహణకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశమని,ఎన్ని సవాళ్ళు ఎదురైనా తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.టికెట్ల పంపిణీలో ఎటువంటి గందరగోళం లేకుండా చూడాలని,హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో సమన్వయంతో మీడియా ప్రతినిధులకు,ఇతరులకు ఇచ్చే పాసుల జారీలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని,స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు.టికెట్ల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందన్నారు.ఈసమావేశంలో మల్కాజిగిరి డిసిపి పద్మజ,యస్ బి డీసీపీ కరుణాకర్, ట్రాఫిక్ డీసీపీ మనోహర్,అడ్మిన్ డీసీపీ ఇందిర,అదనపు డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నియోజకవర్గానికి రూ.10 కోట్ల నిధులు

## ఇంఛార్జీల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి



**రాజేంద్రనగర్ జనవరి 10(జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగిన రంగారెడ్డి జిల్లా నియోజకవర్గ ఇన్చార్జిల సమావేశం.బుధవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలోని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జీలతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి రూ.10 కోట్ల నిధులను కేటాయించ నున్నట్టుగా సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గాలలో ప్రజా సమస్యల పరిష్కారానికి అభివృద్ధి పనులకు ఈ నిధు లను సద్వినియోగం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాల ఇంఛార్జీలు సమస్యలను గుర్తించే పనుల్లో నిమగ్నం కావాలని సూచించారు.ఈ సమావేశం లో రాజేంద్రనగర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**నిర్మల్ బ్యూరో, జనవరి10,జనంసాక్షి:** జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక దివ్యాగార్డెన్ లో బుదవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా విద్యా, వైద్యం, తాగునీటి సరఫరా, వ్యవసాయం, ఉపాధిహామీ పనులు, దళిత బందు పథకం, గుడుంబా,గ్రామీణాభివృద్ధి, తదితర శాఖల వారి పలు అభివృద్ధి కార్యక్రమాల పై చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల సమస్యల పై కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కొరకు పకడ్బందీ చర్యలు చేపడతామని తెలిపారు.జడ్పీ ఛైర్పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్ని రంగాలలో ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పథంలో జిల్లాను ముందు వరుసలో ఉండేలా సమిష్టిగా కృషి చేయాలని కోరారు.అనంతరం ఛైర్పర్సన్ జిల్లా పాలనాధికారి ని సన్మానిచారు.ఈ కార్యక్రమంలో లోకల్ బాడీ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జడ్పీ సీఈవో సుదీర్, జిల్లా అధికారులు, ఎంపీపీ, జట్పిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి ఎమ్మెల్యే రామచంద్రనాయక్



**దంతాలపల్లి జనవరి 10 (జనంసాక్షి) :** అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఉమా మల్లారెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు శాఖలపై చర్చ నిర్వహించారు గ్రామాల వారిగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 6 గ్యారంటీలను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రజలకు అందేలా కృషి చేయాలన్నారు. అరాచక పాలనకు విముక్తి పొందేందుకు ప్రజలు, ప్రజా ప్రభుత్వం ఎంచుకున్నారని. అందుకు అధికారులు కృత నిశ్చయంతో పనిచేసి ప్రజా ప్రభుత్వానికి తమ వంతు కృషి చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో చిన్న చిన్న సమస్యల పై ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన విసుక్కోకుండా అట్టి సమస్యలపై సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. లేనియెడల అట్టి సమస్యలను నా దృష్టికి తేవాలని ఆయన అధికారులకు తెలిపారు. ఏది ఏమైనా నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం శాఖల వారీగా అధికారులు ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్, ఎంపీపీ ఉమా మల్లారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచులు ఎంపీటీసీలు వివిధ అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజా నరసింహను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ స్వామి

**చెన్నూరు జనవరి 10 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహ ను ఎమ్మెల్యే డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి కలిసి తల సేమియా వ్యాధిగ్రస్తులను ఆరోగ్యశ్రీలో కలపాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన చెన్నూర్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులను వైద్య సిబ్బందిని పెంచాలని కోరారు.

# కోరిన కోరికలు తీర్చే కొత్తకొండ వీరన్న..

# వీరన్న కోర మీసాలు విస్తాం..




- కోరిన వరాలు ఇవ్వు స్వామి..
- భక్తుల కోసం ప్రత్యేక ఆర్టిసి బస్సులు..
- వేలాదిగా తరలి రానున్న భక్త జనం..

**భీమదేవరపల్లి జనవరి 10 (జనంసాక్షి) :**

**క్షేత్ర స్థల పురాణం...**

తెలంగాణ లోనే ప్రసిద్ధి గాంచిది భీమదేవరపల్లి మండల పరిధిలోని కొత్తకొండ గ్రామంలో గల వీరభద్ర స్వామి దేవాలయం ఉత్తర తెలంగాణలో నే ప్రసిద్ధిగాంచిన కోరిన కోరికలు తీర్చే కోర మీసాల స్వామిగా వీరభద్రుడిని దర్శంచుకునేందుకు హనుమకొండ జిల్లా నుంచే కాక చుట్టుపక్కల జిల్లాల నుంచి భక్తులు నిత్యం వస్తుంటారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగకు వారం రోజుల ముందు నుంచి స్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. స్వామి వారి కళ్యాణం తో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు, నెలరోజులపాటు జరిగే జాతర ఉత్సాహాల లో లక్షలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు.

**దేవాలయ చరిత్ర..**

క్రీశ. 1600 ప్రాంతంలో కొంతమంది శాలివాహనలు కొత్తకొండ గ్రామ శివారులోని కొండపైకి వంట చెరుకు కోసం వెళ్లారు వారు కర్ర కొట్టుకొని తాము తెచ్చిన ఎడ్ల.బండ్లు. కనిపించ కూండా పోయాయి. అంతటా తిరిగి అలసిపోయి ఆ రాత్రి కొండపైనే నిద్రించారట. స్వామి వారు వారికి స్వప్నంలో కనిపించి కొండలోని గుహలో విగ్రహ రూపం లో ఉన్న నన్ను కొండపై నుంచి దించి క్రింద ఆలయంలో ప్రతిష్టింపమని ఆజ్ఞాపించారు. దీంతో స్వామి ఆజ్ఞ ప్రకారం స్వామివారిని దూది మెత్తాలలో విగ్రహాన్ని ఉంచి ఆలయంలో శ్రీ మల్లికార్జున పండుతిని మనవడు కేదారి పండితునిచే ప్రతిష్టించారనే ప్రతీతీ ఉంది ఆనాటి నుంచి నేటి వరకు దేవాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. స్వామిని దర్శిస్తే సంతాన యోగం.. కొత్తకొండలోని వీరభద్ర స్వామికి ప్రత్యేక మహిమలు ఉన్నట్లు భక్తుల అపార నమ్మకం. సంతానం లేని వారు స్వామివారికి కోరమీసాలు సమర్పించు కుంటే పుత్ర సంతానం కలుగుతుందని, కూడెను కట్టి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తే చేసిన పాపాలు తొలగిపోయి అష్ట ఐశ్వర్యాలు లభిస్తాయని భక్తుల నమ్మకం.భక్తుల ద్వారా జరిగే ముఖ్య పూజల్లో కోడెలు కట్టటం. అభిషేకాలు. అర్చనాలు. అష్టోత్తరములు, అమ్మ వారికి ఒడిబియ్యం, కుంకుమార్చనలు. నవగ్రహ పూజలు. ఆంజనేయునికి ఆకు పూజ లు చందనోత్సవాలు నిర్వహిస్తారు.

**వైభవంగా బ్రహ్మోత్సవాలు..**



కొత్తకొండ వీరభద్రుని బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు హాజరై స్వామివారికి పూజలు చేస్తారు. జనవరి మాసంలో సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి మారే ఈ సమయంలో స్వామివారికి జరుగు బ్రహ్మోత్సవాల్లో మకర సంక్రాంతి రోజున స్వామివారి సర్వలంకార నిజ దర్శనం చేసుకున్న భక్తులకు సర్వ పీడల నుంచి విముక్తి కలుగు తుందనేది శాస్త్రోక్తి. బ్రహ్మోత్సవాలలో భద్ర కళ్యాణం,భోగి పండుగ రోజున మొక్కల సమర్పణ,మకర సంక్రాంతి తెల్లవారు జామున అనగా ఉత్తరాయణ పుణ్య కాలంలో స్వామి వారిని దర్శించు కుంటారు. మకర సంక్రాంతి రోజున వందలాది ఎడ్లబండ్లు దేవాలయం చుట్టూ తిరుగుతాయి. జాతర ముగింపు రోజున అగ్నిగుండాలు జరుగుతాయి.అగ్ని గుండాలలో వందలాది మంది భక్తులు నడిచి పాపాలను పోగొట్టుకుంటారు. ప్రతి శ్రావణ మాసంలో వందలాది మంది భక్తులు స్వామివారి మాలను ధరించి 27. రోజులు దీక్షలు చేపడతారు.

**ఆలయానికి ఎలా వెళ్లాలి...**

వీరభద్ర స్వామి దేవాలయానికి వెళ్లాలంటే వరంగల్ నుంచి వరంగల్ నుంచి 30 కిలోమీటర్లు, కరీంనగర్ నుంచి 70 కిలోమీటర్లు, సిద్దిపేట నుంచి 63 కిలోమీటర్ల, దూరం ఉంటుంది. సిద్దిపేట నుంచి హనుమకొండకు నిత్యం ప్రతి అరగంటకు ఒక ఆర్టీసీ బస్సు ఉంటుంది. ఈ రూటు మధ్యలో ఉండే ముల్కనూరు నుంచి కొత్తకొండ వరకు 8 కిలోమీటర్ల ప్రయాణానికి పలు వాహనాలు నిత్యం అందుబాటులో ఉంటాయి. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రతి జిల్లా కేంద్రం నుంచి ప్రత్యేక బస్సులు ను ఆర్టీసి నడుపుతుంది.

**బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు..**

వారం రోజుల పాటు కన్నుల పండువగా జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమాన్ని అలయ పూజారులు వేద మంత్రాలు మధ్య నిర్వహిస్తారు.జనవరి నెల 10న స్వామివారి కళ్యాణంతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి.ఈ రోజు ప్రత్యక పూజా కార్యక్రమాలు జరుగుతాయి.కళ్యాణానికి సైతం పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తారు. 11వ తేదీన త్రిశూల పూజా,12 న వాస్తు పూజా, 13 న లక్ష బిల్వార్చన,14 న భోగి పండుగ,15 న సంక్రాంతి బండ్లు తిరుగుట,16 స్వామివారి నాగవెల్లి. పుష్పయాగం, మహోత్సవం, 17న గణపతి పూజ స్వామివారి త్రిశూల స్నానం,18 న అగ్ని గుండాలు,స్వామివారి గ్రామ పర్యటన తో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి..

**జాతరకు భారీ ఏర్పాట్లు..**

లక్షలాది మంది భక్తులు హాజరయ్యే కొత్త కొండ జాతరకు కార్య నిర్వహణ అధికారుల భారీ ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాగునీరు, విద్యుత్, సత్రాలు, వైద్య. సౌకర్యాలను ఇ.ఓ కిషన్ రావు ఏర్పాటు చేశారు సెంట్రల్ జోన్ డిసిపి ఎంఎ.భారీ, కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజు, సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై నద్రు సాయిబాబు, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముగ్గురు ఏసీపీలు,14 మంది సీఐలు, 50 మంది ఎస్సై లు,74 మంది ఏ ఎస్ఐ లు, హెచ్ ఎస్ 152, మంది 44 మంది పీసీ లు, జిహెచ్ఎస్106,మంది, 405 మంది, పోలీసులు జాతరకు బందోబస్తు ఏర్పట్లు చేశారు.

**భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసాం..**
**కొత్తకొండ ఆలయ ఈవో పీ కిషన్ రావు. ..**



దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామని అన్నారు ప్రధాన ద్వారాలు నుండి దర్శించుకోవచ్చు కోనేరు వద్ద స్థానపు గదులు ఏర్పాట్లు చేశాం బందోబస్తు మంచినీటి వసంతులు సానిటైజేషన్ తదితర ఏర్పాట్లపై అన్ని శాఖల సమస్యలతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ఏర్పాటు చేశాం తప్పకుండా దర్శనానికి వచ్చే భక్తులు మాస్క్ ధరించాలని సూచించారు.



# సమక్క - సారలమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి..



**ములుగు ప్రతినిధి,జనవరి10 (జనంసాక్షి):** మేడారం శ్రీ సమక్క-సారలమ్మల జాతరకు పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ తో కలసిమేడారంలోని జంపన్న వాగు వాచ్ టవర్స్, హరిత హోటల్,పగిడిద్దరాజు,గోవిందరాజు భవనాలు, మీడియా పాయింట్ వాచ్ టవర్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హరిత హోటల్ పునరుద్ధ పనులు వెంటనే చేపట్టాలని ఈ నెల చివరి వరకు అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతర జిల్లాలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టంగా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. పగిడిద్దరాజు, గోవిందరాజు భవనాలలో పారిశుధ్య నిర్వహణ ఎప్పటి కప్పుడు నిర్వహించి, జాతరకు విచ్చేసే భక్తులకు ఇబ్బందులు కలగకుండా శుభ్రం వుంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ రాజ్ ఈఈ అజయ్ కుమార్, డిపిఓ వెంకయ్య,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం 11 జనవరి 2024

# రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుంది

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం జిల్లా బ్యూరో, జనవరి10(జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం మల్లెమడుగు, ఏదులాపురం, కొండాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల భవనాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద ప్రజలకు చేరువలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి గ్రామాల్లో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజాపాలన కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు ఇచ్చామని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీ లు అమలుచేసామని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అధికారులు ప్రజల దగ్గరకు వచ్చి వారి కష్టాలు తెలుసుకున్నారన్నారు. హామీల అమలుకు కార్యాచరణకు అధికార యంత్రాంగం ప్రజల గుమ్మం వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరించారన్నారు. దరఖాస్తుల్లో ఇచ్చిన ప్రజల కోరికలను పేదవారిలో అతి పేదవారి నుంచి మొదలుకుని అర్హులైన వారందరికీ అందిస్తామని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను చూపి, ఇచ్చిన హామీల నుండి తప్పించుకునే ప్రభుత్వం కాదు ఇందిరమ్మ ప్రభుత్వమని తెలిపారు. ఎన్ని అవాంతరాలు, కష్టాలు ఎదురైన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు తీర్చడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 56 ప్రాధమిక ఆరోగ్య ఉపకేంద్రాలకు నూతన భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో భవనానికి రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టామన్నారు. పేద ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, వైద్యాధికారులు డా. సైదులు, డా. శ్రీదేవి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ఆన్ లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

నల్గొండ బ్యూరో,జనవరి 10(జనంసాక్షి): ప్రజా పాలనలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల ఆన్లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తో కలసి తనిఖీ చేశారు. బుధవారం నార్కట్ పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం, చిట్యాల తహశీల్దార్ కార్యాలయంలలో కలెక్టర్ ప్రజా పాలన అన్ లైన్డేటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ చేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఖచ్చితత్వంతో డేటా ఎంట్రీ చేయాలని సూచించారు. అభయహస్తం గ్యారంటీల కోసం వచ్చిన దరఖాస్తులలో విధిగా ఆధార్ నెంబర్ ను ఆన్లైన్లో డేటా ఎంట్రీ నమోదు చేయాలన్నారు. గ్యారంటీల వారీగా దరఖాస్తులను వేరు వేరు చేసి కంప్యూటరీకరణ చేస్తున్న విధానాన్ని ఆమెకు అధికారులు వివరించారు. దరఖాస్తులను డేటా ఎంట్రీ చేస్తున్నప్పుడు ఏమైనా సమస్యలు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లు కొన్ని దరఖాస్తులలో మొబైల్ నెంబర్లు నమోదు చేయలేదని తెలుపగా, అదికారులు వెంటనే స్పందించి సంబంధిత గ్రామపంచాయతీ సెక్రటరీల ద్వారా వారి ఫోన్ నెంబర్లను సేకరించి నమోదు చేస్తున్నట్లు వివరించారు. ఆన్లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. నార్కట్ పల్లి మండలంలో 16899, చిట్యాల మండలంలో 13814, చిట్యాల మున్సిపాలిటీలో 4671 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. టీం లీడర్లు విధిగా అభయ హస్తం దరఖాస్తులను దగ్గర ఉండి పర్యవేక్షించి ఎక్కడా తప్పులు దొర్లకుండా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఆన్లైన్ డాటా ఎంట్రీ పూర్తయిన దరఖాస్తులను ట్రంక్ బాక్సులలో లేదా బీరువాలలో భద్రపరచాలని తహశీల్దార్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మండల ప్రత్యేక అధికారి,మత్స్య శాఖ ఏ.డి. వెంకయ్య, నార్కట్ పల్లి తహాశిల్దార్ పద్మ, ఎంపీడీవో యాదగిరి, చిట్యాల తహశిల్దార్ దశరథ, మునిసిపల్ కమిషనర్ రాం దుర్గా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు కార్యాలయాల్లో తనిఖీలు ముమ్మరం

**జయశంకర్ భూపాలపల్లి, జనవరి 10 (జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన కార్యాలయాల్లో రెండవ రోజు విజిలెన్స్ అధికారుల తనిఖీలు కొనసాగుతున్నాయి. మేడిగడ్డ బ్యారేజి, కన్నెపల్లి పంప్ హౌస్ కు సంబంధించిన ఇరిగేషన్ కార్యాలయాల్లో విజిలెన్స్ ఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో 10 బృందాలుగా విడిపోయి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు మంగళవారం అర్ధరాత్రి వరకు నిర్వహించి పలు కీలకమైన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే కన్నెపల్లి పంప్ హౌస్ను సీజ్ అధికారులు చేశారు. మాహదేవ పూర్ ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో పోలీస్ సెక్యూరిటీ మధ్య కీలకమైన ÷ల్సనువిజిలెన్స్ అధికారులు భద్రపరిచారు. అర్ధరాత్రి అనంతరం మేడిగడ్డ వద్ద గల ఇరిగేషన్ గెస్ట్ హౌస్లో రెస్ట్ తీసుకున్న అధికారులు.. బుధవారం ఉదయం 10 గంటలకు తిరిగి మహాదేవ్పూర్ డివిజన్ కార్యాలయానికి వచ్చి తనిఖీలను ముమ్మరం చేశారు.

## హిట్ అండ్ రన్ చట్టం రవాణా రంగానికే గొడ్డలి పెట్టు

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి..**





**మిర్యాలగూడ, జనవరి 10 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హిట్ అండ్ రన్ చట్టం రవాణా రంగానికి గొడ్డలి పెట్టలంటిదని మాజి ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. బుధవారం మిర్యాలగూడ పట్టణం ఈదులగూడెం చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హిట్ అండ్ రన్ జీవోను రద్దు చేయాలని మిర్యాలగూడ రైస్ మిల్ డిసిఎం డ్రైవర్ యూనియన్ ధర్నా చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి ధర్నాలో పాల్గొని మద్ద తు తెలిపారు. రోడ్లను బాగు చేయలేని పాల కులు, వాహనాలను మరమ్మతు చేయ లేని వ్యాహనాలను డ్రైవర్లు నడుపుతూ ప్రమాదాలకు గురవుతూ ఉన్నారని ఆయన అన్నారు. రవాణా రంగ కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదని ఆరోపించారు. ఎన్నో సమస్యలున్నప్పటికీ వాటి ని పరిష్కరించకుండ అర్ధం పర్థం జిఓ జారి చేయడం అర్థ రహితమని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.మల్లేష్, రామ్మూర్తి, యూనియన్ అధ్యక్షులు నాగటి జోసెఫ్, అనంతుల రాజేష్, పుట్టల బాబు, జాగటి సైదులు, బాబా, కొరటికల్ రవి, అభినవ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టీసీ మహాలక్ష్మి కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయాలి

### ఆర్టీసీ అధికారులను, సిబ్బందిని కోరిన ఎమ్మెల్యే బత్తుల..



మిర్యాలగూడ జనవరి 10 (జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని ఆర్టీసి సిబ్బంది మరింత విజయవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. మిర్యాలగూడ ఆర్టీసి డిపోలో తెలంగాణ రాష్ట్రం రోడ్డు రవాణా సంస్థ వారు వనభోజన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో బిఎల్ఆర్ మాట్లాడుతూ మహాలక్ష్మి మహిళల ఉచిత బస్సు కార్యక్రమం విజయవంతం కావడానికి ఆర్టీసి కార్మికుల కృషి ఎంతో ఉందని ప్రతిఒక్కరికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలన్నారు. ఆర్టీసిలో ఇలాంటి వనభోజన కార్యక్రమాలు నిర్వహించడం వలన ఉద్యోగులలో మరింత ఉత్సాహం పెరగడంతో పాటు కార్మికుల మధ్య బంధం మరింత బలపడుతుందని అన్నారు. అలాగే అందరి కృషితో మిర్యాలగూడ డిపో రాష్ట్రంలోనే ఉత్తమ డిపోగా పేరు ప్రఖ్యాతులు పొందాలని, తన వంతు సహాయ సహకారం ఎల్లపుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్టిసి ఉద్యోగులు, కార్మికులు , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, చెవిటి వెంకన్న యాదవ్



**తుంగతుర్తి జనవరి 10 (జనంసాక్షి):** సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ మంగళవారం సివిల్ సప్లై ఇరిగేషన్ శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన తెలంగాణ సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడంతో పాటు పలు సమస్యలపై మంత్రితో చర్చించారు.

## పెండింగ్ బిల్లులను మంజూరుకు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన సర్పంచులు



**మోత్కూరు జనవరి 10 జనంసాక్షి :** గ్రామపంచాయతీలలో సర్పంచులు పనిచేసిన పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని బుధవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కు మోత్కూరు మండల సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అదే విధంగా గ్రామాలలో గత ప్రభుత్వం మంజూరు చేసిన సీసీ రోడ్లు ఇతర పనులను యధావిధిగా కొనసాగిస్తూ పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని అదేవిధంగా సర్పంచ్ గా గెలిచిన 9 నెలలు వరకు చెక్ పవర్ ఇవ్వలేదని కరోనా టైంలో గ్రామాలలో రెండు సంవత్సరాలు ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేక పోయామని జనవరి 31న సర్పంచుల కాలపరిమితి అయిపోతుంది, కావున స్థానిక గ్రామపంచాయతీలో ఎన్నికలు జరిగే వరకూ సర్పంచ్ లకు అధికారాలు ఇవ్వాలని ఒక సంవత్సరం పాటు పొడగించాలని తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మా యొక్క సమస్యల్ని పరిష్కరించాలని మోత్కూరు మండల సర్పంచుల ఫోరం తరఫున ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయాలని, సర్పంచ్ లకు పూర్తిగా సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు రాంపాక నాగయ్య, సర్పంచులు పేలపూడి మధు, ఉప్పల లక్ష్మమ్మ, దండబోయిన మల్లేష్,బత్తిని తిరుమలేష్, మర్రిపల్లి యాదయ్య,ఎలుగు శోభ, వర్రే కవిత తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీలో కార్మికుల గళం వినిపించాలి

### ఎమ్మెల్యే మందుల సామేలును కోరిన సిపిఎం నాయకులు

తుంగతుర్తి జనవరి 10 (జనంసాక్షి) అసెంబ్లీలో కార్మికుల సమస్యలను ప్రస్తావించి వారి సమస్యలను తీర్చేందుకు ఎమ్మెల్యే మందుల సామిల్ కృషి చేయాలని సూర్యాపేట జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శాసనసభ్యులు మందుల సామేలును వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ మేరకు మలిదశ ఉద్యమ నాయకుడు కార్మికుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా మాతోపాటు ప్రజల పక్షాన నిలబడి అసెంబ్లీలో కార్మికుల సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను డిమాండ్లను నెరవేర్చాలని అనేక ఆందోళన పోరాటాలను సమ్మెలు చేసినప్పటికీ స్పందించలేదని అన్నారు. నియోజకవర్గంలోని అద్వానంగా ఉన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేయించాలని, నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాలను అన్ని మండల కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్మించి అన్ని గ్రామాలకు బస్సు వసతులు కల్పించాలని కోరారు. అదేవిధంగా ఎలాంటి పైరవీలకు తావు లేకుండా, పార్టీలకు, కులమతాలకు అతీతంగా ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులకు అందేలా చేయాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులను,మున్సిపల్ కార్మికులను,ఆశా వర్కర్లను,అంగన్వాడీ ఉద్యోగుల, మధ్యాహ్న భోజన కార్మికుల,హమాలీ కార్మికుల,ఇతర రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగులకు వేతనాల పెంపు,పని భద్రత, ఇన్సూరెన్స్ ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆశపెట్టుకొని ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు,జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్,కందాల శంకర్ రెడ్డి,పులుసు సత్యం,మండల కార్యదర్శులు వజ్జే శ్రీనివాస్,గుమ్మడవెల్లి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల్లో లబ్దిదారులకు న్యాయం

**● ప్రజాపాలన దరఖాస్తుల్లో లబ్దిదారులకు న్యాయం ● ఆరుగ గ్యారెంటీలను అమలుచేసి తీరుతాం : తుమ్మల**



**ఖమ్మం, జనవరి 10 జనంసాక్షి :** గత ముఖ్యమంత్రి మాటలకే పరిమితమై ప్రజాసంక్షేమ కార్యక్రమాలు తుంగలో తొక్కారని మాజీ సిఎం కెసిఆర్పై మంత్రి తుమ్మల విమర్శించారు. ఈనాటి ముఖ్యమంత్రి ప్రజల వద్దకు పంపించి ప్రజల ముందే ఆ కార్యక్రమాలు చేసుకోమని చెప్పారన్నారు. ఆరు గ్యారెంటీలు పేద ప్రజలు కోరుకునే కనీస అవసరాలని చెప్పుకొచ్చారు. ఎంత డబ్బు, అహంకారం, అధికారం ఉన్నా ప్రజల ముందు దిగదుడుపే అని తెలంగాణ ప్రజలు నిరూపించారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అందరం ఏది కాదనుకున్నామో, వద్దనుకున్నామో దానికి అనుగుణంగా పనిచేయాలన్నారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులలో ఎవరైతే నిజంగా అర్హులో వారిని గుర్తించాల్సిన బాధ్యత ఉందన్నారు. అధికారులు కూడా నిజమైన అర్హులకు ఇస్తే అది ఇందిరమ్మ రాజ్యం అవుతుందన్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ పంటకాలానికి ఖమ్మం జిల్లాలోకి గోదావరి జలాలు ప్రవేశిస్తాయని స్పష్టం చేశారు. తప్పకుండా మా పదవీ కాలంలోనే ఆ నీళ్లు మీకు రావాలని మేము ప్రయత్నం చేస్తున్నాం అని చెప్పారు. జాతీయ రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమం అన్నింటినీ పూర్తి చేసే బాధ్యత తాము తీసుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## ఘనంగా డాక్టర్ రాములు నాయక్ జన్మదిన వేడుకలు

**దేవరకొండ నియోజకవర్గంలో పరిచయం లేని పేరు డాక్టర్ రాములు నాయక్**



**దేవరకొండ జనవరి 10 జనంసాక్షి:** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు దేవరకొండ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సూపరడెంట్ డాక్టర్ రాములు నాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి గిరిజన డాక్టర్ గా పేద ప్రజలకు సేవ చేస్తూ,ప్రజల మన్ననలను పొందుతూన్నారని కొనియాడారు. ఈ జన్మదిన శుభవేళ నిండు నూరేళ్లు,ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు. డాక్టర్ రాములు నాయక్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు, వెనుక బడ్డ ప్రాంతానికి సేవ చేస్తున్నందుకు సంతోషకర మని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి వెంకటయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అంబేద్కర్ అవార్డు గ్రహీత బుర్రి వెంకన్న , సొల్లేటి భాస్కరాచారి, పున్న శీను, రాములు, యేసయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్య ప్రమాణాలు మెరుగుపరచాలి

- ఐటీడీఏ భద్రాచలం డిడి టి డబ్ల్యూ అధికారి మణెమ్మ
- అనంతోగు ఎజీ హెచ్ఎస్ ఆకస్మిక తనిఖీ

**ఆళ్లపల్లి డిసెంబర్ 10 (జనంసాక్షి):** విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని ఐటీడీఏ భద్రాచలం డిడి టి డబ్ల్యూ అధికారి మణెమ్మ అన్నారు. ఈ సందర్భంగా అనంతోగు బాలికల ఆశ్రమ పాఠశాలను గత రాత్రి సమయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల చదువు విషయాన్ని ప్రధానోపాధ్యాయులు బావ్ సింగ్ ని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు స్లిప్ టేస్ట్ లు, స్టడీ అవర్స్ నిర్వహించాలని ఉపాధ్యాయులకు వివరించారు. పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. స్టోర్ రూములను, రికార్డ్స్ ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి ఎం ఓ రమణయ్య పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ హరిచందనను కలిసిన రైస్ మిల్లర్స్ ప్రతినిధులు..

మిర్యాలగూడ జనవరి 10 (జనంసాక్షి ) నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ గా హరిచందన దాసరి బాధ్యతలు స్వీకరించడంతో బుధవారం కలెక్టర్ హరిచందనను మిల్లర్స్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, వెంకటరమణ చౌదరి, రేపాల మధుసూదన్, సంతోష్ రెడ్డి చిల్లంచర్ల శ్రీనివాస్, వేణు, తదితరులున్నారు.



## మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ..

**ఇల్లందు జనవరి 10 (జనంసాక్షి ):** భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు భానోత్ హరిప్రియ నాయక్ మానవత్వాన్ని చాటుకున్నారు. హైదరాబాద్ లోని టీ ఏ క్స్ పిల్లల హాస్పటల్ లో బయ్యారం మండలం లోని కస్తూరి నగర్ కు చెందిన బాదావత్ సాయి చరణ్ %ంశ్రీశీ% బాదావత్ శ్రీను అనారోగ్యం తో చికిస్తా పొందుతున్న సాయి చరణ్ ను పరామర్శించి ఆరోగ్య స్థితి గతులను తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ మానవత్వాన్ని చాటుకున్నారు.

# మోదీ దేశ చరిత్రలో అత్యంత విజయవంతమైన ప్రధాని

### ముకేశ్ అంబానీ

**గాంధీనగర్ జనం సాక్షి:**
నరేంద్ర మోదీ భారతదేశ చరిత్రలో అత్యంత విజయవంతమైన ప్రధాని అని రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ కొనియాడారు. ఈ తరంలో ప్రపంచంలోనే గొప్ప నాయకుడని ప్రశంసించారు. గాంధీనగర్‌లో జరుగుతున్న 'వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్‌లో ప్రధాని సమక్షంలో బుధవారం ఈ వ్యాఖ్యలు చేశారు. రెండు దశాబ్దాల క్రితం మోదీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించిన ఈ కార్యక్రమం ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక 'ఇన్వెస్టర్ సమ్మిట్'గా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. "మన ప్రియతమ నేత నరేంద్ర మోదీ ప్రపంచంలో గొప్ప నాయకుడిగా అవతరించారు. దేశ చరిత్రలో ఆయన అత్యంత విజయవంతమైన ప్రధాని. ఆయన మాట్లాడితే యావత్ ప్రపంచం వినడమే కాదు.. ప్రశంసల వర్షం కురిపిస్తుంది. విదేశాల్లో ఉన్న నా మిత్రులు 'మోదీ హై తో ముమ్కిన్ హై' అనే నినాదానికి అర్థమేంటని అడుగుతున్నారు. దానికి నేను సమాధానమిస్తూ.. భారత ప్రధాని తన పట్టుదల, సంకల్పంతో అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తారని చెబుతున్నాను. దానితో వారూ ఏకీభవిస్తున్నారు. విదేశీయులు నూతన ఇండియా అంటే నూతన గుజరాత్‌నే ఊహించుకుంటున్నారు. ఇది కేవలం మోదీ వల్లే సాధ్యమైంది. రాబోయే తరాలు ఆయనకు రుణపడి ఉంటాయి" అంటూ ప్రధానిపై అంబానీ ప్రశంసల వర్షం కురిపించారు. గుజరాత్‌లోని హజీరాలో దేశంలోనే తొలి ప్రపంచ స్థాయి కార్బన్ ఫైబర్ ఫెసిలిటీని ఏర్పాటు చేస్తామని అంబానీ ప్రకటించారు. జామ్‌నగర్‌లో 500 ఎకరాల్లో 'ధీరూభాయ్ అంబానీ గ్రీన్ ఎనర్జీ గిగా కాంప్లెక్స్' నిర్మాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. దీంతో హరిత ఇంధన ఉత్పత్తిలో



అనేక మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. గుజరాత్ హరిత ఉత్పత్తుల ఎగుమతి కేంద్రంగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కాంప్లెక్స్ 2024 ద్వితీయార్ధంలో ప్రారంభమవుతుందని వెల్లడించారు. 'రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎప్పటికీ గుజరాత్‌దేనని ముకేశ్ అంబానీ అన్నారు. పదేళ్లలో దేశవ్యాప్తంగా 12 లక్షల కోట్ల పెట్టుబడులతో ప్రపంచస్థాయి ప్రాజెక్టులను నిర్మించామని తెలిపారు. దీంట్లో మూడో వంతు గుజరాత్‌లోనే వెచ్చించినట్లు వెల్లడించారు. 2047 నాటికి భారత్ 35 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అన్నారు. దీన్ని ఏ శక్తీ అడ్డుకోలేదని వ్యాఖ్యానించారు. ఒక్క గుజరాత్ రాష్ట్రమే మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని అంచనా వేశారు. వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్‌లో భాగంగా అనేక కంపెనీలు ఆ రాష్ట్రంలో తమ పెట్టుబడుల ప్రణాళికలను ప్రకటించాయి. అదానీ గ్రూప్ వచ్చే ఐదేళ్లలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు ప్రకటించింది. మారుతీ సుజుకీ ఇండియా గుజరాత్‌లో రెండో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. అందుకోసం రూ.35 వేల కోట్లు వెచ్చిస్తామని తెలిపింది. 2030- 31 నాటికి వార్షిక తయారీ సామర్థ్యాన్ని 40 లక్షల యూనిట్లకు పెంచుతామని వెల్లడించింది. అంతర్జాతీయ స్థాయి టెక్ సంస్థ ఎన్వీడియా.. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో మార్చి ముగిసే నాటికి 'కృత్రిమ మేధ డేటా సెంటర్'ను ఏర్పాటు చేస్తామని తెలిపింది. హజీరాలో ప్రపంచంలోనే అతిపెద్ద సమగ్ర స్టీల్ ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మిస్తున్నట్లు ఆర్సెలార్ మిత్తల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిత్తల్ ప్రకటించారు. గుజరాత్‌లో కంటైనర్ టెర్మినల్‌ను నిర్మిస్తామని గ్లోబల్ లాజిస్టిక్స్ సంస్థ డీపీ వరల్డ్ తెలిపింది. ధొలేరాలో సెమీకండక్టర్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ప్రకటించారు. ఫిన్‌టెక్ కంపెనీ పేటీఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్.. గిఫ్ట్ సిటీలో రూ.100 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది.

# 'నయా భారత్ ఇలాగే పనిచేస్తుంది'..

## మాల్దీవులతో వివాదంపై స్పందించిన వ్యాపారవేత్తలు



లక్షద్వీప్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన తర్వాత భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు ఈ ప్రాంతం గురించి నెట్టింట తెగ వెతికేస్తున్నారు. కేంద్రం కూడా ఇక్కడ మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీనిపై ప్రముఖ వ్యాపారవేత్తలు ఆనంద్ మహీంద్రా, హర్ష గోయెంకా ఎక్స్ వేదికగా స్పందించారు.

### రాజకీయ చదరంగంలో అద్భుతమైన ఎత్తుగడ

"న్యూయార్క్‌లో ఉంటున్న నా వ్యాపార భాగస్వామి ఈ లింక్‌ను (మాల్దీవులు- భారత్ వివాదంపై బ్లూమ్‌బెర్గ్ కథనాన్ని ఉద్దేశించి) నాకు పంపాడు. భారత్ చర్యతో అందరూ లక్షద్వీప్ గురించే మాట్లాడుకుంటున్నారు. రాజకీయ చదరంగంలో ఇది అద్భుతమైన ఎత్తుగడ. ద్వీపాల పర్యావరణ వ్యవస్థను కాపాడుతూ.. అక్కడ ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల కల్పన, రిసార్టుల ఏర్పాటుకు వేగంగా కదలాలి" అని ఆనంద్ మహీంద్రా ట్వీట్ చేశారు.

### నయా భారత్ ఇలాగే పనిచేస్తుంది

"ప్రధాని మోదీ లక్షద్వీప్ పర్యటనకు వెళ్లారు. వెంటనే సోషల్ మీడియాలో పెద్ద దుమారం చెలరేగింది. భారత పర్యాటకులు మాల్దీవులను బహిష్కరించారు. తర్వాత అక్కడి ప్రభుత్వం మంత్రులను తొలగించింది. లక్షద్వీప్‌లో ఐదు నక్షత్రాల హోటళ్లు, విమానాశ్రయం ఏర్పాటు కానున్నాయి. ఇవన్నీ మెరుపు వేగంతో జరుగుతున్నాయి. నయా భారత్ ఇలాగే పనిచేస్తుంది. వెనక్కి తగ్గదు.. తిరిగి పోరాడుతుంది" అని హర్ష గోయెంకా ట్వీట్ చేశారు. లక్షద్వీప్‌లో ప్రధాని మోదీ పర్యటనపై మాల్దీవుల మంత్రులు, ఎంపీ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంపై సామాజిక మాధ్యమాల్లో భారతీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో లక్షద్వీప్ గురించి ఆన్‌లైన్‌లో పెద్ద ఎత్తున శోధిస్తున్నారు. దీంతో అక్కడ మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచి.. కొత్తగా మినికోయ్ దీవుల్లో విమానాశ్రయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కేంద్రం భావిస్తోంది.

# గుజరాత్‌లో అదానీ గ్రూప్ రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు

**గాంధీనగర్ జనం సాక్షి:**
గుజరాత్‌లో వచ్చే ఐదేళ్లలో రూ.రెండు లక్షల కోట్ల పెట్టుబడులు పెడతామని అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ ప్రకటించారు. 2025 నాటికి రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల్లో రూ.55 వేల కోట్లు వెచ్చిస్తామని వెల్లడించారు. గాంధీనగర్‌లో జరుగుతున్న 'వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్ 2024'లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో బుధవారం ఈ ప్రకటన చేశారు. "ప్రధాని మోదీజీ.. మీరు భారతదేశ భవిష్యత్తు గురించి ఆలోచించడమే కాదు.. దాన్ని తీర్చిదిద్దుతున్నారు. మీ నాయకత్వంలో 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరించబోతోంది. ప్రపంచ పటంలో భారత్‌ను మీరు శక్తిమంతమైన దేశంగా నిలిపారు. స్వయం సమృద్ధిగా మార్చారు. గత దశాబ్ద కాలంలో సాధించిన పురోగతి అనిర్వచనీయం. 2014 నుంచి దేశ 'స్థూల దేశీయోత్పత్తి' 185 శాతం, తలసరి ఆదాయం 165 శాతం పెరిగింది. గత పదేళ్లలో తలెత్తిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కొవిడ్ మహమ్మారి వంటి సవాళ్లను పరిగణనలోకి తీసుకుంటే ఈ విజయాలు అసమానమైనవి" అని అదానీ వ్యాఖ్యానించారు. గుజరాత్ కచ్ జిల్లాలోని ఖావ్‌డాలో ప్రపంచంలోనే అతిపెద్ద ఇంధన పార్కును నిర్మిస్తున్నట్లు అదానీ తెలిపారు. 725 చదరపు కిలోమీటర్లలో ఇది విస్తరించి ఉంటుందని వెల్లడించారు. భారత్‌ను స్వయం సమృద్ధి దేశంగా మార్చడంలో భాగంగా అదానీ గ్రూప్ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోందని వివరించారు. సౌర ఫలకలు, విండ్ టర్బైన్లు, హైడ్రోజన్ ఎలక్ట్రోలైజర్లు, హరిత అమ్మోనియా, పీవీసీ, సిమెంట్, రాగి ఉత్పత్తిని విస్తరిస్తున్నామని తెలిపారు. ఫలితంగా రాష్ట్రంలో లక్ష మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు.

## రెండో హోమ్ లోన్..
# ఆర్థికంగా సిద్ధంగా ఉన్నారా..?

ఆర్థిక లక్ష్యాల్లో భాగంగా అనేక మార్గాల్లో పెట్టుబడి పెడుతుంటారు. చాలా మంది ఇళ్లను కూడా ఆదాయ మార్గంగా చూస్తారు. అద్దె రూపంలో లేదా ధర పెరిగిన తర్వాత అమ్మి డబ్బు ఆర్జిస్తారు. ఈ క్రమంలో కొంత మంది రెండోసారి గృహ రుణం తీసుకునేందుకు సిద్ధపడతారు. అలాంటప్పుడు ఏయే అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి? రెండోసారి రుణం తీసుకోవడం సరైన నిర్ణయమేనా? చూద్దాం.. రెండో ఇల్లు కొనాలనుకోవడం జీవితంలో కీలక నిర్ణయం. దీనికోసం కచ్చితమైన ప్రణాళికతో ముందుకెళ్లాలి. ఆర్థిక సంసిద్ధతను సమీక్షించుకోవాలి. ఎందుకు కొంటున్నారు? ఖర్చులు, ఆదాయం.. వంటి విషయాల్లో స్పష్టమైన అవగాహన ఉండాలి. ఆర్థిక లక్ష్యాలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మీ నిర్ణయం ఉండాలి.

### అవసరం ఏంటి?

రెండోసారి గృహ రుణం తీసుకోవాలనే నిర్ణయం వెనుక అవసరం ఏంటో సమీక్షించుకోవాలి. మీ లక్ష్యం స్పష్టంగా ఉండాలి. రెండో ఇల్లును అద్దె ఆదాయం కోసం కొంటున్నారా? లేదా ధర పెరిగిన తర్వాత విక్రయించి సొమ్ము చేసుకుంటారా? సెలవుల్లో సరదాగా గడపడానికి వాడుకోవాలనుకుంటున్నారా? కుటుంబం పెద్దదవుతున్న నేపథ్యంలో అవసరాలకు అనుగుణంగా తీసుకుంటున్నారా? అనే అంశంపై స్పష్టత ఉండాలి. అందుకు అనుగుణంగా ప్లాన్ చేసుకోవాలి.

### ఆర్థిక సంసిద్ధత..

రెండోసారి గృహ రుణం తీసుకోవడం వల్ల ఆర్థికంగా అనేక పర్యవసానాలు ఉంటాయి. అందుకే ఈ ప్రశ్నలు మీకు మీరే సంధించుకొని సమీక్షించుకోవాలి.



ఇప్పటికే ఉన్న రుణాలను ఎంత వరకు తీర్చారు? ఇంకా ఎంత బకాయి ఉంది? వాటిని తీర్చేందుకు ఆదాయ వనరులేంటి?స్థిరమైన ఆదాయ మార్గం ఉందా? కొత్త రుణాన్ని చెల్లించేందుకు అది సరిపోతుందా? డౌన్‌పేమెంట్ కోసం కావాల్సిన డబ్బు చేతిలో ఉందా? రుణం తీసుకునే సమయంలో అనుకోకుండా ఏమైనా అదనపు రుసుములు చెల్లించాల్సి వస్తే భరించే సామర్థ్యం ఉందా?

### రెండోసారి హోమ్ లోన్ తీసుకునేందుకు కావాల్సిన అర్హతలు ఉన్నాయా?

### రుణ రేటు, గడువు..

రుణ గడువు, వడ్డీరేటుపై ప్రధానంగా దృష్టి సారించాలి. సమంజసంగా ఉంటేనే ముందుకెళ్లాలి. ఈ రెండే రుణం తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వివిధ బ్యాంకులు, బ్యాంకింగేతర సంస్థలను సంప్రదించాలి. ఏవి మెరుగైన షరతులతో రుణాన్ని ఇస్తాయో చూడాలి. పేరున్న సంస్థల్ని ఎంచుకుంటే భవిష్యత్‌లో ఇబ్బందులు ఉండకపోవచ్చు! రెండోసారి గృహ రుణం తీసుకోవడం వల్ల పన్నుల విషయంలో ఎలాంటి పర్యవసానాలు ఉంటాయో చూసుకోవాలి.

### ఎక్కడ తీసుకుంటున్నారు?

రెండో ఇంటిని తీసుకునేటప్పుడు అది ఏ ప్రాంతంలో ఉందనేది చాలా కీలకం. చుట్టూ సరైన వసతులు ఉంటేనే ప్రయోజనకరం. అప్పుడే అద్దె ఆదాయానికి ఢోకా ఉండదు. భవిష్యత్‌లో అమ్మినా మంచి ధర పలుకుతుంది. లేదంటే ఆర్థిక భారంగా పరిణమిస్తుంది.

### ఇబ్బందులకూ సిద్ధంగా ఉండాలి..

ఎంత పక్కాగా ముందుకెళ్లినా.. ప్రత్యామ్నాయ ప్రణాళికలూ ఉండాల్సిందే. భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ఊహించని పరిణామాల వల్ల భవిష్యత్‌లో ఆదాయ మార్గాలు తగ్గిపోవచ్చు. అప్పుడు రుణం తిరిగి చెల్లించడం కష్టమైపోతుంది. లేదా చట్టపరంగా ఏమైనా చిక్కులు రావొచ్చు. కొత్త ఇంటి నిర్వహణకూ ఖర్చులుంటాయి.




# బిల్కిస్ బానో కేసు.. దోషుల్లో 9 మంది మిస్సింగ్..!

**దాహోద్ జనం సాక్షి:**
బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం, ఆమె కుటుంబంలో ఏడుగురు సభ్యుల హత్య కేసులో 11 మంది దోషుల శిక్షా కాలం తగ్గింపుని రద్దు చేస్తూ జనవరి 8న సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. రెండు వారాల్లోగా దోషుల్ని తిరిగి జైలుకు పంపించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. కానీ, ఈ తీర్పు వెలువడిన నాటి నుంచి దోషుల్లో 9 మంది అదృశ్యమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ కేసులోని దోషులంతా దాహోద్ జిల్లాలోని రాంధిక్‌పుర్, సింగ్వాద్ గ్రామాలకు చెందిన వారు. గోద్రా అల్లర్ల నాటి వరకు బిల్కిస్ బానో కుటుంబం కూడా రాంధిక్‌పుర్‌లో నివసించేది. గత ఆదివారం వరకూ వీరంతా ఊర్లోనే కన్పించినట్లు స్థానికులు చెబుతున్నారు. సుప్రీం తీర్పు వెలువడ్డాక ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. వారం క్రితమే తమ కుమారుడు ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు దోషుల్లో ఒకడైన గోవింద్ నాయ్ తండ్రి మీడియాకు తెలిపారు.

**గదిలో దగ్గుమందు.. ఓవర్‌డోస్ ఇచ్చి చంపేసిందా?: 'సీఈవో' కేసులో కీలక విషయాలు**

ఈ వార్తలపై దాహోద్ ఎస్పీ స్పందిస్తూ.. దోషుల లొంగుబాటుపై తమకు ఎలాంటి సమాచారం అందలేదని వెల్లడించారు. అయితే వారు అజ్ఞాతంలోకి వెళ్లినట్లు అనుమానించలేమని తెలిపారు. కొందరు తమ బంధువుల ఇళ్లకు వెళ్లినట్లు తెలిసిందన్నారు. తమకు ఇంకా సుప్రీంకోర్టు తీర్పు కాపీ అందలేదన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా తీర్పు వెలువడిన నాటి నుంచి దోషుల స్వగ్రామాల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు వెల్లడించారు. 2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సీబీఐ ప్రత్యేక కోర్టు 2008 జనవరి 21న జీవిత ఖైదు విధించింది. బాంబే హైకోర్టు దీన్ని సమర్థించింది. దోషులు 15ఏళ్లు కారాగారంలో



గడిపారు. 2022లో వీరికి గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. ఆ ఏడాది ఆగస్టు 15న వీరంతా జైలు నుంచి విడుదలయ్యారు. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన కోర్టు.. గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబట్టింది. వారి విడుదల చెల్లదని తీర్పు వెలువరించింది.




# దేశంలో కొత్తగా 605 కొవిడ్ కేసులు

### నలుగురి మృతి

**దిల్లీ జనం సాక్షి:**
దేశంలో కరోనా కేసుల సంఖ్య పెరుగుతోంది. మంగళవారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా 605 కొత్త కేసులు నమోదు కాగా.. నలుగురు మృతిచెందినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. తాజా కేసులతో కలిపి దేశవ్యాప్తంగా క్రియాశీలక కేసుల సంఖ్య 3,643కి చేరినట్లు తెలిపింది. 24 గంటల వ్యవధిలో కర్ణాటక, కేరళలో ఇద్దరు చొప్పున కొవిడ్‌తో ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించింది. గత ఏడాది డిసెంబర్ 5 వరకు కొవిడ్ కేసులు రెండంకెల స్థాయిలోనే కొనసాగినప్పటికీ.. కొత్త వేరియంట్ జేఎన్ 1 వెలుగులోకి రావడం, చల్లని వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో కేసులు మళ్లీ పెరుగుతుండటం గమనార్హం. బాధితుల్లో 92 శాతం హోం ఐసోలేషన్‌లోనే కోలుకొంటున్నట్లు అధికారులు చెబుతున్నారు.

# గతంలో ఎన్నడూ గుల్‌మార్గ్‌ను ఇలా చూడలేదు: మాజీ సీఎం

**శ్రీనగర్ (జనం సాక్షి):**
వెండి కొండల్లా మెరిసిపోయే గుల్‌మార్గ్‌లో మంచు మాయం కావడంపై జమ్మూ కశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ ఇక్కడ ఇలాంటి పరిస్థితి చూడలేదని.. 2022, 2023లో ఒకే తేదీన దిగిన ఫొటోలను ఎక్స్‌లో పోస్టు చేశారు. "శీతాకాలంలో గుల్‌మార్గ్‌లో ఇంతటి పొడి వాతావరణం ఎన్నడూ చూడలేదు. ఈ పరిస్థితిని వివరించేందుకు గత రెండేళ్లలో జనవరి 6వ తేదీన దిగిన ఫొటోలను షేర్ చేస్తున్నా. త్వరలో మంచు కురవకపోతే వేసవి మరింత దుర్భరంగా ఉంటుంది. నాలాగే మంచులో స్కీయింగ్ చేయాలనుకునే వారు ఎక్కువ కాలం వేచి ఉండలేరు. మంచు లేకపోతే వాళ్లకు ఇక్కడ ఏమీ లేనట్లే" అని ట్వీట్ చేశారు. జమ్మూ కశ్మీర్‌లోని గుల్‌మార్గ్ శీతాకాలం ఆటలకు ప్రసిద్ధి. ఈ సీజన్‌లో ఎక్కువ మంది పర్యాటకులు స్కీయింగ్ చేసేందుకు వస్తుంటారు. కొంత కాలంగా హిమాలయాల్లో సంభవిస్తున్న వాతావరణ మార్పులతో ఇక్కడ మంచు మాయం అవుతోంది. సాధారణంగా శీతాకాలంలో హిమాలయాల్లో 40 అడుగుల మేర మంచు పేరుకుపోతుంది. కానీ ఈసారి ఆ స్థాయిలో కురవలేదు. గుల్‌మార్గ్, పహల్గామ్ ప్రాంతాలతో పాటు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని పలు చోట్ల ఈ ఏడాది సాధారణ స్థాయిలో హిమపాతం నమోదు కాకపోవడంపై పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### 'మా దేశానికి విమాన బుకింగ్‌లు తెరవండి': ఈజ్‌మైట్రిప్ సంస్థకు మాల్దీవుల సంఘం అభ్యర్థన

లక్షద్వీప్‌పై మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. దీనిపై భారతీయుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో దేశీయ ప్రయాణ సంస్థ ఈజ్‌మైట్రిప్ మాల్దీవులకు విమానాల బుకింగ్‌లను నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీనిపై అక్కడి టూర్ అండ్ ట్రావెల్ ఆపరేటర్ల సంఘం స్పందించింది. తమ నేతలు చేసిన విచారకరమైన వ్యాఖ్యలను పట్టించుకోవద్దని ఈజ్‌మైట్రిప్‌ను కోరింది. ఆ మాటలు మాల్దీవుల ప్రజల అభిప్రాయం కాదని వెల్లడించింది. ఈజ్‌మైట్రిప్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని, తమ దేశానికి విమాన బుకింగ్‌లను తెరవాలని మటాటో లేఖ రాసింది. రెండు దేశాల మధ్య రాజకీయాలకు అతీతమైన అనుబంధం ఉందని, భారతీయులను సొంతవారిగా భావిస్తామని వెల్లడించింది. తమ పర్యాటక రంగంలో భారతీయులు అత్యంత కీలకమని తెలిపింది. ఈ నేతల వ్యాఖ్యలను ఆ దేశ పర్యాటక పరిశ్రమ సంఘం (మాటీ) ఖండించిన సంగతి తెలిసిందే. 'భారత్ మాకు స్థిరమైన, కీలక పర్యాటక వనరు. కొవిడ్ తర్వాత మేం కోలుకోవడానికి ఆ దేశం ఎంతో సాయం చేసింది. అంతేకాదు.. మా దేశానికి అతి సన్నిహితమైన దేశం భారత్. ప్రతి సంక్షోభంలోనూ ఆ దేశమే తొలిసారిగా స్పందిస్తుంది. అందుకు మేం ఆ దేశానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం' అని ప్రకటన విడుదల చేసింది.

# ప్రాణం తీసిన బొగ్గుల కుంపటి..

### కుటుంబంలో ఐదుగురి మృతి..

**లఖ్‌నవూ (జనం సాక్షి):**
చలి నుంచి ఉపశమనం కోసం ఏర్పాటు చేసిన బొగ్గుల కుంపటి ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు చిన్నారులను బలిగొంది. వారంతా నిద్రలోనే ప్రాణాలు కోల్పోయారు. ఉత్తరప్రదేశ్‌లో చోటు చేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం..అమ్రోహా జిల్లాకు చెందిన కుటుంబం.. సోమవారం రాత్రి పడుకునే ముందు బొగ్గుల కుంపటిని ఏర్పాటు చేసుకుంది. ఇంటి తలుపులు, కిటికీలు మూసివేసి నిద్రపోయారు. కాసేపటికి కుంపటి నుంచి దట్టమైన పొగలు వ్యాపించాయి. దీంతో ఊపిరాడక ఐదుగురు చిన్నారులు మృతి చెందారు. మరుసటి రోజు సాయంత్రం వరకు ఆ ఇంటి నుంచి ఎవరూ బయటకు రాకపోవడంతో స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. లోపలి వైపు నుంచి గడియ పెట్టి ఉండడంతో తలుపు పగలగొట్టి పోలీసులకు సమాచారం అందించారు. మరో ఇద్దరిని ఆస్పత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## మోడల్ స్కూల్లో 'స్నేహిత' కార్యక్రమం




**వీణవంక జనవరి 10 (జనం సాక్షి)**
వీణవంక ప్రస్తుత సమాజంలో పిల్లలు ఎదుర్కొంటున్న అకృత్యాలు, వాటి నిరోధంపై అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వీణవంక మండలంలోని గన్ముకల మోడల్ పాఠశాలలో స్నేహిత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వీణవంక మెడికల్ ఆఫీసర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ పిల్లలందరూ మంచి ఆహార అలవాట్లు కలిగి ఉండాలని శారీరక వ్యాయామం కచ్చితంగా చేయాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ అశోక్ కుమార్ ప్రసంగిస్తూ సమాజంలో విద్యార్థులు యువత వివిధ రకాల మత్తు పదార్థాలు అలవాటు పడుతున్నారని వాటికి దూరంగా ఉండాలని వాటి వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని తెలియజేశారు ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికిరన్మయి మాట్లాడుతూ ఆడపిల్లలందరూ స్వయం రక్షణ శక్తి కలిగి ఉండాలని ఏదైనా ఆపదలు ఎదురైనప్పుడు తమను తాము కాపాడుకునే యుక్తి చూపించాలని అన్నారు. విలేజ్ ఆర్గనైజర్ పద్మ మాట్లాడుతూ విద్యార్థులందరూ తల్లి తండ్రులు చెప్పే మంచి మాటలు వినాలని సూచించారు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తన ప్రసంగంలో చట్టాల గురించి మాట్లాడుతూ పోక్సో చట్టాల గూర్చి ఇంటర్నెట్ దుర్వినియోగం మరియు తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి విద్యార్థులు పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో సంసిద్ధత కావాలని కోరారు ఉపాధ్యాయులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది తోపాటు తదితరులు పాల్గొన్నారు

## గాజాలో పౌర మరణాలు ఆమోదయోగ్యం కాదు

ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధం.. చిన్నారులు, మహిళలు సహా పెద్ద ఎత్తున పౌరుల ప్రాణాలను బలి తీసుకొంది. ఫలితంగా భారీ మానవీయ సంక్షోభం తలెత్తింది. పౌర మరణాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడే దీనంతటికి కారణమని మాకు తెలుసు. ఆగ్రహ్యాంతికర దాడిని కూడా ఖండిస్తున్నాం. ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించకపోవడమే భారత్ వైఖరి. పాలస్తీనా, ఇజ్రాయెల్ సహా ఈ ప్రాంతంలోని నాయకులతో భారత్ నిరంతరం టచ్‌లో ఉంది. జీ20, బ్రిక్స్, గ్లోబల్ సౌత్ సదస్సుల్లో మా వైఖరి వెల్లడించాం. సంక్షోభ ప్రభావిత ప్రజలకు మేం సాయాన్ని కొనసాగిస్తాం. భద్రతా మండలి చేసిన 2720 తీర్మానం మానవీయ సాయాన్ని బలోపేతం చేస్తుందని విశ్వసిస్తున్నాం. ఇప్పటికే భారత్ 70 టన్నుల సామగ్రిని పాలస్తీనా ప్రజలకు అందించింది. వీటిల్లో 16.5 టన్నుల ఔషధాలు, వైద్య పరికరాలున్నాయి.కేవలం చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని అన్నారు.






# కరీంనగర్‌డైయిరీ సేవలు అద్భుతం

**5 లక్షల లీటర్ల పాల సేకరణ చేయాలి • కరీంనగర్ డైయిరీ అభినందించిన కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 10 (జనంసాక్షి) :** పాల ఉత్పత్తి చేసే రైతులు, వారి పిల్లలతో పాటు, పాడి పశువుల సంక్షేమం కోసం ప్రారంభించిన కరీంనగర్ డైయిరిలో చేపట్టిన సంక్షేమ పథకాలు అభినందనీయమని రైతులు ఎక్కువ సంఖ్యలో కరీంనగర్ డైరీలో చేరి వ్యవసాయంతో పాటు డైయిరీ యూనిట్ ను చేపట్టి క్రమమైన ఆదాయాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. బుధవారం కరీంనగర్ డైయిరి సంక్రాంతి ఉత్సవాలు 2024 లో నిర్వహించిన రంగోలి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... లక్ష పాడి రైతు కుటుంబాల సంస్థ అయినా కరీంనగర్ డైయిరీ ప్రస్తుతం రెండు లక్షల లీటర్ల పాల సేకరణను 5 లక్షల లీటర్ల పాల సేకరణ చేయాలని, కరీమా డైరీలో ఇంకా పాల ఉత్పత్తి దారులను చేర్చుకోవాలన్నారు. కరీంనగర్ డైరీలో పాల ఉత్పత్తిదారులకు చైర్మన్ అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కలెక్టర్ అభినందించారు .వివిధ పాల ఉత్పత్తి దారుల సంస్థల నుండి ముగ్గుల పోటీ కార్యక్రమం లో 472 మంది పాల ఉత్పత్తిదారుల పిల్లలు పాల్గొన్నారు. కరీంనగర్ డైయిరీ పరిధిలో ప్రథమ బహుమతి పి. శ్రీలత ముత్యంపేట, ద్వితీయ బహుమతి కె.లహరి మల్లంపల్లి, తృతీయ బహుమతి జె.రజిత మొగిలి పాలెం, మార్కెటింగ్ విభాగం నందు మొదటి బహుమతి స్వప్న రామ్ నగర్, ద్వితీయ బహుమతి డి. సౌమ్య రెడ్డి చొప్పదండి, తృతీయ బహుమతి ఇ. రజిత మంకమ్మ తోట, కరీంనగర్ డైరీ పరిధిలో అత్యధిక పాల సేకరణ చేసిన సంస్థలకు ప్రథమ బహుమతి సుందరగిరి మండలం చిగురుమామిడి రోజుకు 1641 లీటర్లు ద్వితీయ బహుమతి నవాబ్ పేట మండలం చిగురు మామిడి రోజుకు 1361 లీటర్లు తృతీయ బహుమతి గంభీరావుపేట గంభీరావుపేట్ మండల్ 1296 లీటర్లు విజేతలందరికీ కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీజీఎం శ్రీహరి, ఏజీఎం స్వాతి, డిడిఎం జయప్రకాష్ , ఆర్జియం కె. శ్రీలత కేడిసిసి బ్యాంక్ సిఓఎం సత్యనారాయణ రావు, పద్మా నగర్ బ్రాంచ్ మేనేజర్ సుజాత, డైరీ అడ్వైజర్లు డాక్టర్ బి. హనుమంత రెడ్డి, డాక్టర్ పి.శంకర్ రెడ్డి, బోర్డు డైరెక్టర్లు, పలు సంస్థల అధ్యక్షులు, పాల ఉత్పత్తిదారులు, పిల్లలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సీఎంకు నివాళులు అర్పించిన జుక్కల్ ఎమ్మెల్యే

**జుక్కల్, జనవరి 10,( జనంసాక్షి),**
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజక వర్గంలోని మద్నూర్ మండలకేంద్రంలో మున్నూరు కాపు సంఘం అద్వర్యంలో బుధవారం నిర్వహించిన మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మారోతి రావ్ సాంబా శివ కన్నావార్ జయంతి కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావ్ పాల్గొని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మద్నూర్, డోనీ గ్లి మండల కేంద్రాలలో కల్యాణలక్ష్మి, శాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు.మేనూర్ లో బిటి రోడ్డు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.పనులు నాణ్యతగా ఉండాలని, త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. బిచ్కుంద లో మంగళవారం గుండెపోటుతో మరణించిన జర్నలిస్ట్ లాలయ్య కుటుంబాన్ని పరామర్శించి దైర్యం చెప్పారు .ప్రభుత్వపరంగా జర్నలిస్టు కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

## ప్రజలకిచ్చిన హామీలు నెరవేరుస్తాం

**జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే**



**పిట్లం(జనంసాక్షి):**ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలు ఎట్టి పరస్థితుల్లోనైనా నెరవేరుస్తామని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతా రావ్ అన్నారు.ఆయన బుధవారం కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజక వర్గం పెద్ద కొడప్ గల్ మండల తహసీల్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడం సాధ్యంకాదని వాగుతు న్నారని అన్నారు. కేసీఆర్,కేటీఆర్,కవిత ,హరీష్ రావ్ లు దోచుకున్న డబ్బులు రికవరీ చేస్తామని తెలిపారు.ఆ డబ్బులతో మేం ఇచ్చిన ఆరు గ్యారంటీ లే కాకుండా ఇంకా పన్నెండు సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చని ఎమ్మెల్యే అన్నారు.తహసీల్దార్ దశరథ్, మండల అభివృద్ధి అదికారి రాణి, ఎంపీఓ సూర్యకాంత్, నాయబ్ తహసిల్దార్ రవికాంత్, గిర్దావార్ పండరి, కాస్లా బాద్ ఎంపిటిసి కే.సాయులు,కాటేపల్లి సర్పంచ్ విఠల్,కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి, నాగిరెడ్డి,పండరి,బాల్ రాజ్,మోహన్, మల్లప్ప పటేల్,మొగులాగౌడ్, బన్సి లాల్, అహ్మద్,ఇస్మాయిల్ పటేల్,సంతోష్ కాశినాథ్ దేశాయ్,నాగ్ నాథ్ పటేల్,గోపాల్ సార్ తదితరులు పాల్గొన్నారు.

## నేలపైనే నిదిరించిన ఎమ్మెల్యే

**కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే**



**జుక్కల్(జనంసాక్షి):**తోట లక్ష్మీకాంత రావ్ మంగళవారం నియోజకవర్గంలో పనులు ముగించుకుని రాత్రి మండల కేంద్రమైన జుక్కల్ లో క్యాంప్ కార్యాలయంలో నేలపైనే నిదురించారు.కార్యాలయంలో ఎలాంటి మౌలిక వసతులు లేకపోవడంతో కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కు పరుపు,దుప్పట్లు, దిండు ఏర్పాటు చేశారు.క్యాంపు కార్యాలయంలో మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను నెలరోజుల క్రితం కోరినట్లు తెలిసింది.అధికారులు ఇంతవరకు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. ఎమ్మెల్యే జుక్కల్ లో ఇటీవల నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో మాట్లాడుతు క్యాంప్ కార్యాలయం నుండే పాలన సాగిస్తానని ప్రకటించారు.ప్రజల మధ్యనే ఉంటానని,పట్నంలో ఉందేదిలేదని తెలిపారు.అందుకు తగ్గట్టుగానే అడుగులు వేస్తున్నట్టు కన్పిస్తోంది. క్యాంప్ కార్యాలయం నిర్మించినప్పటి నుండి ఒక్కసారి కూడా గత ఎమ్మెల్యే బసచేసిన సందర్భం లేదని,నామ మాత్రంగా క్యాంప్ కార్యాలయం ఉపయోగించే వారని స్థానికులు తెలిపారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



**బోధన్(జనంసాక్షి):** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి విద్యార్థి క్రీడలపై మక్కువ పెంచుకోవాలని సాలూర మండల తహశీల్దార్ మల్లయ్య పిలుపునిచ్చారు. బుధవారం సాలూరు మండల కేంద్రంలో సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లే జనార్ధన్ ఆధ్వర్యంలో సీజన్ 3 క్రికెట్ టోర్నమెంతును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ, హై స్కూల్ దశనుండే విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని తద్వారా మానసిక ఉల్లాసంతోపాటు దేహదారుద్యం పెరుగుతుందన్నారు. ప్రస్తుత కాలంలో చిన్నపెద్దా అనే తేడాలేకుండా ఎంతోమంది వివిధ రోగాల బారిన పడుతూ ఆసుపత్రుల్లో లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారన్నారు. అయితే ప్రతీ ఒక్కరూ తమ పిల్లలకు విద్యార్థి దశ నుండే క్రీడలపై మక్కువ చూపే విధంగా చర్యలు తీసుకోవాలని తద్వారా మెరుగైన ఆరోగ్యం వస్తుందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువకుల కోసం సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్ గత మూడు సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంటును నిర్వహించడం అభినందనీయమని తహశీల్దార్ మల్లయ్య అన్నారు. సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్, కార్యదర్శి బసవంతరావు పటేల్, ప్రముఖ వైద్యులు శైలేందర్, సాలూర సర్పంచ్ బుయ్యాన్ చంద్రకళ, ఎంపీటీసీ కందేల సవిత, మాజీ ఉపసర్పంచ్ డిస్కో సాయిలు, గ్రామస్తులు అల్లె రమేష్, అల్లె రవి, బుయ్యాన్ సురేష్, ఖాజాపూర్ అశోక్, తగ్గెల్లి సర్పంచ్ లక్ష్మి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నామినేటెడ్ పోస్టులో జిల్లాస్థాయి ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**తెలంగాణ జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు.**



**కరీంనగర్ బ్యూరో (జనంసాక్షి) :**రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులు హైదరాబాద్ కేంద్రంగా పనిచేసిన నాయకులకే కాకుండా అన్ని జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో పనిచేసిన ఉద్యమకారులను గుర్తించి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని టీజేఏసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం జిల్లా స్థాయిలో జేఏసీ, విద్యావంతుల వేదిక, తెలంగాణ జనసభ ల్లో పనిచేసిన వారికి ఎలాంటి కార్పొరేషన్ పదవులు ఇవ్వలేదని తెలంగాణ జేఏసీ లో పనిచేసిన సీనియర్ ఉద్యమకారులను సైతం పక్కనపెట్టి హైదరాబాద్ కేంద్రంగా పనిచేసిన వారికి కార్పొరేషన్ పదవులు అప్పగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జేఏసీ నాయకత్వం వల్లనే తెలంగాణ ఉద్యమం ముందుకు పోయిందనే విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయి రాష్ట్రాన్ని సాధించారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. పదేళ్లుగా నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా పనిచేసిన వారిని ప్రజల పక్షాన ఉద్యమించిన వారిని గుర్తించి కార్పొరేషన్ పదవులు ఇవ్వాలని నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## న్యాయ యాత్రకు అనుమతివ్వలేం

భారత్ జోడో న్యాయ్ యాత్ర కొనసాగుతుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే యాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇంఫాల్ లోని మరో ప్రాంతం నుంచి యాత్ర ప్రారంభమవుతుందని వెల్లడించారు. భారత్ జోడో యాత్ర విజయవంతం కావడంతో మణిపూర్‌లో ప్రారంభమై ముంబైలో ముగియనున్న 'భారత్ జోడో న్యాయ యాత్ర' చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అయితే ఈ యాత్ర ప్రారంభం కాకముందే కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వాస్తవానికి, యాత్ర ఎక్కడ నుండి ప్రారంభించాలో మణిపూర్ ప్రభుత్వం అనుమతి ఇవ్వడానికి నిరాకరించింది. ఈ యాత్ర జనవరి 14 నుంచి ప్రారంభం కానుంది. కానీ ఇప్పటికీ అనుమతి లేకపోవడంతో ప్రయాణం ప్రమాదంలో పడింది. మణిపూర్ ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పందించారు. ఇది రాజకీయ ప్రయత్నం కాదని, యాత్రను రాజకీయం చేయవద్దని ఆయన అన్నారు. మణిపూర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కె మేఘచంద్ర, పార్టీ నేతల బృందంతో కలిసి బుధవారం ఉదయం ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్‌ను కలిశారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని సాకుగా చూపుతూ భేటీ సందర్భంగా సీఎం అనుమతి నిరాకరించారని అన్నారు. ఇదిలావుంటే మణిపూర్ నుంచి ముంబై వరకు 6,500 కిలోమీటర్ల మేర సాగే ఈ చారిత్రాత్మక యాత్ర యువత, మహిళలు, రైతులు, పేదలకు న్యాయం చేయాలని కోరుతున్నట్లు కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో మణిపూర్‌లోని ఇంఫాల్‌లో ప్రారంభమయ్యే ఈ యాత్ర ముంబయిలో ముగుస్తుంది. ఇప్పుడు ఈ యాత్ర మార్గంలో అరుణాచల్ ప్రదేశ్ కూడా చేర్చారు.

# రైస్‌మిల్ అక్రమాలపై విచారణ జరిపించండి

**రైస్ మిల్ పూర్తికాకుండానే ధాన్యం కేటాయింపు • మంత్రి ఉత్తమ్‌కు పిర్యాదు చేసిన మాజీ ఉప సర్పంచ్ సునీల్**



**ఇబ్రహీంపట్నం, జనవరి 10, (జనంసాక్షి):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామం టిఆర్ఎస్ నాయకులు నేరెళ్ల దేవేందర్ కి చెందిన శ్రీ వెంకటలక్ష్మి నరసింహ ఇండస్ట్రీస్ పేరుతో నకిలీ రైస్ మిల్లును ఏర్పాటు చేసి అందులో మిల్లింగ్ కావలసిన యంత్రాలు ధాన్యం నిల్వకు కావలసిన గోదాం లేకపోయినా కనీసం విద్యుత్ సరఫరా కూడా లేకుండా, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న రైస్ మిల్ పై రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని కలిసి ఫిర్యాదు చేశామని గ్రామానికి చెందిన గ్రామ మాజీ ఉపసర్పంచ్ సల్ల సునీల్ తెలిపారు. అయితే దేవేందర్ భార్య హేమలత అదే గ్రామానికి సర్పంచ్ గా కొనసాగుతూ అధికారాన్ని ఉపయోగించి అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అండ దండలతో అధికారులను ఒత్తిడికి చేసి ఏ4 సర్టిఫికెట్ను తీసుకొని గత ప్రభుత్వంలో మిగతా రైస్ మిల్లులో చేసిన దోపిడీలను ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వానికి సంబంధించిన ప్రజల సొమ్మును దోచుకోవాలని దురుద్దేశంతో ఎటువంటి సదుపాయాలు లేకపోయినా దాదాపు 55 వేల బస్తాల ధాన్యాన్ని అలాట్మెంట్ చేయించుకుని సుమారుగా 22 వేల క్వింటాళ్ల ధాన్యం ధర దాదాపు నాలుగు కోట్ల 84 లక్షల రూపాయలు అప్పుడున్న ప్రభుత్వ అధికారుల సహకారంతో ధాన్యాన్ని సేకరించాలని అంతేకాకుండా ఇప్పుడు ఏదైతే రైస్ మిల్క్ ఉందో ఆ స్థానంలో గతంలో 131 కింద కూడా వివాదాలు ఉన్నాయని కావున మీరు అక్కడ ఎటువంటి రైస్ మిల్లు నిర్మాణం జరగకుండా చూసి ఇక ముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వివాదంలో ఉన్న ఆస్థానంలో నిర్మాణం గానీ రైస్ మిల్లుకు సంబంధించి ఎలాంటి ధాన్యం సేకరణ అనుమతులు ఇవ్వకుండా సేకరించిన ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించి హనుమంతులు ఉన్న రైస్ మిల్లులకు బదిలీ చేయాలని ఫిర్యాదు పత్రంలో తెలిపారు.దేవేందర్ పై సివిల్ సప్లై చట్టం కింద కేసు నమోదు చేసి చట్టపరమైన ఈ ఘటనకు సంబంధించిన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# నామినీ ఎవరో..బినామీ ఎవరో.. ప్రజలకు తెలుసు


**నువ్వు సెలెక్టెడ్ అజ్ఞానివి...ఎలక్టెడ్ మేయర్‌వు కాదు - సునీల్ రావు ప్యారాచూట్ లీడరే కాకుంటే తెలంగాణ ఉద్యమంలో అతడి ఎక్కడ ?**

**బండి సంజయ్‌పై విమర్శలు చేయడమంటే సూర్యుడిపై ఉమ్మేసినట్లే: బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్**



**కరీంనగర్ బ్యూరో, జనవరి 10 (జనంసాక్షి)** :యాదగిరి సునీల్ రావు సెలెక్టెడ్ అజ్ఞాని అని ఎలెక్టెడ్ మేయర్ మాదిరిగా మాట్లాడడం లేదని, నామిని ఎవరో, బినామీ ఎవరో కరీంనగర్ నగర ప్రజలకు బాగా తెలుసని, ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడితే మంచిదని నోటికొచ్చినట్లు మాట్లాడితే తిరిగి అదే స్థాయిలో ప్రతిఘటనలు తప్పవని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ , మేయర్ సునీల్ రావుకు హితువు పలికారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుగ్గిళ్ళపు రమేష్ మాట్లాడుతూ... సునీల్ రావు ప్యారాచూట్ లీడర్ కాకుంటే తెలంగాణ ఉద్యమంలో అతడి పాత్ర ఏ మేరకు ఉందో శ్వేతా పత్రం విడుదల చేసే దమ్ముందా అని సవాల్ విసిరారు. కాంగ్రెస్ను తెగ పొగుడుతున్న సునీల్ రావు తిరిగి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తిరిగి కాంగ్రెస్లో చేరుతారా అనే ఆశ్చర్యం కలుగుతుందన్నారు. చరిత్ర గురించి నీతులు చెప్పే సునీల్ రావు కాంగ్రెస్ లో గోతులు తవ్వి పైకి వచ్చారని ఆరోపించారు. నీ గత చరిత్రను తవ్వితీస్తే కరీంనగర్లో తిరగలేవని హెచ్చరించారు. రాజకీయ అవగాహన రాహిత్యంతో పసలేని ఆరోపణలు చేసి చరిత్రలో సునీల్ రావు స్క్రాప్ గా రుజువయ్యాడని ఎద్దేవా చేశారు. బండి సంజయ్ పై పర్సనల్గా విమర్శలు చేసి నవ్వుల పాలయ్యాడని దుయ్యబట్టారు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం సుమారు 8000కోట్ల అభివృద్ధి పనులను తీసుకొచ్చిన ఘనత ఎంపీ బండి సంజయ్ కుమార్ కే దక్కుతుందన్నారు. బండి సంజయ్ పై ఆరోపణలు చేయడం అంటే సూర్యుడు పై ఉమ్మేసినట్లేనని సునీల్ రావు, వినోద్ కుమార్ కు బినామీ కాకుంటే ఎందుకు అంత ఉలికి పాటని ఆగమేఘాల మీద ప్రెస్ మీట్ పెట్టి పనికి లేని పస లేని విమర్శలు ఎందుకు చేశారో సునీల్ రావు మాట్లాడిన తీరును చూస్తుంటే అర్థమవుతుందన్నారు. సునీల్ రావు కేరాఫ్ కాంగ్రెస్ అని ఎప్పటికీ బిఆర్ఎస్ కాలేదని విమర్శించారు. అందుకే అదే స్థాయిలో కాంగ్రెస్లో ఎంతో కష్టపడ్డానని చెప్పడం తిరిగి కాంగ్రెస్ లోకి వెళ్తున్నాడని సంకేతాలు ఇవ్వడం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.

## మున్నూరు కాపులను ప్రభుత్వాలు ఆదుకోవాలి




**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):**సామాజికంగా, ఆర్థికంగా వెనకబడినమున్నూరు కాపు కులస్తులను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలని మున్నూరు కాపు అభివృద్ధి సంక్షేమ సంఘం పర్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల రాములు కోరారు. వారు నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ మున్నూరు కాపు కులస్థులు ఆర్థికంగావెనకబడి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారిని అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సంఘం నేతలు గుమ్మడి రాజ్ పటేల్, సం ఘం ఉపాధ్యక్షుడు బొల్లం రవి పటేల్, కొశాధికారి తిరుపతి పటేల్, కర్నె, నేతలు కొత్తపల్లి వెంకటేశ్వర్ పటేల్, గుమ్మడి పటేల్, ఈరెల్ల మ ధూపచేవ్, గుమ్మడి కనుకయ్య పటేల్, పాల్గొన్నారు. అలాగే కొత్తపల్లి వెంకటేశ్వర్ పటేల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర రెండవ క్యాలెండర్ న ఆవిష్కరించారు. మాజీ ఎంపిటిసి చిందం చంద్ర మొగిలి పటేల్ పాల్గొన్నారు.



## జడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామర్శలు

**మంథని(జనంసాక్షి):** మంథని నియోజక వర్గం పరిధిలోని కాటారం మండల కేంద్రంలో భీఆర్ఎస్ పార్టీ నాయకుడు దుర్గం తిరుపతి కుమారుడు సిద్దు ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని బుధవారం మంథని నియోజకవర్గ భీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించారు. దేవరంపల్లి గ్రామంలో భీఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు కుసుమ నరేష్ ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని, దేవరంపల్లి గ్రామంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్యామ్ పటేల్ తండ్రి పుప్పాల రామయ్య ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పుట్ట మధు పరామర్శించారు. అలాగే మంథని మండలం మైదుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ వేల్పుల పోచం తండ్రి సడవలయ్య ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పుట్ట మధు పరామర్శించారు.

## కొండపోచమ్మ దేవాలయంల చొప్పదండి ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు



**బోయినపల్లి జనవరి 10 (జనంసాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం కోరేం గ్రామంలోని కొండపోచమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్న చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడపల్లి సత్యం ఎమ్మెల్యే వెంట గంగాధర మండల ని కి చెందిన కాంగ్రెస్ నాయకులు పడాల రాజిరెడ్డి జాగీరపు శ్రీనివాస్ రెడ్డి , శాసనసభ ఎన్నికల్లో మేడిపల్లి సత్యం గెలిస్తే మేము కొండపోచమ్మ తల్లికి మొక్కు తీసుకుంటామని మొక్కిన సందర్భంగా ఈరోజు పోచమ్మ తల్లిని దర్శించుకున్నట్టు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తెలిపారు. ఎమ్మెల్యే వెంట బోయిన్ పల్లి మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి ఎండి బాబు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**జమ్మికుంట(జనంసాక్షి):** మండలంలోని కోరపెల్లి గ్రామంలో జి.ప.ఉ.పా.లో డెమోక్రిటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలండర్ ఆవిష్కరణ డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యాక్షుడు ఎ.నరహరి జిల్లా ఉకార్యదర్శి ఎ. శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో జరిగింది.ఎ.నరహరి మాట్లాడుతు ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వ రంగ ఉన్నత పాఠశాలల్లో ప్రవేశ పెట్టిన "ఉన్నతి" కార్యక్రమం అశాస్త్రీయంగా ఉన్నదని దీని వల్ల ఉపాధ్యాయులకు అదనపు భారం పడటమే కాక విద్య వ్యవస్థ కుంటుపడుతుందని "ఉన్నతి" కార్యక్రమాన్ని సమీక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అలాగే ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు సత్వర మే చెల్లించాలని, ప్రమోషన్లు ఇవ్వాలని కోరారుఏ. సదానందం, ఎం. సమ్మయ్య, ఏ. రాజిరెడ్డి, ఎం. సదానందం, ఏ. సదయ్య, జి. సురేష్, ఐ. ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ఆట

## టీ20 సిరీస్‌కు రషీద్ ఖాన్ దూరం

భారత్, అఫ్గానిస్థాన్ జట్ల మధ్య నేటినుంచి టీ20 సిరీస్ ఆరంభం కానుంది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా మొహాలిలోని ఐఎస్ బింద్రా స్టేడియంలో గురువారం ఇరు జట్ల మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కోసం ఇప్పటికే మొహాలిలో ప్రాక్టీస్ చేస్తున్న అఫ్గానిస్థాన్‌కు బిగ్ షాక్ తగిలింది. లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్ టీ20 సిరీస్‌కు దూరమయ్యాడు. వెన్ను నొప్పి కారణంగా రషీద్ టీ20 సిరీస్ నుంచి తప్పుకున్నాడు. ఈ విషయాన్ని అఫ్గానిస్థాన్ కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్ ధృవీకరించాడు. వన్డే ప్రపంచకప్ 2023 అనంతరం రషీద్ ఖాన్ క్రికెట్ ఆడలేదు. మెగా టోర్నీ ముగిసిన వెంటనే అతడు వెన్ను నొప్పికి సర్జరీ చేయించుకున్నాడు. దాంతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో టీ20 సిరీస్‌కు దూరం అయ్యాడు.ఆపై అడిలైడ్ స్ట్రైకర్స్ తరపున బిగ్ బాష్ లీగ్ (బీబీఎల్)కి కూడా దూరమయ్యాడు. భారత పర్యటనను దృష్టిలో పెట్టుకుని రషీద్‌ను జట్టులోకి తీసుకున్నా.. అతడు ఇంకా గాయం నుంచి కోలుకోలేదు. దాంతో టీమిండియాతో టీ20 సిరీస్ నుంచి తప్పుకున్నాడు. భారత్‌లో పిచ్‌లపై మంచి అవగాహన ఉన్న రషీద్ ఖాన్ తప్పుకోవడం అఫ్గానిస్థాన్ జట్టుకు ఎదురుదెబ్బే. అయితే భారత్‌కు ఇది గుడ్ న్యూస్. స్పిన్ మాయాజాలంలో ఇబ్బంది పెట్టే రషీద్ లేకపోవడంతో అఫ్గాన్ బౌలింగ్ విభాగం బలహీనంగా మారనుంది. ఇక మొహాలీలో జనవరి 11న మొదటి టీ20 జరగనుండగా.. 14, 17 తేదీల్లో ఇండోర్, బెంగళూరుల్లో మిగిలిన మ్యాచ్‌లు జరగనున్నాయి.



# జనవరి 23న హైదరాబాద్‌లో బీసీసీఐ అవార్డుల వేడుక



భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తన వార్షిక అవార్డుల కార్యక్రమాన్ని త్వరలో నిర్వహించనుంది. జనవరి 23న హైదరాబాద్‌లో బీసీసీఐ అవార్డుల వేడుక జరగనుంది. ఈ వేడుకలకు భారత జట్టుతో పాటు ఇంగ్లండ్ ప్లేయర్స్ కూడా హాజరుకానున్నారు. 5 టెస్టుల సిరీస్‌లో భాగంగా జనవరి 25 నుంచి ఉప్పల్ వేదికగా భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య తొలి టెస్టు జరగనుంది. బీసీసీఐ అవార్డుల వేడుక సమయానికి ఇంగ్లండ్ ప్లేయర్స్ హైదరాబాద్‌లోనే ఉండనున్న నేపథ్యంలో వారిని కూడా బీసీసీఐ ఆహ్వానించనుంది. చివరిసారిగా బీసీసీఐ అవార్డుల ఫంక్షన్ 2020 జనవరిలో జరిగింది. కోవిడ్ కారణంగా గత రెండేళ్లుగా ఈ వేడుక నిలిచిపోయింది. 2018-19 క్రికెట్ ఏడాదికి గానూ అవార్డులను 2020లో బీసీసీఐ అందజేసింది. జస్ప్రీత్ బుమ్రా, పూనమ్ యాదవ్ 2020లో పాలీ ఉమ్రిగర్ అవార్డు అందుకోగా.. కృష్ణమాచారి శ్రీకాంత్, అంజుమ్ చోప్రాలు సీకే నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లు పాలీ ఉమ్రిగర్ అవార్డుకు ఎంపికవుతారన్న విషయం తెలిసిందే. ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ కంటే ముందు భారత్ స్వదేశంలో అఫ్గానిస్థాన్‌తో మూడు టీ20ల సిరీస్ ఆడనుంది. మొహాలి వేదికగా గురువారం తొలి మ్యాచ్ జరగనుంది. రాత్రి 7 గంటలకు మ్యాచ్ ఆరంభం కానుంది. చాలా కాలం తర్వాత టీ20 జట్టులోకి వచ్చిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీపైనే అందరి దృష్టి నెలకొంది. ఎందుకంటే జూన్‌లో జరగనున్న టీ20 ప్రపంచకప్ 2024 ముందు భారత్ ఆడే చివరి టీ20 సిరీస్ ఇదే.

## భారత్, ఇంగ్లండ్ తొలి టెస్ట్‌కు పటిష్ట భద్రత



జనవరి 25 నుంచి 29 వరకు 5 రోజులపాటు ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య టెస్ట్ మ్యాచ్ జరగనుంది. అయితే, ఈ క్రికెట్ మ్యాచ్ నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో ఐపీఎస్ రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ మేరకు సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ, రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య జరుగనున్న టెస్ట్ మ్యాచ్ నిర్వహణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సెక్యూరిటీ పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్లతోపాటు, ప్రేక్షకులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని అధికారులను కోరారు. టికెట్ల విషయంలో ఇంతకుముందు జరిగిన పొరపాట్లు లేకుండా చూడాలని, హెచ్‌సీఏ ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. మ్యాచ్ చూసేందుకు వచ్చే ప్రేక్షకుల వాహనాలకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సీపీ సూచించారు. అలాగే, స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని తెలిపారు.భారత్ జట్టు ఇంగ్లండ్‌తో 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడేందుకు సిద్ధమైంది. ఈ టెస్ట్ సిరీస్ జనవరి 25 నుంచి ప్రారంభమై, మార్చి 11 వరకు కొనసాగుతుంది. అలాగే, ఇంగ్లండ్ జట్టు జనవరి మరికొద్దిరోజుల్లో భారత్‌కు రానుంది. 3 ఏళ్ల తర్వాత భారత్‌లో ఇరు జట్ల మధ్య టెస్టు సిరీస్ జరగనుంది. ఇరుజట్లు 2021లో చివరిసారి తలపడ్డాయి. అయితే, ఈ సిరీస్‌ను టీమిండియా 3-1 తేడాతో దక్కించుకుంది. అయితే, తొలి టెస్టు జనవరి 25 నుంచి హైదరాబాద్‌లో జరగనుంది.

భారత్ %--% ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ పూర్తి షెడ్యూల్..

1వ టెస్టు: భారత్ వర్సెస్ ఇంగ్లండ్, జనవరి 25-29, హైదరాబాద్ (రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం)

2వ టెస్టు: భారత్ వర్సెస్ ఇంగ్లండ్, ఫిబ్రవరి 2-6, విశాఖపట్నం (డా. వైఎస్ రాజశేఖర్ క్రికెట్ స్టేడియం)

3వ టెస్టు: భారత్ వర్సెస్ ఇంగ్లండ్, ఫిబ్రవరి 15- 19 ఫిబ్రవరి, రాజ్‌కోట్ (సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియం)

4వ టెస్ట్: భారత్ వర్సెస్ ఇంగ్లండ్, ఫిబ్రవరి 23-27, రాంచీ (ఇంటర్నేషనల్ స్టేడియం)

## గుండెపోటుతో మైదానంలోనే కుప్పకూలిన క్రికెటర్

నోయిడాలోలో మ్యాచ్ మధ్యలో 36 ఏళ్ల వ్యక్తి గుండెపోటుతో కుప్పకూలిపోయి, అక్కడిక్కడే మరణించడం చూసి, సహచరులు కన్నీరు మున్నీరయ్యారు. నోయిడాలోని థానా ఎక్స్‌ప్రెస్‌వే సెక్టార్-135 ప్రాంతంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నీలో ఉత్తరాఖండ్‌కు చెందిన వికాస్ నేగి ఆడుతున్నారు. ఈ ప్లేయర్ టీం బ్యాటింగ్ చేస్తుంది. కాగా, వికాస్ నేగి నాన్ స్ట్రైక్‌లో నిలుచున్నాడు. స్ట్రైకింగ్‌లోని బ్యాటర్ బంతిని గట్టిగా కొట్టాడు. ఈ క్రమంలో ఇరువురు బ్యాటర్లు రన్ తీసేందుకు సిద్ధమయ్యారు. అయితే, బంతి బౌండరీ వెళ్లడంతో.. రన్నింగ్ ఆపేశారు. నడుచుకుంటూ ఒకరినొకరు దగ్గరై బ్యాట్ హ్యాండ్ చేసుకున్నారు. ఆ తర్వాత తిరిగి క్రీజులోకి వచ్చే సమయంలో ఒక్కసారిగా పిచ్‌పై వికాస్ నేగి కుప్పకూలిపోయాడు.



## టీ20ల్లో చరిత్ర సృష్టించనున్న రోహిత్ శర్మ!

దక్షిణాఫ్రికా పర్యటన అనంతరం స్వదేశంలో అఫ్గానిస్థాన్‌తో భారత్ తలపడనుంది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా మొహాలి వేదికగా గురువారం ఇరు జట్ల మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. టీ20 ప్రపంచకప్ 2022 తర్వాత తిరిగి జట్టులోకి వచ్చిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీలు ఈ సిరీస్‌లో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. చాలా నెలల అనంతరం టీ20 జట్టులోకి వచ్చిన ఈ ఇద్దరు ఎలా ఆడతారో అని అందరూ ఆసక్తిగా ఉన్నారు. అయితే అఫ్గానిస్థాన్ టీ20 సిరీస్‌లో రోహిత్ చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. అఫ్గానిస్థాన్ టీ20 సిరీస్‌లో రోహిత్ శర్మ మరో 44 పరుగులు చేస్తే.. టీ20ల్లో అత్యధిక పరుగులు సాధించిన భారత్ కెప్టెన్‌గా నిలుస్తాడు. ఈ రికార్డు ప్రస్తుతం విరాట్ కోహ్లీ పేరిట ఉంది. విరాట్ 50 మ్యాచ్‌ల్లో 1570 పరుగులు చేయగా.. రోహిత్ 51 మ్యాచ్‌ల్లో 1552 పరుగులు చేశాడు. ఈ జాబితాలో ఎంఎస్ ధోనీ మూడో స్థానంలో ఉన్నాడు. ధోనీ కెప్టెన్‌గా టీ20 క్రికెట్‌లో 1112 పరుగులు చేశాడు. మూడు టీ20లు కాబట్టి ఈ సిరీస్‌లో రోహిత్ ఈ రికార్డు సాధించే అవకాశాలు ఉన్నాయి. రోహిత్ ప్రస్తుతం మంచి ఫామ్ మీదున్న విషయం తెలిసిందే.మరోవైపు అత్యధిక టీ20 విజయాలు సాధించిన కెప్టెన్‌గా నిలవడానికి రోహిత్ శర్మ మరో మూడు విజయాల దూరంలో ఉన్నాడు. ఇప్పటివరకు 51 మ్యాచ్‌లకు కెప్టెన్సీ చేసిన రోహిత్.. 39 మ్యాచ్‌ల్లో విజయాలు అందుకున్నాడు. ఈ జాబితాలో ఎంఎస్ ధోనీ (భారత్), అస్గర్ (అఫ్గానిస్థాన్), బాబర్ అజామ్ (పాకిస్థాన్), ఇయాన్ మోర్గాన్ (ఇంగ్లాండ్), బ్రెయిన్ మసబా (ఉగాండ) 42 విజయాలతో అగ్రస్థానంలో ఉన్నారు.

## ఫిబ్రవరిలోనే భైరవకోన విడుదల

టాలీవుడ్ సందీప్ కిషన్ హీరోగా నటిస్తోన్న చిత్రం ఊరు పేరు భైరవకోన. వీఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నాడు. వర్ష బొల్లమ్మ ఫీమేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 9న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. అయితే ఇదే సమయంలో రజినీకాంత్ నటించిన లాల్ సలామ్, రవితేజ నటించిన ఈగల్ సినిమాలు విడుదలవుతున్నాయి. ఈ నేపథ్యంలో సందీప్ కిషన్ సినిమా విడుదల ఆలస్యమవుతుందంటూ వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. అయితే ఈ వార్తలకు ఫుల్ స్టాప్ పెడుతూ ఊరు పేరు భైరవకోన అనుకున్న సమయానికే విడుదలవుతుందంటూ క్లారిటీ ఇచ్చేశాడు సందీప్ కిషన్. పోస్టర్‌ను షేర్ చేస్తూ ఈ విషయాన్ని మరోసారి స్పష్టం చేశాడు సందీప్ కిషన్. ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. విడుదలకు ముందే ఫస్ట్ సింగిల్ నిజమే నే చెబుతున్నా లిరికల్ వీడియో సాంగ్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తూ.. మ్యూజిక్ లవర్స్ మనసు దోచేస్తోంది. ఈ ఒక్క సాంగ్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. మరోవైపు రెండో సింగిల్ హమ్మ హమ్మ సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. టైగర్ తర్వాత సందీప్ కిషన్, వీఐ ఆనంద్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా ఇది. ఈ సారి ఇంట్రెస్టింగ్ టైటిల్‌తో వస్తున్న వీఐ ఆనంద్ ప్రేక్షకులను ఎలా ఇంప్రెస్ చేస్తాడని ఎక్జయిటింగ్‌గా చూస్తున్నారు.






## మహేశ్‌తో సినిమా.. ఆ మజాయే వేరు

### ప్రీరిలీజ్ ఈవెంట్‌లో త్రివిక్రమ్ శ్రీనివాస్

సూపర్ స్టార్ మహేష్ బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ముచ్చటగా మూడోసారి తెరకెక్కిన చిత్రం ’గుంటూరు కారం’ పై భారీగా అంచనాలున్నాయి. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ(చినబాబు) ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను నిర్మించారు. భారీ అంచనాల నడుమ సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం గుంటూరులోని నంబూరు క్రాస్ రోడ్స్‌లో అభిమానుల కోలాహలం నడుమ ప్రీ రిలీజ్ వేడుకను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ‘ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక నిమిత్తం గుంటూరు రావడానికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి ఈ సినిమా పేరు ’గుంటూరు కారం’. రమణగాడు మీ వాడు, మనందరి వాడు. అందుకని మీ అందరి మధ్యలో ఈ ఫంక్షన్ చేయాలని అనుకున్నాం. చాలారోజుల షూటింగ్ తర్వాత విపరీతంగా అలిసిపోయి కూడా మీ అందరినీ కలవడం కోసం గుంటూరుకి వచ్చారు. రెండో కారణం.. సూపర్ స్టార్ కృష్ణ గారు తెలుగు సినిమాలో విడదీయలేని ఒక అంతర్భాగం. అలాంటి ఒక గొప్ప మహానటుడు, ఒక గొప్ప మనిషితో నేను సినిమా చేయలేదు కానీ, ఆయన నటించిన ఒక సినిమాకి పోసానిగారి దగ్గర అసిస్టెంట్ రైటర్‌గా పనిచేశాను. ఆయనతో డైరెక్ట్‌గా పరిచయం కలిగినటువంటి సందర్భం అదొక్కటి మాత్రమే. ఆ తర్వాత నేను ’అతడు, ఖలేజా’ సినిమాలు తీసినప్పుడు ఆయనతో మాట్లాడటం, ఆయనతో గడిపిన ప్రతిక్షణం కూడా నాకు చాలా చాలా అపూర్వమైనది, అమూల్యమైనది. అంత గొప్ప మనిషికి పుట్టినటువంటి మహేష్‌గారు ఇంకెంత అదృష్టవంతుడు అని అప్పుడప్పుడు అనిపిస్తూ ఉంటుంది.ఒక్క సినిమాకి వందశాతం పని చేయాలంటే.. రెండొందల శాతం పనిచేసే హీరో ఎవరైనా ఉన్నారా అంటే అది మహేష్ గారు. ఇది చెప్పడంలో మాత్రం తెలుగు ఇండస్ట్రీలో ఎవ్వరూ కూడా వెనక్కి తిరిగి చూడరు. నేను ’అతడు’ సినిమాకి పని చేసినప్పుడు ఎలా ఉన్నారో, ’ఖలేజా’కి పని చేసినప్పుడు ఎలా ఉన్నారో ఈరోజు కూడా ఆయన అలాగే ఉన్నారు. పాతిక సంవత్సరాలైంది అంటున్నారు కానీ, నాకు మాత్రం నిన్న మొన్న పరిచయమైన హీరోలాగే కనిపిస్తున్నారు. చూడటానికి అంత యంగ్‌గా ఉన్నారు. మనసులోనూ అంతే యంగ్‌గా ఉన్నారు. పర్ఫామెన్స్‌లో కూడా అంతే నూతనంగా, అంతే యవ్వనంగానే ఉన్నారు. ఆయనకు మరిన్ని వసంతాలు ఉండాలని, కృష్ణగారి తరపున మీరందరూ ఆయన వెనక ఉండాలని, ఆయన్ని ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జనవరి 12న థియేటర్లలో కలుద్దాం. ఈ సంక్రాంతిని చాలా గొప్పగా జరుపుకుందాం. ఆనందంగా జరుపుకుందాం. రమణగాడితో కలిసి జరుపుకుందాం..‘ అని అన్నారు.

గుంటూరులో మహేశ్ బాబు ఎమోషనల్

మహేష్ బాబు , త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో వస్తున్న ’గుంటూరు కారం’ ప్రీ రిలీజ్ వేడుక గుంటూరులో జరిన సందర్భంగా నటుడు మహేశ్ బాబు ఎమోషనల్ అయ్యారు. తన తండ్రి కృష్ణ ఉండివుంటే సినిమా మంచిచెడుతు చెప్పేవారని..ఇప్పుడు ఆయన లేనందున మీరే ఇక అంతా చూసుకోవాలని అంటూ అబిమానులను వేడుకున్నారు. ఈ వేడుకకు వేలాదిమంది మహేష్ బాబు అభిమానులు తరలివచ్చి ఈ వేడుకని జయప్రదం చేశారు. ఇదే వేడుకలో మహేష్ బాబు చాలా భావోద్వేగానికి కూడా గురయ్యారు. ఈ ’గుంటూరు కారం’ సినిమా మొదలుపెట్టిన తరువాత మహేష్ బాబు తన తండ్రి అయిన సూపర్ స్టార్ కృష్ణ గారిని పోగొట్టుకున్నారు. అంతకు ముందు తల్లి ఇందిరాదేవిని కూడా పోగొట్టుకున్నారు. ఇలా తల్లిదండ్రులను ఒకే ఏడాది పోగొట్టుకొని వున్న బాధలో ఈ ’గుంటూరు కారం’ సినిమా షూటింగ్ చేశారు.మధ్యలో కూడా ఎన్నో అవాంతరాలు, ఈ సినిమా గురించి ఎన్నో వార్తలు వచ్చినా సినిమా షూటింగ్ మాత్రం ఆగకుండా, జనవరి 12న విడుదల చేస్తున్నాం అని ఆ తేదీకే అనుకొని నిరంతరం పని చేశారు. ముందు పూజ హెగ్డే అనుకున్నారు, ఆమె తప్పుకుంది, ఆమెకి బదులుగా శ్రీలీల వచ్చింది, తరువాత మీనాక్షి చౌదరి కూడా ఇందులో రెండో కథానాయికగా చేసింది. సినిమాటోగ్రఫర్ మధ్యలో తప్పుకున్నాడు, వేరే అతను వచ్చాడు,

జనంసాక్షి సినిమా

## హాయ్ నాన్నా సినిమా చూసిన జాన్వీ

### మృణాల్ ఠాకూర్ నటనకు ఫిదా



దేవర’ తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోన్న అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్ తాజాగా.. తన ఇన్‌స్టా వేదికగా ’హాయ్ నాన్న’ సినిమాపై స్పందించింది. రీసెంట్‌గా ’హాయ్ నాన్న’ చిత్రం ఓటీటీలో విడుదల కాగా,ఈ సినిమాని చూసిన జాన్వీ కపూర్.. ఇన్‌స్టా వేదికగా సినిమాపై పొగడ్తల వర్షం కురిపించింది. మరీ ముఖ్యంగా మృణాల్ ఠాకూర్ నటనకు ప్రేమలో పడిపోయా నంటూ ఆమె చెప్పుకొచ్చింది. అలాగే దర్శకుడు, చిత్ర హీరో నేచురల్ స్టార్ నాని గురించి కూడా ఆమె గొప్పగా చెప్పుకొచ్చింది.నాని, మృణాల్ ఠాకూర్ ఉన్న పోస్టర్ షేర్ చేసిన జాన్వీ కపూర్.. మృణాల్ నీ నటనకు ప్రేమలో పడిపోయా. మొదటి ప్రయత్నంలోనే మను సుని హత్తుకునే చిత్రాన్ని రూపొందించిన శౌర్యువ్ కు కృతజ్ఞతలు. నాని.. ఎప్పటిలాగే చాలా గొప్ప గా నటించారని, తన ఇన్‌స్టా స్టోరీస్‌లో చెప్పుకొచ్చింది. జాన్వీ కపూర్ చేసిన ఈ పోస్ట్‌పై చిత్ర నిర్మాణ సంస్థ వైరా ఎంటర్‌టై న్‌మెంట్ స్పందిస్తూ... ’మీ ప్రశంసలు మాకెంతో విలువైనవి’ అని సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం జాన్వీ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నేచురల్ స్టార్ నాని హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ’హాయ్ నాన్న’ మ్యాజికల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిం ది. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొం దిన ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకునిగా పరిచయమ య్యారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించగా, బేబీ కియారా ఖన్నా మరో కీలక పాత్రలో కనిపించింది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మించారు. డిసెంబర్ 7న గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి ఘన విజయాన్ని సాధించిం ది. రీసెంట్‌గానే ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో విడుదలై.. అక్కడ కూడా మంచి ఆదరణను చూరగొంటోంది.



# ఖజానా ఖాళీగా ఉన్నా గుండెల్లో దమ్ముంది

- సర్పంచులను పర్సన్ ఇన్‌చార్జులుగా నియమించే అంశాన్ని పరిశీలిస్తాం
- తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ





**మానకొండూరు, జనవరి10 (జనంసాక్షి) :** సర్పంచులను పర్సన్ ఇన్చార్జ్ లుగా నియమించే అంశాన్ని పరిశీలిస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో సర్పంచులు లక్షల రూపాయల సొంత నిధులు వెచ్చించి, గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేసినా బిల్లులు రాక అప్పుల ఊబిలో కూరుకు పోయారని వారి పరిస్థితి గమనించి త్వరితగతిన పెండింగ్ బిల్లులు విడుదల చేస్తామని చెప్పారు. సాధ్యాసాధ్యాలు పరిశీలించి ఈ నెల 31 తో పదవీకాలం ముగిస్తున్న సర్పంచులను చట్ట పరిధిలో పర్సన్ ఇన్చార్జులుగా నియమించే అవకాశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. కరీంనగర్ జిల్లా సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో సర్పంచులు మంత్రికి ఈ మేరకు వినతి పత్రం అందించారు. వారి సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఈ విషయాన్ని చట్ట , న్యాయ బద్ధంగా పునరాలోచించి ముందుకెళ్తామన్నారు. ధాన్యం కొనుగోలులో దళారుల రాజ్యం ఇకపై సాగదని, ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని సభాముఖంగా స్పష్టం చేశారు. రైతులు ధాన్యం తూకం వేసే సమయంలో తరుగు తీసే విధానం ఇకపై ఉండదని తేల్చి చెప్పారు. ఖజానా ఖాళీగా ఉన్నా గుండెల్లో ధైర్యం ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన అభయ హస్తం, ఆరు గ్యారంటీలను తప్పక నెరవేరుస్తామని చెప్పారు. బుధవారం మానకొండూర్ మండలం లోని గంగిపల్లి, కొండపల్కల, నిజాయితిగూడెం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి ప్రారంభించారు. గంగిపల్లి లో గ్రామ పంచాయతీ నిధుల ద్వారా 6 లక్షల వ్యయంతో నిర్మించిన బస్ షెల్టర్లు, 4 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను, కొండపల్కల గ్రామంలో కరీంనగర్- మానకొండూర్- చెంజర్ల- గంగిపల్లి- కొండ పల్కల మధ్య ఉదయం సాయంత్రం నడవనున్న ఆర్టీసీ బస్సును కొండ పల్కల గ్రామంలో ప్రారంభించారు. అనంతరం అదే బస్సులో మంత్రి గంగిపల్లి వరకు ప్రయాణించారు. నిజాయితీ గూడెం గ్రామంలో 23 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మానకొండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా జిల్లా, మండల, గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కంకణబద్ధులై ప్రజాపాలన కొనసాగిస్తామని పేర్కొన్నారు. డిసెంబర్ 9న మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. గ్రామాలు బాగుపడితేనే రాష్ట్రం బాగుపడుతుందని గ్రామాల అభివృద్ధికి కంకణ బద్ధులై, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యం ద్వారా ఇప్పటి వరకు 6.50 కోట్ల జీరో టిక్కెట్లు ద్వారా మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణించడ జరిగిందన్నారు. అదేవిధంగా నిన్నమొన్నటి వరకు నిరాదరణకు గురైన ఆరోగ్యశ్రీ పథకానికి పునరుజ్జీవాన్ని అందిస్తూ 5 లక్షల నుండి 10 లక్షల వరకు వైద్య సహాయాన్ని అందిచుకునేలా చేయడం జరిగిందన్నారు. ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలు దూరం చేసేలా డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం ద్వారా వచ్చిన కోటి 5 లక్షల దరఖాస్తులు 45వేల మంది కంప్యూటర్ ఆపరేటర్ల ద్వారా ఆన్లైన్ లో నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతుందని, అతి త్వరలోనే పూర్తిచేసుకుని అర్హులైన లబ్ధిదారులకు వారు కోరుకునే పథకాలను వర్తింపచేసే ప్రక్రియను మొదలు పెడతామని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలలో ఇప్పటికే రెండింటిని అమలు చేసుకోవడం జరిగిందని, 100 రోజులలో గృహ జ్యోతి పథకం ద్వారా రూ/- 500 లకు గ్యాస్ సిలిండర్, ఇళ్లు లేని వారిని గుర్తించి న్యాయంగా ఎవరికైతే సొంత ఇళు లేదో వారికి సొంత ఇంటిని అందించేలా చర్యలు తీసుకుంటామని, రైతు భరోసా, పింఛన్ల మంజూరు, యువ వికాసం తదితర పథకాలను ప్రణాళిక ప్రకారం అమలు చేస్తామన్నారు. భవిష్యత్ తరాలకు అభివృద్ధి ఫలాలు అందించాలనే దూరదృష్టితో ఇందిరమ్మ ఇళ్లు, సమస్యలను దూరం చేసేలా ఉపాధిహామి, ఈజీఎస్, వంటి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, కానీ ఆవి నిరాదరణకు గురయ్యాయన్నారు. తిమ్మాపూర్‌లోని డ్రైవింగ్ స్కూల్ ట్రాక్‌కు చొక్కారావు పేరును మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయని అన్నారు. అదే విధంగా చొక్కారావు గారి జన్మదినం రోజే కరీంనగర్ జిల్లాలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా చొక్కారావు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం ఇబ్బందులు తలెత్తిన ప్రజలకు ఎటువంటి సమస్యలు, అవాంతరాలు ఉన్న వాటిని పరిష్కరించే దిశగా నిరంతరం కృషి చేస్తూ వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో ధాన్యం సేకరణలో తరుగు పేరున రైతులకు ఇబ్బంది పెట్టే వారిని భవిష్యత్తులో ధాన్యం కొనుగోళ్లలో తరుగు ఉండకుండా చర్యలు తీసుకుందని ప్రకటించారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం ద్వారా మీసేవ, తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలు, దళారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారని, ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, మానకొండూర్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ముద్దసాని సులోచన, ఎంపిటిసిలు రంగు భాస్కరాచారి, చలిగంటి సంపత్, ఎంపీపీ సులోచన, సర్పంచులు మాసం శాలిని, బోళ్ల మురళీధర్, ఉప సర్పంచులు తాళ్లపల్లి సంపత్, ఊరడి కొమురయ్య, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ ఎమ్ భూపతి రెడ్డి, డిఆర్డిఓ శ్రీలత, జడ్పీ సీఈఓ పవన్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు, ఎంపీడీవో రాజేశ్వరరావు, తహసీల్దార్ సిహెచ్ రాజు, పంచాయతీ ఫోరం అధ్యక్షులు వంశీధర్ రెడ్డి జిల్లా, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

## తెలంగాణ కలలకు పూర్వ వైభవం తీసుకొస్తాం



- మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, జనవరి 10 (జనంసాక్షి) :** జనవరి 13 నుంచి 15 వరకు హైదరాబాద్ లో జరిగే కైట్ అండ్ అంతర్జాతీయ స్వీట్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వారు పిలుపునిచ్చారు. మంగళవారం డా. బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో వివిధ దేశాలు, రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రతినిధులు, సంబంధిత మంత్రి బేటీ అయ్యారు. కైట్ ప్లేయర్లు రకరకాల పతంగులు తీసుకుని ఇతర దేశాల నుంచి ఇక్కడకు వచ్చి మనకు పరిచయం చేయడం సంతోషంగా ఉందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే గాలి పటాల పండుగ ఏర్పాట్లను చర్చించారు. దేశ, విదేశాల నుంచి వచ్చే అతిధులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఘనమైన ఆతిధ్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిభింబించేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలన్నారు. భవిష్యత్‌లో ఈ వేడుకను మరింత ఘనంగా నిర్వహించేందుకు ఏమైనా సలహాలు, సూచనలు ఇవ్వాలని, ప్రతిపాదనలు అందజేయాలని ప్రతినిధులను కోరారు. అనంతరం సెక్రటేరియట్ మీడియా పాయింట్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఒక మినీ ఇండియా అని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, ప్రాంతాలే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా కాస్మోపాలిటన్ సిటీలో స్థిరపడ్డారని పేర్కొన్నారు. ఎన్నో మతాలకు హైదరాబాద్ నెలవుగా మారిందన్నారు. హైదరబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచేలా అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. సుమారు 15 లక్షల మంది సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. 16 దేశాలకు చెందిన కైట్ ప్లేయర్స్ తో పాటు వివిధ రాష్ట్రాల కైట్ ప్లేయర్స్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ లో పాల్గొంటారని వెల్లడించారు. వివిధ రకాల, రంగుల పతంగులను ఎగురవేస్తారని అన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వారు తమ ఇంట్లోనే తయారు చేసిన 400 రకాల స్వీట్లతో పాటు తెలంగాణ వంటకాలను ఫుడ్ కోర్టులో విక్రయిస్తారని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ప్రదర్శిస్తారని అన్నారు. వీక్షకులకు ఉచిత ప్రవేశం ఉంటుందని, అందరూ ఆహ్వానితులే ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ కు ఆహ్వానించారు.

**కైట్ ఫెస్టివల్‌ను పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తాం**

రానున్న రోజుల్లో ఇంటర్నేషన్ నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ను పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు విస్తారిస్తామని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కళలకు పూర్వ వైభవం తీసుకు వస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ డైరెక్టర్ కె.నిఖిల, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, క్లిక్ ప్రతినిధులు బెంజిమిన్, అభిజిత్, ఇంటర్నేషనల్ కైట్ ఫ్లయర్ పవన్ సోలంకీ, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- కేంద్ర మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ హీనా ఉస్మాన్

**ఏటూరు నాగారం, జనవరి10(జనంసాక్షి).:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ హీమా ఉస్మాన్ ఐఏఎస్ అన్నారు. ఏటూరునాగారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ హీనా ఉస్మాన్ ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరై కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, కొళాయి కనెక్షన్లు, పిఎం జందన్ యోజన, పీఎం సురక్ష బీమా యోజన,పీఎం జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం స్వామిద్ యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం జన ఆరోగ్య యోజన, పీఎం భారతీయ జన ఔషధ పరియోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, పీఎం ముద్ర యోజన, సుకన్య సమృద్ధి యోజన, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, ఇట్టి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి వీటిని సద్వినియోగం చేసు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ లీడ్ బ్యాంకు మేనేజర్, బ్యాంకు మేనేజర్లు, ఐకెపి సిబ్బంది, తపాలా కార్యాలయం సిబ్బంది, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**డుమ్మా కొట్టిన స్థానిక అధికారులు**





కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ఎస్బిఐ లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఏటూరు నాగారం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ హీన ఉస్మాన్ ఐఏఎస్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక తాసిల్దార్, స్థానిక ఎంపీడీవో ఇతర అధికారులు హాజరు కాకపోవడం గమనార్హం. ఇట్టి కార్యక్రమం పై స్థానిక అధికారులకు సమాచారం ఉందో లేదో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా అవగాహన సదస్సు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఒక పోలీస్ అధికారులు మాత్రమే బందోబస్త్ నిర్వహించారు.



## అర్బన్ ఫారెస్ట్‌కు కొత్త డైరెక్టర్

- బాధ్యతలు స్వీకరించిన ప్రదీప్ కుమార్ శెట్టి

**హైదరాబాద్, జనవరి 10 (జనంసాక్షి) :** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ గా ఎస్.వి.ప్రదీప్ కుమార్ శెట్టి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత డైరెక్టర్ డాక్టర్ బి.ప్రభాకర్ ఆయనకు అర్బన్ ఫారెస్ట్ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా హెచ్ఎండిఏ అర్బన్ ఫారెస్ట్ ఉద్యోగుల సహకారంతో హెచ్ఎండిఏ ప్రాముఖ్యతను పెంచేందుకు కృషి చేస్తానని కొత్త డైరెక్టర్ ప్రసాద్ కుమార్ శెట్టి తెలిపారు.

## కోర్టు ఆదేశాలతో ఇండ్లకు తాళాలు



**మల్కాజిగిరి, జనవరి10(జనంసాక్షి) :** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఐఎన్‌నగర్‌లో శ్రీ జయగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన దాదాపు తొమ్మిది ఎకరాల భూమిలో 20 నుండి 30 సంవత్సరాలుగా స్థానికంగా పేద ప్రజలు స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని నివసిస్తున్నారు. ఈ భూమి దేవాలయానికి చెందినదిగా ట్రిబునల్ కోర్టు తీర్పు వెల్లడించింది. దీని ప్రకారం దేవదాయ శాఖ అధికారి రమాదేవి సిబ్బందితో కలిసి పోలీసుల సహకారంతో స్థానికుల ఇండ్లకు తాళాలు వేస్తున్నారు. ఈ విషయం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి రావడంతో సంఘటన ప్రదేశానికి వెళ్లి సందర్శించి అధికారులతో చర్చించి పేద ప్రజలకు కొంత సమయం ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన అధికారులు వెను తిరిగి వెళ్ళిపోయారు. అనంతరం స్థానికులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నతాధికారులతో చర్చించి స్థానికులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సునీత రాము యాదవ్, బిఆర్ఎస్ జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్, నాయకులు రావుల అంజయ్య,సిద్ధిరాములు,బైరు అనిల్, కేబుల్ రమేష్, ఢిల్లీ పరమేష్, రాజేష్, శ్రీనివాస్,దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోయవాటికి చిక్కిన ఇ(వా)సుక!

- అక్రమ ఇసుక డబ్బులే ఖమ్మం ఎన్నికల ఖర్చు
- మాజీ మంత్రి, పిఎలకు భారీ వాటాలు!?
- ఉల్లి గడ్డ నుంచి అక్రమ ఇసుక వరకు..
- ఇల్లీగల్ పనులు చేస్తూ లీగల్ నోటీసులు?

**ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి) :** ఉల్లిగడ్డల వ్యాపారం నుంచి ఉప నదుల ఇసుకను దొంగలించే వరకు అతని అక్రమాలు కొనసాగుతున్నాయి. మాజీ మంత్రి, అతని పిఎల సహకారం, మమకారంతో ఇసుక అక్రమ రవాణాకు పునాదులు వేసాడు. మాజీ మంత్రిని బూచిగా చూపి అధికారులను భయ పెట్టి లోబర్చుకున్నాడు. అక్రమ ఇసుక దందాలో మాజీ మంత్రి, పిఎలకు భారీగా ముడుపులు అందాయని సమాచారం. టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులను బదిలి చేయించానని ఇతర అధికారులను హెచ్చరించేవాడు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి తీర ప్రాంతం మొదలుకొని చిన్న నదుల వరకూ యథేచ్ఛగా ఇసుక తోడేస్తున్నాడు. చాలా ప్రాంతాల్లో ఇసుక తరలింపు వాహనాల శబ్దం వింటేనే జనం హడలిపోతున్నారు. రీచుల్లో లీజుల పేరిట నిబంధనలు ఉల్లంఘించాడు. ఈ దందాతో ఏటా రూ.కోట్లలో కూడబెట్టుకుంటున్నాడు. ఇదంతా ఒక ఎత్తు అయితే.. ఇసుక అక్రమ రవాణా సమయంలో జరుగుతున్న ప్రమాదాలు అనేక కుటుంబాలను విషాదంలోకి నెట్టాయి. ఉమ్మడి జిల్లాల్లో ఈ ప్రమాదాల్లో పది మంది మృతిచెందినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. క్షతగాత్రుల సంఖ్య వందల్లో ఉంది. దీనంతటికీ ఇసుక అక్రమ దారుడే కారణమని సమాచారం.

**అనుమతులను ఆసరాగా చేసుకొని..**

ప్రభుత్వం కూపన్ల పేరిట ఇస్తున్న అనుమతులను ఆసరాగా చేసుకుంటున్న వ్యాపారులు ఇష్టారాజ్యంగా ఇసుక తోడేసాడు. ప్రధానంగా మణుగూరు, అశ్వాపురం, పినపాక, భద్రాచలం ప్రాంతాల్లో పగలూరాత్రీ తేడా లేకుండా తరలిస్తున్నాడు. ఇతని వద్ద ఇసుక వాహనాలు నడిపే డ్రైవర్లలో ఎక్కువమందికి లైసెన్సు ఉండటం లేదు. చెక్ పోస్టులు, పోలీసుల నుంచి తప్పించుకునేందుకు హడావిడిగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఇసుకను తరలించే లారీలు, ట్రాక్టర్లకు స్పీడు లాకర్లు అమర్చాల్సి ఉన్నా ప్రమాణాలు పాటించడం లేదు. ఇసుక బ "వాసు"రుడి నుంచి నెలవారీ మామూళ్ల మత్తులో కొందరు పోలీసులు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు నిఘాను విస్మరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇసుక వాహనాల వల్ల కలిగే ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టటం లేదు. ప్రమాదకర ప్రాంతాల్లో సూచికలు అమర్చుతున్నా కాని వాటిని ఖాతరు చేయడం లేదు. ఇతని లారీ , ట్రాక్టర్ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం లేదని ఆరోపణలన్నాయి. వాహనాల అతివేగాన్ని నియంత్రించేందుకు రవాణా శాఖ అధికారులతో కలిసి పనిచేయడం లేదు. మొన్నటి వరకు రవాణా శాఖ మంత్రి అండ ఉండటంతో రవాణా శాఖ మొత్తం స్థబ్దుగా ఉందని సమాచారం. అనేక లారీల ఇసుక అనుమతులు లేకుండా, ఓవర్ లోడ్ తో ప్రతి రోజూ రాత్రివేళల్లో గ్రామాల మీదుగా ఇతని లారీలు వెళ్తున్నాయి. 25 టన్నుల నుంచి 35 టన్నుల కెపాసిటీతో ఉన్న లారీల్లో 50 నుంచి 51 టన్నుల వరకు లోడేసుకొని లారీలు వెళ్తున్నా పోలీసులు, రవాణాశాఖ, మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రూ.20వేల నుంచి రూ.25 వేల చొప్పున తీసుకువస్తున్నా లారీ ఇసుకను ఖమ్మంలో రెట్టింపు రేటుకు అమ్మకాలు జరుపుతున్నాడు. ప్రతిసారి మామూళ్లు అందడం కారణంగానే ఆఫీసర్లు చూసిచూడనట్లు తీసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి.

> **నిజం రాస్తే లీగల్ నోటీసులు..?**
>
> ఇసుక మాఫీయా గురించి కథనాలు రాసిన వారి పై మాజీ మంత్రి డైరెక్షన్ లో లీగల్ నోటీసులు ఇచ్చి బెదిరింపులకు పాల్పడే వాడని సమాచారం. తన వద్ద నెల వారి , యేడాది మామూళ్లు తీసుకొని మోచేతి నీళ్లు తాగే లిపి లేని పాత్రికేయులను పక్కన పెట్టుకొని అక్రమాల గురించి రాసే వారిని బెదిరింపులకు గురి చేసేవాడు. ఇతని బెదిరింపులకు , అదిరింపులకు "జనం సాక్షి" బెదరదు. మేము రాసే ప్రతి అక్షరానికి జనమే సాక్షి.

**ఆ బండ్లు మాత్రమే పట్టుకున్నారు..?**

ఇసుక బ'వాసు'రుడిగా పేరున్న అక్రమార్కుడు ఇతరులు ఇసుక వ్యాపారం కొనసాగించకుండా వారికి అడ్డుకట్ట వేసాడు. ఇతరులు నిజాయితీగా బిల్లులతో ఇసుక తెచ్చుకొని వ్యాపారం చేసుకుంటుంటే వారిని అనేక రకాలుగా వేధించాడు. వారి వాహానాలు పట్టుకోవాలని మాజీ మంత్రి పిఏ తో ఫోన్ కాల్ చేయించే వాడని సమాచారం. దాంతో జీ హుజూర్ అనే కొందరు అధికారులు , టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆ వాహానాలను సీజ్ చేసి అనేక రకాలుగా వేధింపులకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. పోలీస్ పోస్టింగులు ఇప్పిస్తానని కొందరు ఖాకీలకు ఆశ చూపాడని సమాచారం. నిజాయితీగా పని చేసే అధికారుల పై అవినీతి ముద్ర వేసి వారిని బద్నాం చేసాడని సమాచారం. ఇసుక వ్యాపారంలోకి అడుగు పెట్టాలంటే ఇతని అరాచకాలను ఏ విధంగా అతిక్రమించాలో తెలియక తర్జన బర్జన పడి ఈ వ్యాపారాన్ని అనేక మంది వీడారు.



**అక్రమ డబ్బులే ఎన్నిక ఖర్చు**

అక్రమ ఇసుక ద్వారా సంపాదించిన కోట్ల రూపాయలు మాజీ మంత్రి ఎన్నికల్లో ఖర్చుగా భారీగా ముట్ట చెప్పాడని ప్రచారం జరుగుతోంది. కార్పోరేషన్ ఎన్నికల్లో భారీగా పార్టీ ఫండ్ సమర్పించుకున్నాడని సమాచారం. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పార్టీ ఫండ్ ని మాజీ యంఎల్ఎ దాచుకొని అక్రమ ఇసుక , మట్టి వ్యాపారం చేసిన వారి నుంచి వసూలు చేసి కార్పోరేటర్ల ఖర్చులకు నిధులు సమకూర్చారని సమాచారం.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105